
చరిత్ర

# దర్శిని



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ద
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org     Mobile App: Free Gurukul     email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul     Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# దర్శిని

## పరిశోధన వ్యాస సంపుటి

రచన

**డాక్టర్ వి. సిమ్మన్న**

రీడర్

స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్

ఆంధ్ర విశ్వకళాపరిషత్

వాల్తేరు - 530003

**PRESENTED BY**

**Prof. KORLAPATI SRIRAMAMURTHY, D.Litt.**

ప్రచురణ

దళిత సాహిత్య పీఠం

విశాఖపట్నం

1994

# కృతజ్ఞతాంజలి

ఈ గ్రంధముద్రణకు ఆర్థిక సహాయం అందించిన ఆంధ్రవిశ్వకళాపరిషత్ కులపతులు సహృదయ సార్వభౌములు డాక్టర్ మద్ది గోపాల కృష్ణారెడ్డిగారికి-

సర్వజనహితైషులు, నా శ్రేయోభిలాషులు స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్ డైరెక్టర్ ఆచార్య వి అబ్రహాం గారికి మిగిలిన అధ్యాపకులకు--

నా రచనల్ని ప్రోత్సహించి, మునుముందుకు నడిపించి, అమూల్యమైన సలహాల్నిచ్చిన విమర్శకాగ్రేశ్వరులు గురువర్యులైన ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తిగారికి--

ఎన్నో విధాల సహకరించిన తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య పల్లికొండ భద్రరామగారికి ఇతర తెలుగుశాఖ అధ్యాపకులకు--

ఎప్పటికప్పుడు తగిన సూచనలిస్తూ ఎంతగానో సహకరించిన ప్రియమిత్రులు డాక్టర్ కొండపల్లి సుదర్శన్ రాజుగారికి--

అక్షరాభ్యాసం నుంచి ఈనాటి వరకు ఏ లోటు లేకుండా నా ఈ స్థితికి కారకులైన మానాన్న డాక్టర్ వి కృష్ణమూర్తి గారికి--

తల్లి లేని లోటును తీర్చి, మునుముందుకు నడిపించి, నన్ను ఇంతవాణ్ణిగా తీర్చిదిద్ది, అన్ని వేళలా నాశ్రేయస్సును కాంక్షించే మేనత్త శ్రీమతి సీతమ్మగారికి-

ఈ గ్రంధరచనలో చేదోడు వాదోడుగా వుండి అన్ని విధాల తోడ్పడిన నా అర్ధాంగి శ్రీమతి వి పార్వతి గారికి--

పరిశోధనకై సామగ్రిని సంపాదించు సందర్భంలో ఎన్నో గ్రంధాల్ని పాత పత్రికల్ని సహృదయంతో నాకు ఇచ్చిన ఆంధ్ర విశ్వకళాపరిషత్ స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్ గ్రంధాలయాధికారి విశాలహృదయులు శ్రీమతి కల్లూరి వెంకట విజయలక్ష్మి గారికి, డా॥వి యస్ కృష్ణ స్మారక గ్రంధాలయాధికారులకు-

ఈ గ్రంధాన్ని అందంగా ముద్రించిన త్రివేణి పబ్లిషర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మచిలీపట్నం యాజమాన్యం వారికి--

ఇలా ఎందరో సహకరించారు వారందరికీ నాహృదయపూర్వక కృతజ్ఞతలు

## ఇదీ వరస


| | | |
|---|---|---|
| 1 | సాహిత్యంలో స్త్రీ | 1 |
| 2 | నూటఅరవై యేళ్ల తెలుగు జర్నలిజం | 14 |
| 3 | ఉత్తమ వ్యాస స్రష్ట | 24 |
| 4 | సాహిత్యంలో చిత్రలేఖనం | 35 |
| 5 | ఆంధ్రచిత్రకారులు - అపూర్వప్రతిభ | 52 |
| 6 | బాపిరాజు సాహిత్యం - బాపూజీ ప్రభావం | 75 |
| 7 | సాహిత్యంలో నవ్వులు | 95 |
| 8 | బాపిరాజు సాహిత్యం - మనోవిశ్లేషణ | 105 |

# సాహిత్యంలో స్త్రీ

"యత్ర నార్యస్తు పూజ్యన్తే తత్రదేవతాఃరమంతే"

ప్రాచీన హిందూ సంస్కృతికి మూల పురుషుడైన మనువు సృష్టికి మూలవిరాట్టు అయిన స్త్రీని ఒక వ్యక్తిగా చూడలేకపోయాడు. 'అసత్యం అంత చెడ్డది స్త్రీ' అని అంటాడు. మనువు వంటి బుద్ధి తక్కువవాడు ఈ సృష్టిలో మరొకడు లేడనుకుంటాను హిందూసంస్కృతికి మూలపురుషుడని చెప్పుకోవడం మన దురదృష్టకరం బాల్యంలో తండ్రి, యవ్వనంలో భర్త, వృద్ధాప్యంలో కొడుకుల సంరక్షణలో స్త్రీ వుండాలేకాని స్వేచ్ఛా స్వతంత్రాలతో హాయిగా, ఆనందంగా, ఒక వ్యక్తిగా జీవించడానికి వీలులేదని శాసించాడు ఇంతకన్నా తెలివైన మూర్ఖుడు మన సమాజంలో వుండడనుకుంటాను మనువును ప్రాచీన హిందూసంస్కృతికి ఆద్యుడు, ఆరాధ్యుడని చెప్పుకోవడం, మనుస్మృతిని భారతీయ ధర్మశాస్త్రంగా కొనియాడటం మన జాతికే సిగ్గుచేటు

రామాయణ భారత భాగవతాది గ్రంధాలు స్త్రీలోని ఉత్తమగుణాల్ని కీర్తిస్తూ స్త్రీని గౌరవించాలని పేర్కొంటూ కట్టుబానిసలుగా తయారుచేశాయి. _

పురాణ సాహిత్యమంతా స్త్రీలు ఇష్టపూర్వకంగా బానిసత్వాన్ని వరించే పద్ధతిని బోధించింది పాతివ్రత్యానికి, పవిత్రతకు, స్వామిభక్తికీ నాటిస్త్రీ ప్రతీక అయింది. మంచి భార్య అయితేనే ఆమెను ఉత్తమ జాతి స్త్రీయని పొగిడేవారు నలధమయంతులు, సీతారాములు, సావిత్రీ సత్యవంతుల కధల్లో స్త్రీ భర్త యెడ విధేయతతో ప్రవర్తించాలని, త్యాగం చేయాలని నాటి సాహిత్యం నిర్దేశించింది నాటి నుంచి దమయంతి, సావిత్రి, సుమతి, అహల్య, [illegible] ఆదర్శమహిళలుగా పొగుడుతున్నారు పతివ్రతగా మాత్రమే అనాటి స్త్రీకి

వ్యక్తిత్వముండేది అగ్నిలో దూకమంటే దూకింది సీత భర్తచే అమ్ముడు పోయింది చంద్రమతి రేణుకాదేవి, భర్త ఆజ్ఞాపిస్తే కొడుకుచే చంపబడింది సుమతి భర్తను వేశ్యవద్దకు మోసుకెళ్ళింది పంచభర్తృక అయింది పాంచాలి గాంధారి భర్త కోసం గ్రుడ్డిగా జీవించింది భర్త కామంకొసం శర్మిష్ట కన్యగా జీవితాంతం బ్రతికింది సతిగా నాటి స్త్రీ సహగమనం చేసింది ఇలా నందలవేల సంఖ్యలో పతివ్రతలుగా పేరు పొందిన ఆదర్శమహిళలు ఉన్నారు అసలు స్త్రీకి పతిసేవ తప్ప ఏ కోరికా ఉండరాదనేది పవిత్ర ధర్మమైంది తనకు సెక్సు వాంఛ ఉందన్న శూర్పణఖను అవమాన పరచారు తప్పు చేసింది ఇంద్రుడైనా అతని కన్న అహల్యకే ఎక్కువ శిక్ష పడింది భర్త సమ్మతితో కుంతి ఇతరులకు సంతానం కనడం కూడా స్త్రీకి పతివ్రతా ధర్మమే అయినా కన్యకు పుట్టిన కర్ణుడ్ని గంగపాలు చెయ్యటం కూడా పవిత్రమేనని పొగిడారు ధర్మశాస్త్రాల సారస్వతం, పురాణాల సాహిత్య మంతా స్త్రీని పుట్టుబానిసగా బ్రతకాలని సృష్టీకరించాయి [1]

ప్రాచీనాంధ్ర కావ్యసాహిత్యంలో స్త్రీ పతివ్రతగా, శీలవతిగా, గుణవతిగా చిత్రీకరించబడింది ఇంచుమించు ప్రాచీనాంధ్ర సాహిత్యం అంతా పురాణేతి హాసాలకు అనువాదాలు, అనుకరణలే కాబట్టి ఆ వాసనతోనే గబ్బు కంపు కొడుతున్నాయి

ప్రబంధ యుగం వచ్చేసరికి కవులు స్త్రీని ఆటవస్తువుగా, అంగడిబొమ్మగా చిత్రించారు ఈ యుగం నాటి కవులు రాజుల్ని ఆశ్రయించి వారి అభిరుచులకు అనుగుణంగా అడుగులకు మడుగులొత్తుతూ తమ కావ్యాల్ని కడుకమనీయంగా వ్రాశారు ఈ యుగంలోని కవులందరూ ఇదే పనిచేశారు ఎంతసేపూ రాజును, వాళ్లప్రియురాళ్ళని గోరంతల్ని కొండంతగా చేసి, భూతద్దంలో చూసి కీర్తిస్తూ చెక్క భజన చేయడమే వీరిపని ఒక రకంగా చెప్పాలంటే వీరికి మరో పనికూడా లేదు చివరకు అరణపు కవులుగా వెళ్ళడానికి సిద్ధమైనారంటే ఆనాటి కవుల పరిస్థితి వారి కవిత్వపు స్థితి మనకు తేటతెల్లమవుతుంది రాజులు కూడా తమను, తమ రాజ్యాన్ని తమ ప్రియ రాండ్రల్ని ప్రశంసలతో ఎత్తి ముంచెత్తిన వారికే కనకాంబరాలు ఇచ్చి గండపెండేరాలు తొడిగి ఘనంగా సత్కరించి గొప్ప కవులుగా పరిగణించారు

1 స్త్రీ విమోచన - మల్లాది సుబ్బమ్మ, పు 24-25

రాజుల్ని సంతోషపెట్టడానికి కవులు స్త్రీని నఖశిఖ పర్యంతం అంగాగంగ వర్ణనల్ని చేస్తూ కన్నూమిన్నూ కానక సిగ్గూ లజ్జాలేక ఆనందడోలికలలో మునిగి తేలిన కవిపుంగవులు మనసాహిత్యంలో ఎంతోమంది వున్నారు అంగాంగ వర్ణనల్ని అతిగా వర్ణిస్తూ స్త్రిని శల్య పరీక్ష చేయడానికి ఒకరితో ఒకరు పోటీ పడ్డారు ఈ యుగంలోని కవులు అందుకే ప్రముఖ విమర్శాగ్రేశ్వరుడు కట్టమంచి రామలింగారెడ్డి గారు ప్రబంధ సాహిత్యంలోని స్త్రీ గూర్చి వ్రాస్తూ "నాయిక వివాహానంతరం ఆమె చెలికత్తెలైనా తమ చెలిని శోభనపు గది తలుపుల చెంత వదులు తారేమోకాని, కవిమాత్రం అరక్షణం కూడా ఆమెను వదలడానికి అంగీకరించడని" చెప్పారు ఇది నూటికి నూరుపాళ్ళు పచ్చినిజం ఈ యుగంలోని స్త్రీకి వ్యక్తిత్వంలేదు, స్వేచ్ఛలేదు అసలు కవులకే స్వేచ్ఛా స్వతంత్రాలు లేప్పుడు వీరు సృష్టించిన స్త్రీ పాత్రలకు వుంటుందని అనుకోవడం మన అవివేకం అజ్ఞానం, అమాయకత్వం స్త్రీని తోలు బొమ్మగా చిత్రీకరించిన ఘనత ప్రబంధకవులకు దక్కుతుంది

ప్రబంధ యుగంలో అక్కడక్కడ సజీవ పాత్రలు లేకపోలేదు పెద్దనవరూధిని, తిమ్మన సత్యభామ, రాయలగోదాదేవి, రామకృష్ణుని నిగమశర్మఅక్క, పింగళి సూరన కలభాషిణి, సుగాత్రి పాత్రలు ప్రబంధ సాహిత్యానికి మణిపూసలు

పెద్దనవరూధిని మంచి సంస్కారవతి అంతకుమించిన సుగుణవతికూడా మనస్ఫూర్తిగా ప్రవరుడ్ని ప్రేమించింది ఇదే విషయాన్ని కల్లాకపటం లేకుండా వున్నది వున్నట్లు నిర్మొగమాటంగా ప్రవరునితో చెపుతుంది సనాతన సంప్రదాయాలకు నిలువుటద్దం ప్రవరుడు ఈ ఆచారాలవల్లే వరూధిని సంపూర్ణ ప్రేమతత్వాన్ని అందుకోలేకపోతాడు

తిమ్మన స్త్రీ హృదయం ఎరిగినవాడు స్త్రీ సహజగుణాలగు కోపతాపాలు, ఈర్ష్యా అసూయ ద్వేషాలు తిమ్మనకు తెలిసినట్లు మరోకవికి తెలియదేమో! ఒక్క మాటలో చెప్పాలంటే తిమ్మన స్త్రీల పక్షపాతి తెలుగు వారికి అత్యంత ప్రియాతి ప్రియమైన నాయిక సత్యభామ ఈమెను మొదటిసారిగా కావ్యరంగ ప్రవేశం చేయించిన కీర్తి తిమ్మనకు దక్కుతుంది పురాణంలోని సత్యభామ కంటే కావ్యంలోని సత్యభామే రమ్యాతి రమ్యంగా చిత్రంచబడింది స్త్రీసహజ గుణాల్నికాచి

వడపోసిన సంపూర్ణ స్త్రీమూర్తి సత్యభామ సత్యలో సహజ సౌందర్యం, సహజమైన స్త్రీ మనస్తత్వం, రసిక ప్రియత్వం, కొంటె చిలిపితనం కొట్టి వచ్చేటట్లు కనబడతాయి ఆత్మాభిమానం పేరుతో అడుగడుగునా అలకపాన్పు ఎక్కుతూ అనుకున్న పని సాధించిన నారీ శిరోమణి సత్యభామ

రాయలు గోదాదేవిని తన భక్తి మహాత్యంతో వైకుంఠవాసునిలోనే ఐక్యమైనట్లు చిత్రీకరించారు రాయల గోదాదేవి స్త్రీజాతికే మకుటాయమానమైంది తెనాలిరామకృష్ణుని నిగమశర్మ అక్క పదహారణాల తెలుగింటి ఆడపడుచు ఆమె గంభీరత్వం, హుందాతనం, ఉదాత్తగుణం, కార్యనిర్వహణ సామర్థ్యం, వాక్ చాతుర్యం, సంభాషణా నైపుణ్యం, సమయస్ఫూర్తి పుట్టింటిపేరు ప్రతిష్టలపై ఆమె ఆరాటం చెప్పనలవికానవి

దక్షిణాంధ్ర యుగంలోని కవులు కామ దృక్పథంతో స్త్రీ సౌందర్యాన్ని అతిగా వర్ణించారు స్త్రీని కేవలం ఒక విలాస వస్తువుగా మాత్రమే పరిగణించారు ఈ యుగంనాటి స్త్రీలకు శృంగార ప్రపంచం తప్ప మరో ప్రపంచంతో సంబంధం లేదు ఇక వీరికి సమాజం గూర్చి గాని,సామాజిక స్థితిగతుల్ని గూర్చి గాని, ఏమి తెలుస్తుంది కేవలం అందానికి ఆనందానికి మాత్రమే వాళ్ళు పరిమితమయ్యారు ఈ యుగం నాటి స్త్రీలకు ప్రేమ, స్నేహం, మమత, మనస్సు, వాత్సల్యం లాంటి పదాలకు అర్థాలే తెలియవు ప్రేమతత్వం వాళ్ళ డైరీలోనే లేదు అలాంటప్పుడు వారి దగ్గర అనురాగం ఆప్యాయత ఇంకెక్కడివి? మానాభిమానాలు, ఆత్మ గౌరవం వీరికి ఎంతో దూరం ఒక్క మాటలో చెప్పాలంటే ఈ యుగంలోని స్త్రీలకు బూతులే తప్ప అనుభూతులు లేవు అదే వీరి ప్రత్యేకత

ఈ యుగంలోని కవులు స్త్రీని అసభ్య శృంగారంలో ఎత్తి ముంచేశారు ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే ఎంత ఎక్కువ మంది స్త్రీలకైతే రమిస్తాడో, అటువంటి పురుషుడుని, పురుషోత్తముడని, దక్షిణ నాయకుడని, శృంగార రసజ్ఞ రాజశేఖరుడని నానా విధాల బిరుదులిచ్చి వేనోళ్ళ కొనియాడారు ఇంతకంటే దౌర్భాగ్యమైన స్థితి మన సమాజంలో మరొకటి వుండదనుకుంటాను

చేమకూర వెంకట కవి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఉలూచి, చిత్రాంగద, సుభద్రలు ముగ్గురు నాయికలు కామశాస్త్ర సూత్రాలకు ప్రతీకలని

చెప్పవచ్చు విచారకరమైన విషయం ఏమంటే స్త్రీలు వ్రాసిన కావ్యాల్లోనే ఎక్కువ శృంగారం చోటు చేసుకోవడం ఉదాహరణకు ముద్దుపళని, రాధికా స్వాంతనములో పచ్చి శృంగారం పరాకాష్ఠకు చేరుకుంది ఒక స్త్రీ గూర్చి ముందూ వెనక ఆలోచించక, అనాలోచితంగా, ఉచితాను చితాలు మరచిపోయి పరమ పచ్చి బూతులు వ్రాయడం సాహిత్య చరిత్రలో ఇదే ప్రథమమనుకుంటాను 'రాధికా స్వాంతనము'లోని స్త్రీ పాత్రలు వేశ్యా పాత్రలకు ప్రతిబింబాలు మాత్రమే అని మనం గ్రహించాలి. యావత్ స్త్రీ జాతికే కళంకం తెచ్చిపెట్టిన రసిక రచయిత్రి ముద్దు పళని

క్షీణ యుగంలో స్త్రీ యొక్క పరిస్థితి మరీ దిగజారి పోయింది ఈ యుగంలో బండ బూతులతో బజారు సాహిత్యం వచ్చింది

శీలవతి, గుణవతి, సంస్కారవతి అయిన స్త్రీని వేమన పవిత్ర భావంతో చూశాడు దుశ్శీల వతుల్ని, గయ్యాళుల్ని, దుయ్యపట్టడంలో ఏ మాత్రం వెనుకంజ వేయలేదు వేమన తన జీవితంలో దాంపత్య సుఖాన్ని అనుభవించలేక కసిని పెంచుకొని స్త్రీపై ద్వేషాన్ని అందమైన ఆలవెలది పద్యాల్లో పొందు పర్చాడని ఒక అపవాదం వుంది ఇది ఎంతమాత్రం నిజం కాదు వేమనలో ఒక గొప్పతనం వుంది అది మెచ్చుకో దగ్గది కూడా ఆయన సమాజంలో వున్న అందరి స్త్రీలని ద్వేషించలేదు దుయ్యబట్టలేదు, తిట్టలేదు, తూలనాడలేదు సహృదయ పాఠకులు ఈ విషయాన్ని పరిశీలనాదృష్టితో గమనించాలి గొప్ప సంఘసంస్కర్తను పట్టుకొని స్త్రీ ద్వేషిగా ముద్ర వేయడం సమంజసం కాదు ఒక్క దృక్కోణం నుంచి మాత్రమే చూసి వేమనను స్త్రీ ద్వేషిగా అభివర్ణించేవారికి నా నమస్కారాలు

సుగుణవంతురాలు భార్య వున్నప్పుడు గృహమే స్వర్గసీమగానూ ఆదర్శ దాంపత్యసుఖాన్ని అందించు ఇల్లాలే ఇంటికి జ్యోతిగానూ భావిస్తాడు వేమన

"సుగుణవంతురాలు సుదతియై యుండిన
బుద్ధిమంతులగుచు పుత్రులొప్ప
స్వర్గమేటికయ్య సంసారికింకను"

ఇంటిలోని ఉత్తమ ఇల్లాలిని విడిచిపెట్టి వేశ్యల వెనుక తిరుగువాడు వెర్రి వాడుతో సమానమని అంటాడు

"ఇంటియాలు విడిచి యిలజారకాంతల
వెంట దిరుగువాడు వెఱ్రివాడు
పంటచేను విడచి పరిగె ఏరినయట్లు"

పనసతొనల కంటె పంచదార కంటె జున్ను కంటె చెఱుకు రసం కంటె సుగుణవంతురాలి పలుకులు మధురాతిమధురంగా ఉంటాయని అంటాడు

"పనసతొనలకన్న పంచదారకన్న
జుంటి తేనెకన్న జున్ను కన్న
చెఱుకు రసముకన్న చెలి మాట తీపురా"

సనాతన దురాచారాల వల్ల మూఢ విశ్వాసాలవల్ల అనాదినుంచి అణగద్రొక్కబడుతున్న స్త్రీని జాగృతం చేసి మేలు కొల్పిన ఘనత కందుకూరి వారికి దక్కుతుంది మతం ముసుగులో స్త్రీకి జరుగుతున్న అన్యాయాల్ని అక్రమాల్ని దౌర్జన్యాల్ని ఎదురొడ్డి స్త్రీ అభ్యుదయం కోసం అహర్నిశలూ కృషిచేసిన అసామాన్యమైన వ్యక్తి వీరేశలింగంగారు

ఆంధ్ర సాహిత్యంలో స్త్రీ జనోద్ధరణకు మొట్టమొదట దీక్షా కంకణం కట్టుకొన్న మహోన్నత మూర్తి కందుకూరివారు వీరు స్త్రీ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రత్యేకంగా స్త్రీలకోసం పత్రికలు స్థాపించారు వీరు 'సత్యవతీ చరిత్ర' నవలను స్త్రీలకోసం వ్రాశారు ఇందులో సుఖ సంసార జీవితానికి స్త్రీ విద్య ఆవశ్యకతను నొక్కివక్కాణించారు వితంతు పునర్వివాహం, స్త్రీ విద్య బాల్యవివాహాలు మొదలైన విషయాలపై ధ్వజమెత్తి స్త్రీ కోసం వీరు చేసిన సేవ అనితర సాధ్యమైంది "స్త్రీలను పురుషులతో సమానంగా గౌరవించుచున్నంత కాలమును మనదేశమెంతో యున్నత స్థితి యందే యుండినది అట్లు గౌరవించుటమాని విద్య చెప్పించుట వదిలి వారిని దాసీజనుల వలె జూడ మొదలుపెట్టిన తరువాతనే మనదేశమున కిట్టి దౌర్భాగ్యదశ యారంభమయినది" అని కందుకూరి వారు వాపోతారు

సాహిత్యంలో గురజాడ వారి స్త్రీకి మహోన్నతమైన స్థానముంది వీరు సృష్టించిన స్త్రీ లందరూ ప్రేమమూర్తులు, ఆదర్శ మూర్తులు, సజీవ మూర్తులు, సౌజన్య మూర్తులు, సచ్ఛీలులు, సంస్కారవంతులు డబ్బుకు లోబడి తల్లిదండ్రులు తమ కుమార్తెల్ని ముసలివాళ్ళకు బలవంతంగా అంటగడితే జరిగే విపరీత

పరిణామాలకు 'పూర్ణమ్మకథ' నిదర్శనం అధికార గర్వంతో స్త్రీని బలత్కారంగా పొందదలిస్తే దాని ఫలితం ఎలా వుంటుందో తెలియ చేశారు 'కన్యక'లో 'మాతంగకన్య' ఆదర్శదాంపత్యానికి మారుపేరు 'మధుర వాణి' విచక్షణాజ్ఞాన సంపన్నురాలు గురజాడవారి స్త్రీ నేటి సమాజంలోని వాస్తవాలకు నిలువుటద్దం అనడంలో ఎంతమాత్రం సందేహంలేదు

స్త్రీ హృదయపు లోతుల్ని మానసిక క్షోభను వారి అంతరంగిక ఆవేదనను క్షుణ్ణంగా పరిశీలించారు చలంగారు అందుకే "నాకు ఒక్క నిమిషం విశ్రాంతి నివ్వక, మహాప్రణయ మారుత వేగం మీదనో అఘాద వియోగభారం కిందనో చీల్చి నలిపి ఊపిరాడనీక నాజీవితాన్ని పాలించే స్త్రీ లోకానికి నివేదితము" అని స్త్రీ పుస్తకానికి అంకితం వ్రాస్తూ చలంగారు అన్నారు స్త్రీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడిన మహానుభావులు వీరు నన్నయ్య నుంచి నేటి వరకు వున్న సాహిత్యాన్ని మనం ఒక్కమారు సింహావలోకనం చేస్తే స్త్రీ ఔన్నత్యాన్ని గూర్చి, స్త్రీ గొప్పతనం గూర్చి, ఆమె బాగోగుల గూర్చి చలంగారిలా పట్టించుకొన్న కవి నాధుడేలేడు ఇది మన సాహిత్యానికే కాదు మన జాతికే తలవంపు స్త్రీ అభివృద్ధిని కాక్షించే చలంలాంటి రచయిత తెలుగులో లేడని చెప్పడానికి సిగ్గు పడవలసి వస్తుంది

స్త్రీ కూడా మనిషే అని ఆమెకు కూడా రంగు, రుచి, వాసన కావలసి వుంటుందని గుర్తించాలని అంటూ "స్త్రీకి శరీరముంది దానికి వ్యాయామం యివ్వాలి ఆమెకు మెదడు వుంది, దానికి అనుభవం యివ్వాలి" అని చలంగారు అంటారు స్త్రీని వంటింటి కుందేలు చేసి ఓహో భారతనారీ! నీవు పతివ్రతవు, నీవు పావనమూర్తివి అని కీర్తించి వెనుక గోతులు త్రవ్వలేదు వీరు మనసా వాచా కర్మణా స్త్రీ వికాసాన్ని కోరుకున్నాడాయన యావత్ స్త్రీ జాతి చలంగారి ఋణం తీర్చుకోలేదేమో!

నేడు సమాజంలో స్త్రీ బానిసగా తయారైందని బాధపడతారు "నేను చూసిన సంఘంలోని లోపాలు ఈ దేశస్తులలోనే కాదు లోకమంతటావున్నాయి తరతరాల నుంచి పురుషుడు స్త్రీకి చేస్తున్నది అన్యాయమే' అని ఆవేదను వ్యక్తం చేస్తారు చలంగారు ఇందులో నిజం లేకపోలేదు మనవేదాలు, ఉపనిషత్తులు,

పురాణాలు చరిత్ర పుటలు తిరగేస్తే ఈ పచ్చి నిజం మనకు గోచరిస్తుంది. స్త్రీకి సంపూర్ణ స్వేచ్ఛా స్వతంత్రాలు సముపార్జించడం కోసం పాటుపడిన కీర్తి చలంగారికి దక్కుతుంది స్త్రీ యెడల ఆయనకు గల ప్రేమ, అభిమానం, గౌరవం ఎనలేనిది వెలకట్టలేనిది చలంగారి సాహిత్యంలో స్త్రీ విశిష్టమైన స్థానం సంతరించుకుంది వీరు "స్త్రీ" అనే పుస్తకం లో స్త్రీకి సముచితమైన స్థానం కల్పించారు స్త్రీని వివిధ కోణాల నుంచి సునిశితంగా పరిశీలించిన స్త్రీ అభ్యుదయ వాది చలంగారు

ప్రబంధ దక్షిణాంధ్ర కవులు స్త్రీ బాహ్య సౌందర్యానికి మురిసిపోయి పరవశించి పరవళ్ళు తొక్కారు భావకవులు స్త్రీ బాహ్య సౌందర్యాన్ని కాక అంతః సౌందర్యాన్ని దర్శించారు ప్రబంధకవులు రాజుల్ని ఆనంద పరచడం కోసం స్త్రీని వాడు కుంటే, భావకవులు తమ ఆనందం కోసం తమ సంతోషం కోసం, తమ స్వ ప్రయోజనాల కోసం స్త్రీని ఉపయోగించుకున్నారు ప్రబంధ భావకవులు ఇద్దరూ స్త్రీని తమ స్వార్థం కోసం వినియోగంచు కొన్నవారే

ప్రబంధకవులు భావకవులవలె కాల్పనిక జగత్తులో విహరించక పోయినప్పటికీ వారు సృష్టించిన పాత్రలు ఊహా ప్రపంచంలో తేలియాడు తుంటాయి ప్రబంధ, భావ కవిత్వంలో సామాజిక వాస్తవికతను ప్రతిబింబించే స్త్రీ పాత్రలు ఎంత వెదికినా కనబడవు అందుకే వారికి వీరికి పెద్ద తేడా ఏమీ కనిపించదు వారు పద్యాల్లో వ్రాస్తే వీరు గేయాల్లో వ్రాశారు చూపులో కొంచెం తేడా ఉన్నా స్త్రీని ఉపయోగించుకోవడంలో దొందూ దొందే

భావకవులు తమ ప్రణయావేదనను, తపనను తీర్చు కోవడం కోసం ఊహాజగత్తులో విహరించి స్వప్నంలో అపురూప సౌందర్య రాశిని స్త్రీ మూర్తిగా సృష్టించు కొని, ప్రేమ ముసుగులో ఆమెను తనివితీర సందర్శించి, ఆరాధ్య మూర్తిగా , సఖిగా, ప్రేయసిగా, ప్రేమమూర్తిగా, ప్రణయదేవతగా తలచి, వలచి సాష్టాంగ దండప్రణామాలు చేసి మనసారా అరాధించి ఆ ఆనందంలో మునిగి తేలియాడారు ఇది ఈ యుగం నాటి కవుల ప్రత్యేకత

కట్టమంచి వారి 'ముసలమ్మ మరణం' లో నాయిక ముసలమ్మ లోక కళ్యాణార్థం మరణిస్తుంది రాయప్రోలు వారు స్త్రీని వాత్సల్య మూర్తిగా, దాక్షిణ్యమయిగా, వివేక వతిగా చిత్రించారు స్త్రీ అంటే కేవలం భార్య మాత్రమే

కాదు మాతృమూర్తి, సోదరి, కూతురు కూడా అని గుర్తు చేస్తారు వీరు ఒక్కొక్క సమస్యకు ఒక్కొక్క పరిష్కార మార్గం చూపుతూ లలిత, అనుమతి, కమల స్త్రీ పాత్రల్ని సృష్టించారు విశ్వనాధ వారు కిన్నెరను సౌందర్యరాశిగా, సుకుమార్తెగా, మహాశీలవతిగా రూపొందించారు భర్తల అనుమానాలకు గురయ్యే దీన స్థితిని అబ్బూరి రామకృష్ణారావుగారు 'మల్లికాంబ' లో చిత్రించారు అడివి బాపిరాజు గారి స్త్రీ పాత్రలు కళా జగత్తులో తేలియాడుతాయి వీరి స్త్రీలు కళాపిపాసులు, సర్వ విద్యా పరిపూర్ణులు, ప్రేమ స్వరూపులు, ప్రజ్ఞామూర్తులు వీరు స్త్రీని దైవమూర్తిగా, అరాధ్య దేవతగా భావించారే కాని ఎక్కడా అసభ్యకరంగా అసహ్యంగా వర్ణించలేదు ఆయనకు స్త్రీలపై ఉన్న పవిత్ర భావం అటువంటిది

అభ్యుదయ కవిత్వంలో స్త్రీ సమస్యలు ప్రతి బింబించే విధంగా అనేక కవితలు వచ్చాయి శ్రీశ్రీ, న-రాయణబాబు, తిలక్, దాశరధి, పట్టాభి మున్నగు అభ్యుదయ కవులు సమాజంలోని స్త్రీకి సముచితమైన స్థానం ఇవ్వాలి అని కోరు కున్నారు సమాజంలోని రుగ్మతల్ని సాహిత్యంలోకి జొప్పించేటప్పుడు స్త్రీని కవితా వస్తువుగా తీసుకోవడం ఎడనెడ ఈ యుగంలో కనిపిస్తుంది

తిలక్ 'అమృతం కురిసిన రాత్రి' లో 'నీడలు' అనే ఖండికలో -

"చిన్నమా
వీళ్ళ మీద కోపగించకు
వీళ్ళ నసహ్యించుకోకు
నిన్నెన్నెన్నో అన్నారు అవమానాల పాల్చేశారు
అవినీతి అంట గట్టారు
ఆడదానికి సాహసం పనికిరాదన్నారు'

అని అంటూ తమ ఆధిపత్యం కోసం పురుష పుంగవులు స్త్రీ కి సాహసం పనికి రాదని వెలివేసి కట్టుబానిసలుగా తయారు చేశారని వాపోతారు

పట్టాభిగారు 'ఫిడేలు రాగాల డజన్' లో 'బోగందాన' అనే ఖండికలో పతివ్రతలా నటించే స్త్రీలకన్నా బోగం వాళ్ళే నిజమైన నిజాయితీ పరులని చెపుతూ

"
ఓ భోగం దానా !'
ముసుగులేని నిష్ఠూరమగు నిజానివి
నీడ పడనటువంటి నిర్మల మగు నిజానివి
"

అని అనడంలో వేశ్యలపై సానుభూతేకాకుండా ఒక స్త్రీ వేశ్యగా మారడానికి కారణం కూడా పురుషుడే అని ఆవేదన వ్యక్తం చేశారు

దిగంబర కవులు కూడా స్త్రీకి జరిగే అన్యాయాల్ని అక్రమాల్ని గూర్చి తమ కవితల్లో వ్యక్తం చేశారు చెరబండరాజు 'రక్తఘోష' అనే ఖండికలో

"కైపెక్కిన కళ్ళతో
కనిపించిన స్త్రీనల్లా కరిచి
కారు చీకట్లో కార్లో
నగరం అవతల కన్నె పిల్లలకు
కడుపుల ముడుపులు కడుతున్నావని
అక్షరాలా తెలిసిందిప్పుడు "

అని అనడంలో స్త్రీల అభ్యుదయాన్ని దిగంబరకవులు విస్మరించలేదనే విషయం మనం తెలుసుకోవాలి

గద్దర్, వంగపండు ప్రసాద్, శివసాగర్ మున్నగు విప్లవ కవులు స్త్రీ సమస్యలపై అనేక పాటలు వ్రాసి చైతన్యం కలిగించారు

ఆధునిక సమాజంలో స్త్రీ పట్ల సానుభూతి పెరగడమే కాక స్త్రీ సమస్యల్ని రూపుమాపాలనే ఉద్దేశ్యంతో వచన కవిత్వం వ్రాస్తున్న వారు ఎందరో వున్నారు స్త్రీని గూర్చి స్త్రీ పేరుతో కమనీయమైన కావ్యాల్ని వ్రాసిన ఘనత కొల్లూరి వారికి దక్కుతుంది పుట్టుక నుండి గిట్టుట వరకు స్త్రీ సమస్యల క్రమపరిణామాన్ని హృదయాన్ని కదిలించే విధంగా చిత్రించబడిన కావ్యమిది

" బాల్యం నుండి బానిసత్వాన్ని జీర్ణించుకొని
బానిసగానే పెళ్ళి చేసుకొని
యవ్వనాన్ని కూడా బానిసత్వంగా
భర్త ముందుంచి బ్రతుకీడుస్తుంది
మృత్యువుతో వణుకుతున్న
వృద్ధాప్యాన్ని కూడా
తన బిడ్డల చేతుల్లో పెట్టి
తను బానిసగానే తనువు చాలిస్తుంది
ఈ సృష్టిలో ఈమె స్వేచ్ఛగా బ్రతికేది
తల్లి కడుపులో మాత్రమే "

తల్లి కడుపులో తప్ప స్త్రీకి ఇంకా ఎక్కడా స్వేచ్ఛ లేదని ఆవేదన వ్యక్తం చేశాడు రచయిత కవిపడే అక్షర ఆవేదనలో నేటి సమాజంలోని స్త్రీ సమస్యలు కళ్ళకు కట్టినట్లు దర్శనమిస్తాయి స్త్రీలు కూడా స్త్రీ అభ్యుదయాన్ని కాంక్షిస్తూ వ్రాసిన రచనలు అక్కడక్కడ కనబడు తున్నాయి జయప్రభ గారు 'చూపులు' అనే కవితలో సంస్కార రహితంగా స్త్రీని చూసే పురుషుల్ని దుయ్యబట్టారు ఇలాగే కొండేపూడి నిర్మలగారు కూడా 'సందిగ్ధ సంధ్య' లో 'పెళ్ళి చూపులు' అనే ఖండికలో పెళ్ళి చూపుల పేరుతో స్త్రీని చిత్ర హింసలకు గురిచేయడాన్ని నిశితంగా విమర్శించారు

ఆధునిక సాహిత్య ప్రక్రియలైన నవల, కథ, వ్యాసం మున్నగు ప్రక్రియల్లో స్త్రీ సమస్యలు బాగా చోటు చేసుకోవడం ఎంతో హర్షదాయకమైన విషయం ఇలా తెలుగు సాహిత్యంలో ఎంతో మంది కవులు, రచయితలు కాంక్షించిన స్త్రీ అభ్యుదయం త్వరలో వస్తుందని ఆశిద్దాం

స్త్రీని దేవతగా, ఆరాధ్య మూర్తిగా ఆరాధిస్తూ నిత్య జీవితంలో ఆమెకు ఇవ్వవలసిన స్వేచ్ఛా స్వాతంత్రాలు గాని, సముచితమైన స్థానంగాని, గౌరవంగాని ఇవ్వలేక పోతున్నారు పట్టపగలు నడిబజారులో నిల్చుని జుగుప్సాకరంగా, హేయంగా, నీచంగా, అంగాంగాల్ని నగ్నంగా నిర్మొగమాటంగా నిటారున చూపిస్తూ అర్ధకో, పావలాకో శరీరాన్ని అమ్ముకొనే స్థితి నుంచి స్త్రీ బయట పడాలి తమ స్వార్థ

ప్రయోజనాలకోసం స్త్రీ అంద చందాల్ని, ఒంపు సొంపుల్ని, సోయగాల్ని, హొయల్ని, వ్యాపారాభివృద్ధి నిమిత్తం వాడుకోవడం మానాలి క్లబ్బుల్లో, సినిమాల్లో, వాల్‌పోస్టుల్లో, పత్రికల్లో, పుస్తకాల్లో విచక్షణారహితంగా స్త్రీని నగ్నంగా చిత్రీకరించడం మానుకోవాలి ఏనాడైతే ఇవన్నీ మనం రూపుమాపగలుగుతామో ఆనాడే స్త్రీ కి మనం మేలు చేసిన వాళ్ళం అవుతాం తద్వారా సమాజాన్నే బాగు చేసిన వాళ్ళమవుతాం

ఉపన్యాసాల్లో స్త్రీకి స్వేచ్ఛా స్వాతంత్రాలు కావాలని అరిచేవారేకాని ఆచరణలో అమలు చేసిన వారు ఎవ్వరూ కనబడరు అందుకే స్త్రీలస్థితి, పరిస్థితి వాళ్ళ గతి ఇంత దౌర్భాగ్యంగా అధ్వాన్నంగా తయారైంది అసలు ప్రతీ మనిషి ఆలోచనా విధానంలో మానసిక వైఖరిలో మార్పులు రావాలి అంతవరకూ ఈ సమాజం మారదు ముఖ్యంగా ఆచార సంస్కృతి సంప్రదాయాల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చినప్పుడే స్త్రీకి సంపూర్ణ న్యాయం జరిగినట్లు తరాలుమారాయి తరతరాలు మారాయి అంతరాల్లో కూడా అనంతమైన మార్పులు వచ్చాయి ఇది హర్షించదగ్గ విషయం కాని స్త్రీని స్త్రీగా చూసే నాగరికత మాత్రం ఇంకా మనం అలవచ్చు కోలేదు అసలు సమాజమే ఆస్థాయికి ఎదగలేదేమో ?

నేడు సమాజంలోని స్త్రీ కన్నా సాహిత్యంలోని స్త్రీ అన్ని రంగాల్లో మునుముందుకు పోతూంది దీనికి కారణం సాహిత్యంలో స్త్రీ అభ్యుదయాన్ని ప్రబోధించిన వారు నిజజీవితంలో ఆచరణలో పెట్టలేక పోవడమే సమాజంలోని స్త్రీ సనాతన మూఢాచార సంప్రదాయాల ముసుగులో నత్త నడక నడుస్తుంది పురుషునితో సమానంగా స్త్రీ ఏనాడైతే ముందుకు నడుస్తుందో ఆనాడే దేశం బాగుపడుతుంది దీనికి సమాజంలో వున్న అన్ని వర్గాల వారు ముఖ్యంగా రాజకీయ నాయకులు ముందుకు రావాలి ఒక రకంగా చెప్పాలంటే అస్థవ్యస్థమైన మహిళా చట్టాల వల్లే స్త్రీకి సంపూర్ణ న్యాయం జరుగలేదు చట్టాన్ని పగడ్బందీగా అమలు పరచడంలో విఫలులైనారు రాజకీయనాయకులు, చిన్నాపెద్ద అనే తారతమ్యం లేక అందరూ ముక్త కంఠంతో స్త్రీ జనోద్ధరణ కోసం పాటు పడడమే తక్షణ కర్తవ్యం

స్త్రీ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి, స్త్రీ మాతృమూర్తియే కాదు మానవతా మూర్తి కూడా

## ఆధారగ్రంథాలు


అమృతం కురిసిన రాత్రి - తిలక్

కవి కోకిల గ్రంథావళి వ్యాసాలు సంపుటి 4

కవిత్వ త్తత్వ విచారము - కట్టమంచి

కావ్య పరిమళము - విశ్వనాథ సత్యనారాయణ

తెలుగు కవితా వికాసం - కడియాల రామమోహనరావు

తెలుగుల్లో కవితా విప్లవాలస్వరూపం - వెల్చేరు నారాయణరావు

నేటి కుష్టువ్యవస్థపై దిగంబర కవులు, సంపుటి -3

ఫిడేలు రాగాల డజన్ - పట్టాభి

ప్రబంధనాయికలు - పుట్టపర్తి నారాయణాచార్యులు

ప్రేమ రాహిత్యంలో స్త్రీ - తెన్నేటి హేమలత

భారత మహిళ - జె రామచంద్రారెడ్డి

భారతీయ సంస్కృతి లో స్త్రీ - కత్తి పద్మారావు

భావ కవిత్వంలో స్త్రీ - ఎ జయప్రభ

మహిళ - సాహిత్య అకాడమి

రామాయణ విషవృక్ష పీఠిక - రంగనాయకమ్మ

వేమన పద్యాలు -

సారస్వత నవనీతం - దేవులపల్లి రామానుజరావు

సారస్వత వ్యాసములు, సంపుటి 2 - సాహిత్య అకాడమి

సాహిత్యంలో దృక్పథాలు - ఆర్ యస్ సుదర్శనం

సాహిత్య వ్యాసాలు - డా॥రావి భారతి

స్త్రీ - చలం

స్త్రీ - కొల్లూరి

స్త్రీ విమోచన - మల్లాది సుబ్బమ్మ

తెలుగు, స్రవంతి సమాలోచన, ఈనాడు ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, ఉదయం మొదలగు పత్రికల్లో ప్రచురింపబడిన వ్యాసాలు, సమీక్షలు

# నూట అరవై యేళ్ళ తెలుగు జర్నలిజం

"పత్రి క్కొటున్న పదివేలసైన్యము
పత్తికొక్కటున్న మిత్రకోటి
ప్రజకు రక్షలేదు పత్రికలేనిచో"
"ప్రతికేనియంత పక్కలోబల్లెము
పత్రికేప్రజాళి పట్టుగొమ్మ
ప్రభుత వక్రమౌను పత్రికలేనిచో" - నార్ల

ఆంగ్ల సాహిత్యప్రభావం వల్ల భారతదేశంలో అనేక నూతన సాహితీప్రక్రియలు వెలువడ్డాయి అలాగే తెలుగుదేశంలో కూడా ఆంగ్ల ప్రభావంతో అనేక నూతన సాహితీప్రక్రియలు వెలుగుచూశాయి ఈ ప్రక్రియల్లో ముఖ్యమైనవి నవల, కథానిక, నాటకం, నాటిక, కవిత, విమర్శ, వ్యాసం, సమీక్ష ,పీఠికలు, స్వీయచరిత్ర, జీవితచరిత్ర, అనువాద సాహిత్యం, పత్రికారచన మొదలైనవి

'పత్రిక' అనేపేరు, మొదట వ్యవహారంలో వుండేది వ్యక్తులమధ్య క్రయ విక్రయాల ఒప్పందం మొదలైనవి వ్రాతపూర్వకంగా, భద్రపరచుకోవడానికి, ఉపయోగించేదానికి 'పత్రిక' అని అనేవారు ఆ తర్వాత వ్రాతపూర్వకంగా పరస్పరం తెలుసుకొనే వర్తమానానికి కూడా 'పత్రిక' అనేపదం ఉపయోగంలోకి వచ్చింది

1885లో బహుజనపల్లి సీతారామాచార్యులుగారు శబ్దరత్నాకర నిఘంటువులో 'పత్రిక' అంటే వ్యవహారం యొక్క చెల్లుబడికై ఒకరొకరు వ్రాసుకొనెడి 'పత్రం' అని అర్థం ఇచ్చారు 'వార్తా పత్రిక' అనే అర్థం ఈ నిఘంటువులో లేదు 50 సం॥ల తర్వాత అంటే 1936లో వెలువడ్డ సూర్యరాయాంధ్ర నిఘంటువులో

'పత్రిక అంటే వ్రాత కాధరమగు తాటియాకు కాగితం, వ్యవహారంలో పరస్పరం వ్రాసికొనెడు పత్రం అనే అర్థాలు మాత్రమే వున్నాయి

తెలుగు సాహిత్యంలో 'లేఖ' అనే అర్థంలో 'పత్రిక' అనే పదం మొట్టమొదటిసారిగా 'ప్రభావతీ ప్రద్యుమ్నము' లో కనబడుతుంది ప్రభావతి పంపిన పత్రిక తీసుకొని శుచిముఖి ప్రద్యుమ్నుడికి చేర్చే సందర్భం అది అది ప్రణయ సందేశపత్రిక

జర్నలిజం ఒక కళ జర్నలిజం అంటే పత్రికారచన జర్నలిజం (Journalism) అనే పదంలోని జర్నల్ (Journal) అంటే ప్రతిదినం వేసే సమాచార పత్రిక సమకాలీన సమాజంలో ప్రజల సాంఘిక, రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక మున్నగు విషయాలు ప్రజలకు తెలియజెప్పే సమాచారం జర్నలిజం

"వార్త యందు జగమువర్థిల్లుచున్నది, యదియులేనినాఁడయఖిలజనులు, నందకారమగ్నులగుదురు" అని భారతంలో మయసభలో కొలువుతీర్చిన ధర్మరాజుతో నారదుడు అంటాడు వార్త అంటే సమాచారం, వర్తమానం, వృత్తాంతం వార్తను ఆంగ్లంలో న్యూస్ (News) అని అంటారు నాలుగు దిక్కుల నుంచి వచ్చేది న్యూస్ News అనే నాలుగు అక్షరాలో N - (North - ఉత్తరం)కు, E - (East - తూర్పు) కు W - (West - పశ్చిమం) కు, S - (South - దక్షిణం) కు, ప్రాతినిధ్యం వహిస్తాయని అందువల్లే ఈ నాలుగు కలిసి News అయిందని జనవ్యవహారంలో వుంది కేవలం చమత్కారం కోసం అన్నమాట మాత్రమే అయినా ఇది విస్తృతమైన వార్తా పరిధిని వ్యక్తీకరించేదిగా వుంది

అసలు తెలుగులో వెలువడ్డ తొలి పత్రికేది? దాని పేరు ఏమిటి? ఏ సంవత్సరంలో వెలువడింది? ఎక్కడ నుంచి ప్రచురించబడింది? ఎవరు ప్రచురించారు? అనే విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి

1831లో 'తెలుగుజర్నల్' అనే తెలుగు పత్రికను మద్రాసులోని లండన్‌మిషన్ సొసైటీ వారు మొట్టమొదట ప్రారంభించి వుండవచ్చునని ప్రముఖవిమర్శకులు అరుద్రగారు అభిప్రాయపడ్డారు [2] 1831 జూన్‌లో 'తమిళ మ్యాగజైన్' అనే తమిళ

1 మహాభారతం - నన్నయ్య , సభాపర్వం, 1-51

2 "Beginnings of Telugu Journalism", studies in the history of telugu Journalism - Arudra, పు 21

భాషా త్రైమాస పత్రికను మద్రాసులోని లండన్‌మిషన్ సొసైటీ వారు ఆరంభించారు ఇదే సమయంలో తెలుగు భాషలో కూడా ఒక పత్రిక ప్రచురించి వుండవచ్చునని ఆరుద్రగారు భావించారు ఇది కేవలం ఊహామాత్రమే దీనికి ఎటువంటి ఆధారాలు లేవు

1832 అక్టోబరులో విశాఖ పెరుమాళ్ అయ్యర్, శరవణ పెరుమళ్ అయ్యర్, ఎ వాదిశైవ అనే ముగ్గురు భారతీయులు కలిసి తెలుగు తమిళ భాషల్లో తామొక పత్రిక పెట్టబోతున్నామని అందుకు తమరు దయతో అనుమతి ఇవ్వవలసిందిగా అప్పటి మద్రాసు గవర్నర్‌కు ఒక అర్జీని అందజేసినట్లు తెలుస్తుంది 'మద్రాసు క్రానికల్'ను ప్రతిబుధవారం తెలుగులోను, ప్రతిశనివారం తమిళంలోను ఇంగ్లీషు డెమ్మీసైజు కాగితం పై ప్రతిపేజీలో మూడు కాలాలు (వరుసలు) వుండే విధంగా ప్రచురించాలని నిర్దేశించారు ఆ పత్రికలో వాణిజ్య, రాజకీయ సాహితీ రంగాలకు చెందిన వివిధ రకాల వివరాలు, ప్రభుత్వం జరిపే పౌర, సైనిక నియామకాలు, విదేశీ సమాచారం వుంటుందని, స్వేచ్ఛా పూరిత చర్చకు తమ పత్రికలో స్థానం వుంటుందని, యూరప్ పత్రికల నుంచి అత్యంత ఉత్కంఠ కలిగించే వ్యాసాల్ని అనువదించి, ముద్రించేందుకు నిపుణులైన అనువాదకుల్ని నియమిస్తామని వారు తమ ప్రణాళికలో పేర్కొన్నారు ఇంగ్లీషు పత్రికలు ఏ ఉదార ఆశయాలతో కొనసాగుతున్నాయో అనే సూత్రాలపై తమ పత్రికల్ని నడపదలచారు కాని 'మద్రాసుక్రానికల్' కు అనుమతి లభించిందా? కొంత కాలమైనా ఆ పత్రిక నడిచిందా? అనే ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇంతవరకు దొరలేదు [3]

1832 జనవరి 8వ తేదీన 'పోర్టుసెంట్ జార్జి గెజిట్' మొదటి సంచిక వెలువడింది మొదట్లో ఇది ఇంగ్లీషు భాషలో వుండేది 1834 నుంచి కొన్ని ప్రకటనలను ప్రాంతీయ భాషల్లో కూడా అచ్చొత్తించటం ప్రారంభించారు 1835 నుంచి తెలుగు తమిళ భాషలు గెజిట్‌లో నియంతగా చోటు చేసుకొన్నాయి ఆనాటి గెజిట్ వ్యవహారికాంధ్ర భాషలోనే ప్రకటనలూ అవీ వుండేవి ఆనాటి తెలుగులో ఇంగ్లీషు హిందూస్తానీ మొదలైన భాషల శబ్దాలు విరివిగా కన్పిస్తాయి [4]

3 జర్నలిజం చరిత్ర - వ్యవస్థ- రాపోలు ఆనంద భాస్కర్, పు 35-36

4 తెలుగు జర్నలిజం, అవతరం - వికాసం- డాక్టర్ వి లక్ష్మణరెడ్డి, పు 68-69

1835లో బళ్ళారి క్రైస్తవ మత ప్రచారకులు ప్రారంభించిన 'సత్యదూత' మొట్టమొదటి తెలుగు పత్రికని విష్ణుబొట్ల సూర్యనారాయణగారు, నిడుదవోలు వెంకటరావుగారు, నార్ల వెంకటేశ్వరరావుగారు మున్నగు పండిత పరిశోధకులు అభిప్రాయపడ్డారు చారిత్రక పరిశోధనల ఆధారంగా తెలుగులో వెలువడ్డ తొలి పత్రిక 'వృత్తాంతి' ఇది కడపజిల్లాకు చెందిన మండిగల వెంకట్రావుశాస్త్రిగారి సంపాదకత్వంలో మద్రాసునుంచి వారపత్రికగా 1838లో వెలువడింది సంఘసంస్కరణలపట్ల, సాంఘిక దురాచారాలపట్ల ధ్వజమెత్తిన తొలి పత్రికిది

1842 జూన్ 8వ తేదిన 'వర్తమాన తరంగిణి' అనే వారపత్రిక పువ్వాడ వెంకట్రావు సంపాదకత్వంలో మద్రాసు నుంచి ప్రారంభమైంది 'హితవాది' అనే మాసపత్రికను జె ఎడ్మండ్ షార్కీ 1848లో ఆరంభించారు ఈ పత్రికను మద్రాసులో అమెరికన్‌మిషన్ ప్రెస్‌లో ముద్రించి మచిలీపట్నం నుంచి వెలువరించేవారు 1852లో 'సంవాదకీముది' వెలువడింది రెవరెండ్ పీటర్ పెర్సివల్ సంపాదకత్వంలో 1856 జులైలో 'దినవర్తమాని' అనే వారపత్రిక అవతరించింది

1863లో 'శ్రేయక్షిణి' అనే పక్ష పత్రిక వెలువడింది 'సుజనరంజని' 1864లో మద్రాసు నుంచి మాసపత్రికగా ప్రారంభమైంది ఇది కొంతకాలం తర్వాత ద్వైమాసపత్రికగా మారింది సాహిత్య విషయాలకు ప్రాధాన్యమిచ్చిన తొలిపత్రికిది ఈ సంవత్సరంలోనే మద్రాసునుంచి 'తత్త్వబోధిని' అనే మాసపత్రిక ప్రచురించారు

1870 తర్వాత తెలుగుపత్రికా రంగం నూతన దృక్పధంతో మునుముందుకు సాగింది 1871 నవంబర్ 28వ తేదీన కొక్కొండ వెంకటరత్నంగారి సంపాదరకత్వంలో మద్రాసు నుంచి 'ఆంధ్రభాషా సంజీవని' అనే మాసపత్రిక ప్రారంభమైంది 'ఆంధ్ర' అనే పదంతో ఆరంభమయ్యేపేరు పత్రికలకు పెట్టడం ఈ పత్రికతోనే ప్రారంభమైంది దైవ సమాజంవారు 'పురుషార్థప్రదాయిని' అనే మాసపత్రికను 1872 జనవరిలో ప్రారంభించారు

కందుకూరి వీరేశలింగంగారు ఏ మూహుర్తాన పత్రికా రంగంలో ప్రవేశించారో ఆనాడే తెలుగు జర్నలిజం కొత్త పుంతలు తొక్కింది 'వివేకవర్ధిని', 'హాస్య సంజీవని', సతీహితబోధిని', 'సత్యసంవర్థిని', 'జనానాపత్రిక', 'సత్యవాది', మున్నగు

పత్రికలు వీరి సంపాదకత్వంలో నడిచాయి తెలుగు పత్రికా రచనలో నూతన ప్రయోగాలు చేసి ప్రజల మెప్పును పొందిన పత్రిక 'జనవినోదిని ' ఇది 1875లో కృష్ణమాచార్యుల సంపాదకత్వంలో మద్రాసునుంచి వెలువడింది 'హాస్యవర్థిని' ' అనే పత్రిక మద్రాసు నుంచి కొక్కొండ వెంకటరత్నంగారి సంపాదకత్వంలో 1875లో వెలువడింది

1881లో వావిలాల వాసుదేవశాస్త్రిగారి సంపాదకత్వంలో రాజమండ్రి నుంచి 'చింతామణి' పత్రిక వెలువడింది 1885లో నెల్లూరు నుంచి 'అముద్రిత గ్రంధ చింతామణి' పూండ్ల రామకృష్ణయ్యగారి సంపాదకత్వంలో ఆరంభమైంది ఇదే సంవత్సరంలో ఏ పి పార్థసారధి నాయుడుగారు మద్రాసు నుంచి 'ఆంధ్రప్రకాశిక' అనే రాజకీయ పత్రికను నడిపారు ఇది బహుళ ప్రచారం పొందిన తొలి రాజకీయ పత్రిక నిరాఘటంగా నలభై ఐదేళ్ళు తెలుగు ప్రజానీకానికి సేవచేసిన ప్రముఖ పత్రిక ఇది. 1891లో రాజమండ్రి నుంచి 'చింతామణి' అనే వారపత్రిక అవతరించింది గురజాడ శ్రీరామమూర్తిగారు నడిపిన 'రాజయోగి' అనే పత్రిక కాకినాడ నుంచి ఇదే సంవత్సరంలో ప్రారంభమైంది

ఇరవయ్యో శతాబ్దం నాటికి తెలుగుజర్నలిజం కొంత నూతనత్వాన్ని సంతరించు కుంది 1902లో కృష్ణాపత్రిక అవతరించింది. తెలుగు పత్రికారంగంలో విశిష్టమైన స్థానాన్ని సంతరించుకొన్న పత్రిక ఇది ప్రప్రధమ తెలుగు దిన పత్రిక 'దేశాభిమాని' 1906లో ప్రారంభమైంది 1908 ఆగస్టు 9వతేదీని బొంబాయి నుంచి 'ఆంధ్రపత్రిక' అనే వారపత్రిక కాశీనాధుని నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో వెలువడింది 1914 ఏప్రిల్ 1వతేదిన 'ఆంధ్రపత్రిక' ను దినపత్రికగా ప్రారంభించారు తెలుగులో వెలువడ్డ మొదటి పూర్తిస్థాయి దినపత్రిక ఇది దీని మొదటి సంపాదకులు గాడిచర్ల వారి సర్వోత్తమ రావుగారు 1923 డిసెంబరులో 'భారతి' అనే మాసపత్రికను కూడా నాగేశ్వరరావుగారే ప్రారంభించారు సాహిత్య, సాంస్కృతిక, కళారంగాల్లో విశేషమైన కృషిచేసిన 'భారతి' లాంటి పత్రిక తెలుగు పత్రికారంగంలో మరొకటి రాలేదు

1910లో 'శశిరేఖ' అనే దినపత్రిక వచ్చింది 1912 సెప్టెంబరులో 'ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక అనే త్రైమాసపత్రిక వెలువడింది ఈ పత్రిక తెలుగు భాషాభివృద్ధికి ఎంతగానో కృషి చేసింది గిడుగు రామమూర్తి గారి సంపాదకత్వంలో

పర్లాకిమిడి నుంచి 1919 సెప్టెంబరులో 'తెలుగు' అనే పత్రిక వెలువడింది 1921లో 'నవ్యదీపిక' అనే దినపత్రిక అవతరించింది 1922 ఆగస్టులో 'ప్రబుద్ధాంధ్ర' అనే పత్రిక స్థాపించబడింది ఇదే సంవత్సరంలో మద్దూరి అన్నపూర్ణయ్యగారి సంపాదకత్వంలో 'కాంగ్రెస్' వారపత్రిక వెలువడింది జాతీయోద్యమాన్ని ఉత్తేజపరచి ప్రజల్లో చైతన్యం కలుగజేసిన పత్రిక ఇది 1923 మార్చిలో మచిలీపట్నం నుంచి కౌతా శ్రీరామశాస్త్రి గారి సంపాదకత్వంలో 'శారద' ప్రారంభమైంది ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ కళా సాహిత్యపత్రికగా మంచిపేరు ప్రఖ్యాతలు పొందింది ఈ పత్రిక దీనికి పింగళి నాగేంద్రరావు సహాయసంపాదకులుగా వుండేవారు

1925 మే 10వ తేదిన 'గోలుకొండ పత్రిక'ను సురవరం ప్రతాపరెడ్డిగారు ప్రారంభించారు తెలంగాణాలో తొలితెలుగు దినపత్రిక స్థాపించిన ఘనత వీరికే దక్కుతుంది 1927లో 'సుజాత' మాసపత్రికను పసుమాములశర్మ స్థాపించారు ఇదే సంవత్సరంలో మద్రాసు నుంచి విశ్వనాథ సత్యనారాయణగారి సంపాదకత్వంలో 'జయంతి'పత్రిక అవతరించింది సింహాద్రి గోవిందాచార్య గారి సంపాదకత్వంలో 'ప్రజాబంధు', 'జన్మభూమి', 'చిత్తగుప్త' మొదలైన అతివాద భావాలుగల పత్రికలు వెలువడ్డాయి 'హిందూ సుందరి' అనే స్త్రీ పత్రికను 'బాలమిత్ర' అనే పిల్లల పత్రికను, వ్యంగ్య ధోరణితో 'కోణంగి', 'చిత్రాంగి' పత్రికల్ని కూడా వీరే నడిపారు తెలుగు పత్రికా రంగంలో ఆచార్యగారు అమోఘమైన కృషి చేశారు

1934లో ఆంధ్రశేషగిరిరావు గారి ఆధ్వర్యంలో మద్రాసు నుంచి 'ఆంధ్రభూమి' అనే మాసపత్రిక వెలువడింది తాపీ ధర్మారావుగారి సంపాదకత్వంలో 1936లో 'జనవాణి' అవతరించింది ఇది వ్యవహారకంలో నడిచింది సులభంగా అందికి అర్థమయ్యే విధంగా తెలుగులో పత్రికా రచన తాపీవారితోనే ప్రారంభమైంది వీరు 'కాగడా' అనే మరో పత్రికను కూడా వెలువరించారు 1938లో రామనాథ గోయంకాగారు 'ఆంధ్రప్రభ' అనే దినపత్రికను స్థాపించారు ఈ పత్రిక మొదటి సంపాదకులు భాషా సుబ్బారావుగారు రెండో సంపాదకులు న్యాపతి నారాయణమూర్తిగారు మూడో సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావుగారు

1941లో నెల్లూరు నుంచి ఎం ఎస్ మూర్తిగారు 'ఆంధ్రప్రజ' అనేవారపత్రికను నడిపారు ఈ సంవత్సరంలో 'వాణి' అనే పక్షపత్రికను మద్రాసు నుంచి ముద్దా

విశ్వనాథంగారు ఆరంభించారు 1942లో సికింద్రాబాదు నుంచి బిల్లా సుబ్బారావుగారు 'తరణి' అనే మాసపత్రికను, ఇదే సంవత్సరంలో దక్షిణాఫ్రికా ఆంధ్రులు 'దక్షిణాఫ్రికా ఆంధ్రపత్రిక' అనే పత్రికను ప్రారంభించారు ఇది ఆంగ్లాంధ్రభాషల్లో ప్రచురితమైంది

1942 జూన్ 17వ తేదిన బెజవాడ నుంచి 'ప్రజాశక్తి' వారపత్రికగా అవతరించింది తర్వాత ఇది 1945 డిసెంబర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ ఎం) అధికార దినపత్రికగా మారింది 1944లో హైదరాబాద్ నుంచి అడివిబాపిరాజుగారి సంపాదకత్వంలో 'మీజాన్' అనే అరబ్బీ పేరుతో తెలుగుదినపత్రిక వెలువడింది 1945లో హైదరాబాదు నుంచి బి రామానుజాచార్యుల సంపాదకత్వంలో 'తెలంగాణా' అనే దినపత్రిక వెలువడింది ఈ సంవత్సరంలోనే రాఘవరావుగారు ప్రత్యేకంగా పిల్లల కోసం 'బాల' అనే పత్రికను ప్రారంభించారు

1946లో 'చందమామ' పత్రిక అనేక భాషల్లో వెలువడింది ఈ సంవత్సరంలోనే బోడపాటి శివరామకవిగారు రాజమండ్రి నుంచి 'ప్రజాపత్రిక' అనేవారపత్రికను స్థాపించారు ఇదేసంవత్సరంలో బెజవాడనుంచి ఆంధ్రఅభ్యుదయ రచయితల సంఘంవారు 'అభ్యుదయ' అనే మాసపత్రికను అరంభించారు 1947లో బెజవాడ నుంచి అంజయ్యగారి సంపాదకత్వంలో 'మాతృభూమి' అనే వారపత్రిక వెలువడింది ఇదే సంవత్సరంలో నారపరెడ్డిరామిరెడ్డిగారు నెల్లూరు నుంచి 'అరుణరేఖ' అనే మాసపత్రికను ప్రారంభించారు ఈ సంవత్సంరలోనే దేవులపల్లి రామానుజరావుగారి సంపాదకత్వంలో వరంగల్ నుంచి 'శోభ' అనే సాహిత్య మాసపత్రిక వెలువడింది

1952 జూన్ 22వ తేదీన 'విశాలాంధ్ర' భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ) అధికార దినపత్రికగా ప్రారంభమైంది 1960లో విజయవాడ నుంచి నార్ల వారి సంపాదకత్వంలో 'ఆంధ్రజ్యోతి' అవతరించింది ఇదే సంవత్సరంలో హైదరాబాదు నుంచి 'ఆంధ్రభూమి' వెలువడింది

1974 ఆగస్టు 10వ తేదీన కనీవినీ ఎరుగనీ కొత్త పంథాలో విప్లవాత్మకమైన రీతులో రామోజీరావు గారి ఆధ్వర్యంలో విశాఖపట్నం నుంచి ఈనాడు అనే దినపత్రిక అవతరించింది అప్పటివరకు ప్రతిపత్రిక పేరు ముందు 'ఆంధ్ర' అనే

శబ్దం చోటు చేసుకోవడం పరిపాటి రామోజీరావుగారు తన పత్రికకు 'ఈనాడు' అని పేరుపెట్టడం తోనే పత్రికారంగంలో నవ్యతను సాధించారు ఈ పత్రిక యావత్ తెలుగు పత్రికా ప్రపంచానికే కనువిప్పు కలిగించిందనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు తనముందు వచ్చిన ఏ పత్రికను అనుకరించక, తనదైన ప్రత్యేకమైన శైలితో, అందమైన ఆకర్షణీయమైన శీర్షికలతో వార్తల రచనలతోసామాజిక దృక్పంథంతో, సమాచార విశ్లేషణతో కొత్త పదప్రయోగాలతో కొత్త పోకడలతో ప్రజల ముందుకు వచ్చింది తెలుగుదేశం ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించిన ఏకైక దినపత్రిక 'ఈనాడు' తర్వాత అంచెలంచెలుగా హైదరాబాదు, విజయవాడ, తిరుపతి అనంతపూర్, కరీంనగర్, రాజమండ్రి నుంచి ఈ పత్రిక ప్రచురించ బడుతుంది

'ఈనాడు'పత్రిక దినదిన ప్రవర్ధమాన మవుతూ నేడు మంచిరంగుల్లో క్రొంగొత్త మార్పులతో వచ్చింది ఇది ఎంతో సంతోషదాయకమైన విషయం 'ఈనాడు' పత్రికకు ముందు పుట్టిన పత్రికలపై 'ఈనాడు' ప్రభావం వున్నదంటే ఈ పత్రికప్రాముఖ్యం వేరే చెప్పనక్కరలేదు ఉదాహరణకు జిల్లాల వారీగా వార్తలుండే పేజీలను 'ఈనాడు' ప్రచురించడం ప్రారంభించింది ఈ నూతన పద్ధతిని 'ఆంధ్రజ్యోతి', 'ఆంధ్రప్రభ', 'ఆంధ్రభూమి' అనుసరించాయి ప్రస్తుతం జిల్లాల వార్తల కోసం ప్రత్యేకంగా ప్రతిరోజూ అనుబంధం వస్తుంది ఇది తెలుగు పత్రికా రంగంలోనే చెప్పుకోదగ్గ పెద్ద మార్పు

ఒకపార్టీని భ్రష్టు పట్టించి మరో పార్టీని అందలమెక్కించిన ఘనత 'ఈనాడు'కు దక్కుతుంది 1983 జనవరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి బహిరంగంగా మద్దత్తు ఇచ్చి ప్రజాభిప్రాయాన్ని ఆ పార్టీకి అనుకూలంగా మరల్చడంలో 'ఈనాడు' పత్రిక ప్రముఖ పాత్ర వహించింది తెలుగుపత్రికా రంగంలో ఇదొక చారిత్రాత్మకమైన ఘట్టం 1984 ఆగస్టులో కేంద్ర కుయుక్తుల మూలంగా తెలుగునాడు ముఖ్యమంత్రిని కేవలం నెల రోజుల వ్యవధిలో మరల పదవి చేపట్టడంలో 'ఈనాడు' పాత్ర వర్ణించనలవికానిది తెలుగుపత్రికా ప్రపంచంలో 'ఈనాడు' చరిత్ర సువర్ణాక్షరాలతో లిఖించదగింది.

తెలుగు పత్రికా రంగ చరిత్రలో కొత్త రికార్డు సృష్టించింది ' ఉదయం' పత్రిక. ఇది 1984 డిసెంబరులో దాసరినారాయణ రావుగారి సారథ్యంలో

స్థాపించబడింది. కేవలం ఐదువేల ప్రతులతో ప్రారంభమైంది 'ఈనాడు' పత్రిక ప్రారంభంలోనే రెండు లక్షల ప్రతులు అమ్మడానికి సిద్ధమైంది 'ఉదయం' సున్నితమైన పరిశోధనాత్మక వ్యాసాల్ని ప్రచురించడంలో 'ఉదయం' అగ్రశ్రేణిలో నిలిచిందది శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వలన ముంపుకు గురైన ప్రాంతాల్లోని వారికి నష్టపరిహారం నిర్ధారించడంలో కోర్టులో జరిగిన అవకతవకల్ని నిర్మొగమాటంగా బయటపెట్టింది 'ఉదయం' ఈకారణంగా కరీంనగర్ జిల్లా సెషన్స్ జడ్జి ఐజాక్ జాన్‌గారు ఉద్యోగం నుంచి బర్తరఫ్ అయ్యారు తిరుమల తిరుపతి దేవస్థానంలో పాలనా వ్యవహారాల మీద, అక్కడ జరిగే అక్రమాల కుంభకోణం ప్రజలకు తెలియజేసింది 'ఉదయం'.

నేడు తెలుగు దినపత్రికలు 'ఆదివారం అనుబంధం' పేజీలకు ఎక్కువ ప్రాముఖ్యం యిస్తున్నాయి దీన్ని ఒక వారపత్రిక రూపంలో నూతన పద్ధతిలో మార్పుచేశారు అంతేకాక రంగరంగుల చిత్రాలతో సర్వాంగసుందరంగా అనుబంధాన్ని అందంగా ఆకర్షణీయంగా తీసుకొస్తున్నారు ఇది మన పత్రికా రంగంలో వచ్చిన కొత్త మార్పు ఇందులో సామాజిక, ఆర్థిక, రాజకీయ, చారిత్రక, సాహిత్య, విద్య, కళ మొదలగు వ్యాసాలతోపాటు సంచలనాత్మకమైన పరిశోధనా వ్యాసాలు కూడా చోటుచేసుకుంటున్నాయి

ఏ ఒక్క మతానికో, వర్గానికో, కులానికో, వ్యక్తికో, పార్టీకో, పరిమితం చేసుకొని దానికి సపోర్టు చేయడం మంచి జర్నలిజం అనిపించుకోదు అందుకే జాషువాగారు నిష్పక్షపాతంగా సంపాదకులు వ్యవహరించాలని చెప్పతూ--

'తలపోయంగులతత్వదృష్టిగల వార్తా
పత్రికల్ వ్రాయువ్రా
తలచేదేశ సత్యమున మరిగితీర్థం
బాడుపోరాటముల్
విలపించున్ గళలైక మత్యమునకున్
విచ్ఛిత్తి ప్రాప్తించుని
ష్కలుష స్వాంతులకున్నమస్కృతులు
మా సంపాదకశ్రేణికిన్'' [5]

అని అన్నారు.

ప్రతీపత్రికకు ఒక విధానం వుంటుంది అదికాదనం కాని ఆ విధానం ప్రజాస్వామ్య విలువల్ని దెబ్బతీసేదిగా వుండ కూడదు ముఖ్యంగా ప్రజల్నితప్పుదారిలో నడిపించకూడదు మన దురదృష్టమేమంటే నేడు తెలుగు పత్రికల్లో కొన్ని తన స్వప్రయోజనాల కోసం ప్రజాస్వామ్య విలువల్ని ప్రక్కనపెట్టి, ప్రజల్ని పట్టించుకొనక ఒక కులానికో, ఒక వ్యక్తికో, ఒక పార్టీకో, బహిరంగంగా మద్ధత్తు ఇవ్వడం చాలా శోచనీయమైన విషయం అందుకే ప్రఖ్యాత పత్రికారచయిత, సంపాదకులు నార్లవారు జర్నలిస్టులు నీతినిజాయితీగా వుండాలి, ఎప్పుడూ ఎలాంటి పరిస్థితుల్లో కూడా నిజాన్ని వక్రీకరించేందుకు ప్రయత్నించరాదని తన 'నవయుగాలబాట'లో హెచ్చరిస్తారు

"నిజముకప్పి పుచ్చి, నీతిని విడనాడి
స్వామిసేవ చేయు జర్నలిస్టు
తార్చువానికంటె తక్కువవాడురా!"
"పత్రికా రచనను పడుపువృత్తిగమార్చు
వెధవకంటె పచ్చి వేశ్యమేలు
తనువునమ్ము వేశ్య, మనసునుకాదురా!"

## ఆధార గ్రంథాలు, వ్యాసాలు

జర్నలిజం చరిత్ర - వ్యవస్థ - రాసోలు ఆనంద భాస్కర్
తెలుగు జర్నలిజం అవతరణ - వికాసం - డా॥ వి లక్ష్మణరెడ్డి
తెలుగు పత్రికల సాహిత్యసేవ - తిరుమల రామచంద్ర
తెలుగు పత్రికలలో క్రొత్త ప్రయోగాలు - పరిణామాలు - తెలుగు విశ్వవిద్యాలయం
దిన, వార, పక్ష, మాస పత్రికల్లో వచ్చిన వ్యాసాలు, సమీక్షలు

5. ఖండకావ్యము 5 వసంపుటి గుఱ్ఱము జాషువా పు, 46

# ఉత్తమ వ్యాసస్రష్ట - బాపిరాజు

అంగ్ల సాహిత్య ప్రభావం వల్ల ఆధునికాంధ్ర సాహితీలోకంలో అనేక నూతన ప్రక్రియలు వెలిశాయి తెలుగు సారస్వతంలో వచన సాహిత్యంపై ఈ ప్రభావం బాగా కనిపిస్తుంది వచన వాఙ్మయ ప్రక్రియల్లో వ్యాసం ప్రధాన మైంది ఇది ఇతర సాహిత్యాల్లో లాగా తెలుగు సాహిత్యంలోను దిన దిన ప్రవర్థ మానమై మూడు పువ్వులు ఆరు కాయలుగా రూపురేఖలు దిద్దుకొని, సంపూర్ణత్వాన్ని సంతరించుకొని సుస్థిరమైన స్థానం సంపాదించుకుంది

విశ్వ సాహిత్యంలో వ్యాసానికి మూల పురుషుడు ఫ్రెంచి రచయిత మండేన్ బేకన్, లేంబ్ థామస్ డెక్కర్, స్మిత్, స్టీవెన్‌సన్, సర్ ఆర్థర్ హూర్సేన్, చార్లెస్ కింగ్స్‌లీ, జాన్‌రస్కిన్, మాథ్యూ ఆర్నాల్డ్, వాల్టర్ పీటర్, వాల్టర్ బాగ్ హాట్, రిచర్డ్ జఫెరీస్ మున్నగు వారు వ్యాసరచనల్లో ప్రముఖులు ఆంధ్ర సాహిత్యంలో ఉత్తమ వ్యాసాలు వ్రాసిన వ్యాసకర్త లనేకులున్నారు వ్యాస ప్రక్రియ తెలుగులో ఎక్కువగానే సృష్టించబడింది స్వామినేన, పరవస్తు, జియ్యరుసూరి, కందుకూరి, గురజాడ, గిడుగు, పానుగంటి మొక్కపాటి, ముట్నూరి, చిలుకూరి, కొమఱ్ఱాజు, మల్లపల్లి, నేలటూరి, సురవరం, కట్టమంచి, రాళ్ళపల్లి, పింగళి, ఖండవల్లి, చెళ్ళపిళ్ళ, భమిడిపాటి, తాపీ, చలం, శ్రీశ్రీ, నార్ల, తిరుమల, సంజీవదేవ్, కాటూరి, బుచ్చిబాబు, కొడవటిగంటి మున్నగు వారు అనేక వ్యాసాలు వ్రాసి, తెలుగు వ్యాస ప్రక్రియకు నూతన శోభను చేకూర్చడమే గాక వైవిధ్యాన్ని వైచిత్ర్యాన్ని వైశిష్ట్యాన్ని సంపాదించి పెట్టారు

తెలుగు సాహిత్యంలో వ్యాస ప్రక్రియ మొదట్లో ఆపేరుతో ప్రచారంలో లేదు ప్రథమాంధ్ర వ్యాసకర్త ముద్దునరసింహనాయుడు గారు 'ప్రమేయం' అనీ, పరవస్తు వేంకట రంగాచార్యులుగారు 'సంగ్రహం' అనీ నోరివారు 'వచన కావ్యం'

అనీ, వీరేశలింగం గారు 'ఉపన్యాసం' అనీ తమ తమ వ్యాసాలకు పేర్లు పెట్టారు గురజాడవారి కాలం నాటికి యిది 'వ్యాసం' గా వ్యాప్తిలోకి వచ్చింది

'నవల, కథ వ్యాసం మొదలైన నూతన సాహిత్య ప్రక్రియ స్రష్టగా ఆంధ్ర సాహితీ లోకంలో అడివి బాపిరాజుగారు సుప్రసిద్ధులు వీరు ఆంధ్ర ఆంగ్ల భాషల్లో దాదాపు డెబ్భై వ్యాసాలు వ్రాసి ఉత్తమ వ్యాసకర్తగా పేరు పొందారు ఇందులో కొన్ని వ్యాసాలు పత్రికల్లో ప్రచురించబడ్డాయి మరి కొన్ని అముద్రితంగా ఉండిపోయాయి కొన్ని అసమగ్రంగా వున్నాయి ఇవేగాక వీరి స్నేహితుల దగ్గర, బంధువుల దగ్గర అనేక వ్యాసాలున్నట్లు గూడూరి నమశ్శివాయగారు నాతో చెప్పారు వీరి అనేక అముద్రిత అసంపూర్ణ వ్యాసాల్ని బాపిరాజుగారి కుమార్తె శ్రీమతి 'రాధావసంత' గారి వద్ద నుంచి సేకరించి పరిశీలించాను

బాపిరాజుగారు తమ ఉత్తమ వ్యాసాల్ని భారతి, కృష్ణాపత్రిక, జయంతి, జాగృతి, గృహలక్ష్మి, మీజాన్, ఆంధ్రపత్రిక, ప్రజామిత్ర, చేనేత, తెలుగుదేశం, మధు, కిన్నెర, అజంతా, చుక్కాని, పుష్పమాల మున్నగు పత్రికల్లో ప్రచురించి వ్యాసప్రక్రియకే వన్నెతెచ్చిపెట్టారు

విషయ వైవిధ్యాన్ని బట్టి పరిశీలిస్తే వీరి వ్యాసాల్ని స్థూలంగా పది విధాలుగా వర్గీకరించ వచ్చు

1 కళా వ్యాసాలు
2. కళా క్షేత్ర వ్యాసాలు
3 చరిత్ర -సంస్కృతి వ్యాసాలు
4 జీవిత చరిత్ర వ్యాసాలు
5 సాహిత్య వ్యాసాలు
6 విమర్శ వ్యాసాలు
7 స్త్రీ వ్యాసాలు
8 సాంఘిక వ్యాసాలు
9. పత్రికా వ్యాసాలు
10. ఆంగ్ల వ్యాసాలు

# 1. కళా వ్యాసాలు

కళా తపస్వి బాపిరాజు గారు కళకు సంబంధించి ఇరవై రెండు వ్యాసాలు వ్రాశారు వీరు సృష్టించిన వ్యాస వాఙ్మయంలో ఎక్కువ భాగం కళా వ్యాసాలున్నాయి

సంపూర్ణమయిన ఆనంద ప్రయోజనార్థము సృష్టించుకొన్న కళయే లలితకళ, 'అవిచ్ఛన్నమైన రసానందావధియే ఆశయం గా కలిగినది కళ', 'భారతీయ కళలన్నీ ధర్మార్థకామమోక్షార్థములు', 'స్వతంత్ర భారతంలో లలిత కళాభివృద్ధి (అముద్రితం), కళలు- ప్రకృత్యమనుకరణములు', 'కళా కారుని సందేశం', 'శిల్పసుందరి', 'రియలిజం', మొదలగు వ్యాసాల్లో సృష్టికీ కళకు సంబంధం ఏమిటి ? కళల స్వరూప స్వభావాలు ఏమిటి ? భారత దేశంలోని కళల విశిష్టత ఏమిటి ? కళల ప్రయోజనాలు ఏవి ? అనే విషయాల్ని గూర్చి స్పష్టంగా వివరించారు

కళా వ్యాసాల్లో లలిత కళలు బాగా చోటు చేసుకున్నాయి. చిత్రలేఖనం, శిల్పం, నాట్యం, నాటకం, సంగీతం, తోలు బొమ్మలాట, మొదలగు వాటికి సంబంధించిన వ్యాసాలున్నాయి తెలుగులో కళా వ్యాసాలు ఎక్కువగా వ్రాసిన ఘనత కళామూర్తి బాపిరాజు గారికే దక్కుతుంది

### అ. చిత్రకళ :

చిత్రకళకు సంబంధించి మూడు వ్యాసాలున్నాయి 1 చిత్రకళ 2 ఆంధ్ర చిత్ర లేఖనము 3 ఆంధ్రుల చిత్రకళాభ్యుదయము ఈ వ్యాసాల్లో ఆంధ్రుల చిత్రకళా ప్రావీణ్యాన్ని, భారతీయ చిత్రలేఖనా వైశిష్ట్యాన్ని వివరించారు

### ఆ శిల్పకళ

వీరు మూడు శిల్ప కళా వ్యాసాలు వ్రాశారు 1 ఆంధ్ర శిల్పం 2 ఆంధ్ర ఇక్ష్వాకులు - శిల్పాలు, 3 లలిత కళలు - భారతీయ శిల్పం ఈ వ్యాసాల్లో ఆంధ్ర ఇక్ష్వాకుల శిల్పకళా సౌందర్యాన్ని భారతీయుల శిల్పకళా వైభవాన్ని చాటి చెప్పారు

### ఇ శిల్పం - చిత్రలేఖనం

వీరి పెద్ద వ్యాసాల్లో 'శిల్పం - చిత్రలేఖనం' ఒకటి ఇందులో శాతవాహన

శిల్పం, ఇక్ష్వాకాది ఆంధ్రుల శిల్పం, పల్లవ శిల్పం, కళింగాంధ్రుల శిల్పం, ఆంధ్ర చాళుక్య శిల్పం, రెండవ కళింగాంధ్రుల శిల్పం, ఆంధ్ర వలస రాజ్యాల శిల్పం, కాకతీయ శిల్పం, రాయల నాటి శిల్పం, నాయకరాజుల శిల్ప కళారమణీయతను వివరించారు అంతే కాక శాతవాహన చిత్రలేఖనం, పల్లవ చిత్రలేఖనం, ఎల్లోరా చిత్రలేఖనం, శాతవాహన రాయల యుగ చిత్రలేఖనాన్ని వివరంగా విశదపర్చారు

**ఈ. నాట్యకళ .**

నాట్య కళకు సంబంధించి రెండు వ్యాసాలున్నాయి 1 నాట్యకళ 2 భరత నాట్యము ఈ రెండు వ్యాసాల్లో నాట్యకళ స్వరూప స్వభావాల్ని గూర్చి విశిష్టతను గూర్చి విపులీకరించారు

**ఉ. నాటకం :**

నాటకానికి సంబంధించి 'నాటకాలు - కళ' అనే వ్యాసం ఒకటి వ్రాశారు పామరులు సైతం రసాస్వాదనచేయడానికి నాటకం మిక్కిలి అనుకూలంగా వుంటుందని అందుకే దీన్ని ఉత్తమ కళగా గుర్తించాలని చెప్పారు

**ఊ. సంగీతం :**

'వీణాబాల' సంగీతానికి సంబంధించిన వ్యాసం ఇది ముద్రణ కాలేదు

**ఋ. తోలు బొమ్మలాట .**

వీరు వ్రాసిన వ్యాసాల్లో 'తోలుబొమ్మలాట' ఒకటి ఇందులో తోలు బొమ్మలాట అంటే ఏమిటి ? ఏ ప్రాంతాల్లో తోలుబొమ్మలాట ప్రచారంలో వుంది? వేదికపై తోలుబొమ్మలాట ఎలా ప్రదర్శిస్తారు ? అనే విషయాల్ని గూర్చి కళ్ళకు గట్టినట్లు ఈ వ్యాసంలో వివరించారు

## 2. కళా క్షేత్ర వ్యాసాలు

బాపిరాజుగారు కళాక్షేత్రాలకు సంబంధించి ఎనిమిది వ్యాసాలు వ్రాశారు 1 అజంతా 2. కళాక్షేత్రాలు - ఆంధ్ర అజంతా కళా మందిరాలు 3 హైదరాబాదు రాష్ట్రంలో కళాక్షేత్రాలు - ఎల్లోరా 4 చిత్ర శిల్ప సంపదలతో తులతూగు ఎల్లోరా అజంతా గుహలు 5 హైదరాబాదు రాష్ట్రంలో కళాక్షేత్రాలు - కాకతీయుల కళ 6 కాకతీయ శిల్పం 7. సింహళములో చిత్రలేఖనము 8 తీర్థయాత్ర.

కళానిధి బాపిరాజు గారు అజంతా క్షేత్ర కళా వైభవాన్ని పన్నెండు సార్లు తనివి తీర చూచి దాని విశిష్టతను కొనియాడారు ప్రతీ మనిషి అజంతా క్షేత్రాన్ని కనీసం ఒక సారైనా దర్శించి జీవితాన్ని చరితార్థం చేసుకోమన్నారు ఈ కళా క్షేత్రాలు దర్శిస్తే ఆంధ్రుల వైభవం ఏమిటో, కళానిక్షేపాలు ఎలాంటివో, తెలుసుకోవచ్చునన్నారు అజంతా చిత్రలేఖన మహోత్కృష్ట స్థితి అవగతం కాగానే భారత శిల్పమహోన్నత స్థితి లోకానికి అవగత మవుతుందని చెప్పారు

'కళా క్షేత్రాలు ఆంధ్ర అజంతా కళా మందిరాలు ' హైదరాబాదు రాష్ట్రంలో కళా క్షేత్రాలు - ఎల్లోరా, 'చిత్రశిల్ప సంపదలతో తలతూగు ఎల్లోరా అజంతా గుహలు' వ్యాసాల్లో అజంతా ఎల్లోరా క్షేత్రాల్ని వర్ణించారు 'హైదరాబాదు రాష్ట్రంలో కళాక్షేత్రాలు, కాకతీయులకళ', 'కాకతీయశిల్పం' వ్యాసాల్లో కాకతీయుల కళా క్షేత్రాల వైశిష్ట్యాన్ని శిల్ప సౌందర్యాన్ని మన ముందు వుంచారు సింహళం లోని చిత్రకళా క్షేత్రవైభవాన్ని 'సింహళంలో చిత్రలేఖనము' అనే వ్యాసంలో వివరించారు

## 3. చరిత్ర - సంస్కృతి వ్యాసాలు

చరిత్ర - సంస్కృతి కి సంబంధించి ఐదు వ్యాసాలున్నాయి 1 ఆంధ్రత్వవిశిష్టత (అముద్రితం), 2 గోదావరి (అముద్రితం), 3 రాదారిబండ్లు 4 ఆంధ్ర సంస్కృతి 5 సింహళములో భారతీయులు

'ఆంధ్రత్వ విశిష్టత' వ్యాసంలో ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి ఔన్నత్యాన్ని గూర్చి వేనోళ్ళ కొనియాడారు అంతేకాక భారతీయుల విశిష్టతను, గొప్పతనాన్ని పొగిడారు "ప్రతీ జాతికీ ఒక విశిష్టత, ఒక ప్రత్యేకత ఉంటుంది ప్రపంచ నాగరికత ఒక మహా చిత్రలేఖనం అయితే ప్రతీ జాతి నాగరికతా ఒక ప్రత్యేక వరమవుతుంది ఎరుపురంగుకూ నీలానికి ఎంత తేడా ఉందో అంత తేడా ఉంది ఈ రెండింటికి ఇలాంటి తేడా భారతీయ సంస్కృతికీ, పాశ్చాత్య సంస్కృతికి ఉంది, అసలు భారతీయ వేదాంతములో రాజనీతి, ఆర్థిక విధానము, విద్యావిధానము, కళా సంపద మొదలగునవి చోటు చేసుకొని ఒక మహోన్నత ప్రజ్ఞాయుత, కాంతి పూరిత ప్రత్యేకతను పొంది ఉంది" ప్రపంచ సంస్కృతిలో భారతీయ సంస్కృతికి

ఒక ప్రత్యేకత వున్నట్లే భారతీయ సంస్కృతిలో ఆంధ్ర సంస్కృతి ఉత్కృష్టమైన విశిష్టతను కలిగి వుందని చెప్పారు

'గోదావరి' వ్యాసంలో గోదావరీనది గొప్పతనాన్ని, దాని పుట్టుపూర్వోత్తరాల్ని వివరించారు గోదావరినదిని "కాంతిమయీ ! ఆనందరూపిణీ ! కరుణామయీ! దాంతిరూపిణీ ! శాంత చరిత్రా ! నిత్య ప్రవాహినీ !" అని వేనోళ్ళ పొగిడారు ఈ నది విశిష్టతను తెలుపుతూ ఈ వ్యాసంలో ఒక గేయం కూడా వ్రాశారు.

"నీకు కోటి కోటి జయజయ ధ్వానాలు
నీకు సమాలింగిత జల తీర శరీర కోటులు
మాన్య ఆంధ్ర నదీ!
మాన్యత్రయీ పాళీ!
మాన్య వేద వేదాంగ మూర్తీ!
నీజలాలపై మా, నావలు తేలే
సర్వ కాలాలు!"

అని కీర్తించారు

'రాదారిబండ్లు', 'ఆంధ్ర సంస్కృతి' 'సింహళ ములో భారతీయులు', వ్యాసాల్లో ఆంధ్ర, భారతీయుల చరిత్ర సంస్కృతికి సంబంధించిన అనేక విషయాలు చోటు చేసుకున్నాయి.

## 4. జీవిత చరిత్ర వ్యాసాలు

మహాపురుషుల జీవిత చరిత్రకు సంబంధించి ఆరు వ్యాసాలున్నాయి 1 మహాపురుషుడు 2. దామెర్ల రామారావు 3 అస్వాల్డు కూర్లే గురువు 4. ఏకలవ్యుడు సహదేవుడైనాడు 5 మాచుట్టు వెన్నెల సర్గీయ గూడూరి వియన్నగారు 6 ఆంధ్ర జాతి పిత కొండా వెంకటప్పయ్య పంతులు

'మహాపురుషుడు' వ్యాసంలో ముట్నూరి కృష్ణారావుగారి గొప్పతనాన్ని వారు నడిపిన కృష్ణాపత్రిక విశిష్టతను చాటిచెప్పారు వీరు ముట్నూరి వారితో గడిపిన మధురాను భూతుల్ని ఇందులో పూసగుచ్చినట్లు తెలిపారు.

'దామెర్ల రామారావు' వ్యాసంలో దామెర్ల వారి జీవితాన్ని అతని చిత్రకళా

ప్రావీణ్యాన్ని తేటతెల్లం చేశారు రామారావు గారిచిత్రాల్లోని గుణాలేకాక దోషాల్ని కూడ నిర్మొగమాటంగా చెప్పడం జరిగింది "రామారావుగారి చిత్రాలేమీ భావగంభీరత పొందలేదు బాహ్యరూపురేఖా విన్యాసాలే కాని, ఒక్క భావము, ఒక్క తీక్షణత, ఒక్క ఆవేగము, ఆయన బొమ్మలలో వ్యక్తీకరింప బడలేదు "

'ఆస్వాల్డు కూర్డ్లే గురువు' వ్యాసం ద్వారా కూర్డ్లే జీవితంతోపాటు బాపిరాజు గారి జీవిత రేఖల్ని కూడా మనం తెలుసుకోవచ్చు 'ఏకలవ్యుడు సహదేవుడైనాడు' వ్యాసంలో తిరుపతి వేంకట కవులకు బాపిరాజుగారు ఎలా అంతేవాసి అయ్యారో చెప్పారు ఈ విధంగా వ్యాసకర్త జీవితం వ్యాసగతంగా వుంటుంది

## 5. సాహిత్య వ్యాసాలు

వీరు నాలుగు సాహిత్య వ్యాసాలు వ్రాశారు. 1 ఆధునాతన రచన నవల 2 కథానిక 3 గేయ వాఙ్మయము 4 నా కావ్య సందేశము

ఆధునిక తెలుగు సాహిత్యంలో బహుళ ప్రచారంలో వున్న నవల, కథానిక ప్రక్రియల్ని గూర్చి వేరు వేరుగా రెండు వ్యాసాలు వ్రాశారు ఈ రెండు వ్యాసాల్లో ఆయా ప్రక్రియల స్వరూప స్వభావాల్ని వివరించారు 'గేయ వాఙ్మయము' వ్యాసంలో గేయ కవిత్వ అవసరాన్ని, ఆవశ్యకతను తెలియచేస్తూ సామాన్య పాఠకుల అవగాహనకు అందు బాటులోవుండే ప్రక్రియ గేయకవిత్వం అని చెప్పారు అంచేతనే కాబోలు వీరు కేవలం గేయకవిత్వాన్ని సృష్టించారు

## 6. విమర్శ వ్యాసాలు

విభిన్న వ్యాసాలు వ్రాసిన వీరు సాహిత్య విమర్శ వ్యాసాలు కూడా రెండు వ్రాశారు 1 విశ్వనాథ సత్యనారాయణ - కవిత్వము, 2 జానపదుల పదాలు

'విశ్వనాథ సత్యనారాయణ-కవిత్వము' అనే వ్యాసంలో విశ్వనాథవారి కవితాతత్వాన్ని, స్వరూపాన్ని వికాసాన్ని తేట తెల్ల పరిచారు

జానపదుల గొప్పతనాన్ని వారి జీవితాన్ని అద్దం పట్టి చూపారు 'జానపదుల పదాలు' వ్యాసంలో ఇందులో జానపదగేయాలు ఎక్కువగా చోటు చేసుకున్నాయి ఈ వ్యాసంలో నాగరికుల కవిత్వానికి పునాది జానపదుల కవిత్వమని నొక్కి

వక్కాణించారు. అసలు వేదంలో వున్న కవిత్వం పాతికో వంతు జానపద కవిత్వ మవుతుందని బాపిరాజు గారు తెలియ జేశారు

జానపద వాఙ్మయాన్ని ఎన్ని రకాలుగా విభజించవొచ్చు, ఏఏ సమయాల్లో ఏఏ పాటలు జానపదులు పాడుతారో చెప్పారు "ఈ జానపదులు పనిచేసేటప్పుడు పాటలు పాడుతారు ముక్తికోసం పాటలు పాడుతారు సంసారం కులాసాగా జరిగిపోతూ వుంటే పాటలు పాడుతారు శుభకార్యాలకు పాటలు పాడుతారు ఆనందాన్ని పాటల రూపంగా ప్రవహింపజేస్తారు ముష్టికోసం పాటలు పాడుతారు భక్తికోసం పాటలు పాడుతారు " ఒక్క మాటలో చెప్పాలంటే జానపదుల జీవితమే పాటలమయం నిరాడంబరమైన నడవడిలో కళ్ళలో నృత్యం చేసే జానపదుల జీవితం భగవంతుణ్ణి సాక్షాత్కరింప జేస్తుందనడంలో సందేహం లేదని తన అభిప్రాయాన్ని వీరు ఈ వ్యాసంలో చెప్పారు

## 7. స్త్రీ వ్యాసాలు

వీరు 'తిలకము' వ్యాసం ఒకటి వ్రాశారు ఇది ముద్రణ కాలేదు. ఈ వ్యాసం తెలుగుదనానికి ప్రతిబింబం ఇందులో తెలుగు వారి కట్టు, బొట్టు, కాటుకల గూర్చి వివరించారు స్త్రీ అలంకరణకు సంబంధించిన దీ వ్యాసం

తిలకము ఎలా తయారు చేయాలి ? తిలకము లోని రకాలు ఎన్ని ? ఏ మొఖానికి ఏ తిలకము ఏవిధంగా దిద్దుకుంటే బాగుంటుందో ఇందులో తెలియజేశారు. "వికసించిన పద్మము, ద్విముఖహంసి, తామర మొగ్గ ఇవి ఈ రోజుల్లో అంగనలకు అందమైన తిలకరకాలుగా పనికి వస్తాయి మధ్య పెద్ద చుక్క, చుట్టూ చిన్న చుక్కలూ, కిరణాలతో సూర్య బింబమూ, నక్షత్రమూ, ధర్మ చక్రమూ తిలక రచన చేసుకుంటే మోము సౌందర్య భాసమానమౌతుంది పొడరు రంగులు, పసిమిగులాబీ తెలుపు తెప్పించి 'అకేషియా చిగురు చిక్కగా కలిపి ఆ జిగురులో ఈ రంగులు కలిపి తిలక రచన సర్వ వర్ణపూర్ణముగా చిత్రించుకుంటే ఆ బాలిక మోము ప్రఫుల్ల చంద్రికా బింబమై శోభిస్తుంది "

ఇందులో కాటుక ఎల్లాదిద్దు కోవాలో చెప్పారు. విశాలమైన నేత్రాలు కలిగిన వారు సన్నగా చిన్న కళ్ళు కలిగిన వారు వెడల్పుగా కాటుక దిద్దుకుంటే బాగుంటుందని తెలియజేశారు.

ఏ ఛాయ గల మనిషికి ఏరంగు చీర ఏరంగు రవిక ధరిస్తే బాగుంటుందో విపులంగా వ్రాయడం జరిగింది. "కెంపు రంగు చీరకు వంగ పండు చాయ రవిక చాలా చక్కని శ్రుతి. అలాగే ముదురు ఆకుపచ్చరంగు చీరకు గులాబీ రంగు రవిక ఎంతో అందము పొడుగాటి అమ్మాయికి ఎక్కువగా వెడల్పు కలిగిన అంచు చీర వుండాలి. నీలపు రంగు కెంపు రంగు చీర ధరిస్తే ముత్యాల హారాలూ, ముత్యాల దుద్దులూ చాలా అందంగా ఉంటాయి పచ్చని పసిమి మనుష్యులకు కెంపులు దుద్దులు చాలా అందం " చామనచాయి వాళ్ళకు ముత్యాల దుద్దులు అందం. "

గాజులకు, జెడలో పువ్వులకు కూడా వీరు మేచింగ్ చెప్పారు "గాజుల రంగులకూ జెడలో పువ్వులకూ ఒక చక్కని శృతి రంగు రంగుల గాజులు ధరిస్తే జెడలో కదంబమాలధరించాలి. ఎర్రగాజులు ధరించినప్పుడు కనకాంబరాలు తలలో అలంకరించు కోవడం చాలా అందం "

కాలాన్ని బట్టి కూడా రంగులూ, అంచులూ, అలంకారాలూ, పువ్వులూ మార్చవలసి వుంటుందని చెప్పారు ఈ వ్యాసంలో. "పగలు గులాబీ రంగు పౌడరు బాగుంటుంది రాత్రిళ్ళు పసిమీ ఎరుపుల ఫేస్ పౌడరు బాగుంటుంది. పగలు నీలి, ఆకుపచ్చ రంగుల చీరలు బాగుంటాయి. రాత్రిళ్ళు తెలుపూ, కనకాంబర గులాబీ చీరలు బాగుంటాయి ".

## 8. సాంఘిక వ్యాసాలు

కళా సాహిత్యాది వ్యాసాలేగాక 'పాతశెమ్మాలకు కొత్త శెమ్మాలు', 'వహో', 'ఆకాశపథం' (అముద్రితం) మొదలగు సాంఘిక వ్యాసాలు కూడా వీరు వ్రాశారు.

## 9. పత్రికావ్యాసాలు

'మీజాన్' పత్రికకు సంపాదకుడుగా వున్న రోజుల్లో బాపిరాజు గారు అనేక పత్రికా వ్యాసాలు వ్రాశారు. 'ధూపదీపాలు' ', 'సాహిత్య కలాపం' వంటి కొత్త శీర్షికలు నిర్వహించి పత్రికా వ్యాసాలు వ్రాశారు కాశీనాధుని నాగేశ్వరరావు, ఇక్బాల్, లక్ష్మణరావు, మాడపాటి, కురుగంటి మొదలగు వ్యాసాలు కేవలం పత్రిక

కోసమే వ్రాయడం జరిగింది వీరు వ్రాసిన పత్రికా వ్యాసాల్లో సాంఘిక, రాజకీయ, ఆర్థిక, వైజ్ఞానిక, వేదాంత, కళా, భాషా విషయాలు చోటుచేసుకున్నాయి

## 10. ఆంగ్ల వ్యాసాలు

తెలుగు వ్యాసాలే గాక ఆంగ్ల వ్యాసాలు కూడా వీరు వ్రాశారు. 'Influence of Past and Present' అనే వ్యాసం 'Nehru Abhinandana Grantham' అనే పుస్తకంలో ప్రచురితమైంది ఈ వ్యాసాన్ని బాపిరాజుగారు నెహ్రూ షష్టిపూర్తి సందర్భంగా వ్రాశారు. 'Evolution of Art' వ్యాసంలో కళ ప్రయోజనాన్ని, కళ ఆవశ్యకతను గూర్చి వ్రాశారు అంతేకాక 'Tank Corps' అనే వ్యాసం వ్రాయడం జరిగింది. 'శశి కళా తత్త్వము' వ్యాసం ఒకటి అముద్రితంగా వుండిపోయింది పావుటావుసైజు లో ఇరవై పుటలుంది. ఈ వ్యాసాన్ని గూడూరి నమశ్శివాయగారు నాకు ఇచ్చారు. ఇందులో శశికళ కావ్యం యొక్క సంపూర్ణ వివరణ వుంది

బొంబాయి నుంచి వెలువడిన పి ఇ.ఎన్ (పోయట్స్ ఎస్సేయిస్ట్స్ నావలిస్ట్స్) సొసైటి పక్షాన ప్రచురించిన పత్రికలోనూ మచిలీపట్నం నుంచి ప్రచురించిన 'Triveni' పత్రికల్లోనూ వీరి ఆంగ్ల వ్యాసాలు చోటు చేసుకోవడం ముదావహం.

బాపిరాజు గారి నవలలు, కథలు, నాటికలు, గేయాల వలె వ్యాసాలు కూడా ముఖ్యమైనవి. విలువైనవి వీరి వ్యాసాలన్నీ 'బాపిరాజు వ్యాసాలు' అనే పేరుతో సంకలనంగా వస్తే ఈ జాతి అతని ఋణం తీర్చుకొన్నట్లు అవుతుంది.

ఈ విధంగా అనితర సాధ్యమైన ప్రజ్ఞాపాటవంతో విభిన్న వ్యాసాల్ని వ్రాసి వ్యాసప్రక్రియకు తెలుగు సారస్వతంలో మహోన్నతమైన స్థానం కల్పించి, పలువురి ప్రశంసల్ని అందుకొన్న ఉత్తమ వ్యాస స్రష్ట బాపిరాజుగారు

## ఆధార గ్రంథాలు


ఆంధ్రవచనరచనా పరిణామము - గొబ్బూరి వెంకటానందరాఘవరావు

ఆంధ్ర వచన వాఙ్మయము - నిడదవోలు వెంకటరావు

ఉషః కిరణాలు - యండమూరి సత్యనారాయణరావు

తెలుగు వ్యాస పరిణామము - కొలకలూరి ఇనాక్

తెలుగు వ్యాసపరిణామము - కొలకలూరి ఇనాక్
వ్యాసరచన - పద్యకథావళి - గొల్లపూడి శ్రీరామ శాస్త్రి

## వ్యాసాలు

అడివి బాపిరాజు ముద్రిత అముద్రిత వ్యాసాలు
నూరేంద్రతెలుగు వ్యాసము - నిడదవోలు వెంకటరావు, ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక (1960 - 61)
వ్యాసము - రాయసము వేంకటశివుడు, ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక (1931 - 32)

# సాహిత్యంలో చిత్రలేఖనం

భారతీయ సాహిత్యం కళలకు పుట్టినిల్లు. కళాధిదేవత సరస్వతి కళల్లో ప్రధానమైనవి లలిత కళలు. సృష్ట్యాది నుంచి లలితకళలు మానవుడితో పాటు వస్తున్నాయి. ఇందులో చిత్రకళ చాలా ప్రాముఖ్యం పొందింది ప్రాచీనకాలం నుంచి కూడా చిత్రకళలో ప్రజలకు అమితమైన ఆదరాభిమానాలున్నాయి చిత్రకళకు కవిత్వానికి 'క్షీరనీరన్యాయం' వలె అవినాభావ సంబంధముంది.

కవియు చిత్రలేఖకుడును రసమయ ప్రపంచంలో ఒక్క కుటుంబంలోని వారు నభమును సూర్య చంద్రులవలె, రసమయ జగత్తును ప్రద్యోత మొనరించువారు. కవియు కళాసౌధమున సూక్ష్మతర స్థానము నాక్రమించి మనఃఫలకంపై చిత్రించు చిత్రలేఖకుడే! ఇరువురకు సన్నిహితములగు ముఖ్య కొన్ని లక్షణాలు ఉన్నాయి. వారికి ప్రతిభయే ప్రాభవం, భావమే సంపద, రసమే జీవం,రచనయే ప్రతిబింబం, ప్రకృతియే భోగమందిరం, ఇరువురూ సౌందర్య పోషకులు, కళారాధకులు తదభిమానులు![1]

మన పూర్వ కవీశ్వరులు వ్రాసిన సంస్కృతాంధ్ర గ్రంథాల్లో అనేక చోట్ల చిత్ర చర్చలు, చిత్రవీక్షణం, చిత్ర శోభ, చిత్రకళా నైపుణ్యం, చిత్రకళా సౌందర్యం, చిత్రకళా పోషణం, చిత్రకళా చరిత్ర, చిత్రకళా విమర్శ, చిత్ర కళా ప్రాముఖ్యం, చిత్ర కళా వికాసం మొదలైన వాటిని గూర్చి ముచ్చటించడం జరిగింది.

సంస్కృతాంధ్రకవులు తమ లలిత కళాభిరుచిని కథా సందర్భాల్లో ఆయా పాత్రల ముఖాన సాక్షాత్కరింపచేశారు మహాకవి కళిదాసు పలుతావుల రమ్యాతిరమ్యంగా చిత్రరచన చేశాడు. చిత్రలేఖనమన్న కాళిదాసుకు ప్రీతి

1. చిత్రలేఖకుడు - కవి., కె. అన్నమ రాజవర్మ, 1940, భారతి, జులై - 17

అభిజ్ఞానశాకుంతలము, మాళవికాగ్నిమిత్రము, విక్రమోర్వశీయము, మేఘసందేశము, కుమార సంభవము, రఘువంశము మున్నగు గ్రంథాల్లో చిత్రలేఖన ప్రసక్తి వుంది

కాళిదాసు 'అభిజ్ఞాన శాకుంతలము'లో షష్ఠాంకమంతా చిత్రలేఖనానికే వినియోగించాడు ఇందులో దుష్యంతుడు చిత్రకళా ప్రవీణుడు తాను కణ్వాశ్రమంలో చూసిన శకుంతలను చక్కగా తీర్చిదిద్దాడు శకుంతల ప్రియ సఖులగు అనసూయా ప్రియంవదల్ని, ఆమె మొగం చుట్టు తిరుగుచున్న భ్రమరాల్ని, ఆ ప్రాంతపు ప్రకృతి దృశ్యాల్ని కడు మనోహరంగా చిత్రీకరించాడు దుష్యంతుడు శకుంతలా వియోగానికి ఓర్వజాలక ఆమె రూపలావణ్యాన్ని మనస్సులో స్మరించుకొని అనేక విధాల వాపోవుచుండేవాడు సర్వకాల సర్వావస్థల యందు దుష్యంతునికి శకుంతల రూపమే హృదయకుహరంలో తాండవించడంతో తాను అంతకు ముందు లిఖించిన శకుంతలా చిత్రపటాన్ని తెప్పించుకొని

*"యద్యత్సాధున చిత్రే.*
*స్యాత్క్రియతే తత్తదన్యథా*
*తథాప తస్యా లావణం*
*రేఖయా కిఞ్చిదన్వితమ్"*

(షష్ఠమాంకం -14)

రమణీయం కాని వస్తువులు చిత్రపటంలో అతిరమ్యంగా వుంటాయి అయినా నా ప్రియురాలి సౌందర్యం ఇచ్చట పరిపూర్ణంగా భాసించడం లేదని చింతిస్తాడు. శకుంతల చిత్రాన్ని గీసి ఆమె అపురూప సౌందర్యాన్ని రేఖల్లో చూపలేక పోయినందుకు అసంతృప్తి చెందుతాడు దుష్యంతుడు

రాజు తన విరహ వినోదానికి రచించిన పటాన్ని విదూషకుడు చూసి "ముడివీడి పువ్వులు రాలుచున్న కొప్పుతోనూ, చెమట పట్టిన మొగం తోనూ, చాచిన చేతులతోనూ, నీళ్ళు పోయటంతో కోమలమైన కొత్త చిగుళ్ళు గల మామిడి చెట్టు ప్రక్కన కొంచెం అలిసి వున్నట్లుగా చిత్రించబడిన ఈమె శకుంతలని తక్కినవారు చెలికత్తెలని నేనూహిస్తున్నాను" అని అంటాడు అప్పుడు దుష్యంతుడు ఆ లోపాన్ని సవరించి ఇలా చెప్పాడు

*"స్విన్నా ఙ్గులివిని వేశో రేఖోపాన్తేషు*
*దృశ్యాతే మలినః*
*అశ్రుచ కపోల పతితః లక్ష్యమితం*
*వర్ణి కోచ్ఛ్వా సాత్"*
(షష్ఠమాంకం -15)

తన కన్నీటి బిందువుల వలన కంటి దగ్గర మరక ఏర్పడగా ఆ చిత్రంలోని భాగమే శకుంతలగా గుర్తింపతగినదని విదూషకుడితో చెపుతాడు.

అంతేకాక ఆ చిత్రపటంలో ------

*"కార్యా సైకతలీన హంసమిధునా*
*స్రోతోవహా మలినీ*
*పాదాస్తమభితో నిషణ్ణహరిణా*
*గౌరీ గురోః పావనాః*
*శాఖాలంబిత వల్కలస్యచ*
*తరోర్నిర్మాతు మిచ్ఛామ్యధః*
*శృఙ్గేకృష్ణ మృగస్య వామనయనం*
*కణ్డూయ మానాం మృగీమ్"*
(షష్ఠమాంకం -17)

మాలినీ నదీ తీరంలోని ఇసుక తిన్నెలపై విహరిస్తున్న హంస మిధునాన్ని, పవిత్ర హిమాలయ పర్వత పాదంలో వున్నటువంటి లేళ్ళల్ని, వల్కలాల్ని ఆరవేసిన చెట్టు క్రింద మగజింక, తనకొమ్ముతో ఆడజింక వామనేత్రాన్ని గోకుతున్న దృశ్యాన్ని చిత్రించాలన్న ఆసక్తిని వ్యక్తం చేస్తాడు రాజు

*"కృతం నీ కర్ణార్పిత బన్ధనం సఖే*
*శిరీషమాగణ్డ విలంబికేసరం*
*నవా శరచ్చన్ద్ర మరీచి కోమలం*
*మృణాళ సూత్రం రచితం స్తనాన్తరే'*
(షష్ఠమాంకం -18)

శకుంతల చెక్కిలిపై కేసరం వేలాడుతూ వుండేటట్లు, చెవిలో శిరీషాన్ని స్థనాల నడుమ దవళ మృణాల సూత్రం కూర్చిన కాని ఆ చిత్రం లేఖనం పూర్తికాదని విదూషకుడితో దుష్యంతుడు వివరించడంలో చిత్రంలో చిత్రించవలసిన వ్యక్తి కోమలత్వాన్ని, సౌందర్యాన్ని ఇనుమడింపచేయడానికి ఇంకేమి అవసరమో కవి చెపుతాడు

కాళిదాసు దుష్యంతుని చిత్రకళానైపుణ్యాన్ని కడు అద్భుతంగా వర్ణించాడు శకుంతల అధరబింబాన్ని పుష్పమని భ్రమించి అందులో వుండే మధువును గ్రహించుటకు వ్రాలడానికి వుద్యుక్త మవుతున్న తుమ్మెదను, ఎర్ర కలువ రేకుల కాంతిలా ప్రకాశించే చేతి అగ్ర భాగాలతో వారించే కణ్వాశ్రమ శకుంతలా దృశ్యాన్ని దుష్యంతమహారాజు కళ్ళకు కట్టినట్లు చిత్రించి, తానే నిజమని భ్రమించి తుమ్మెదను దండించనెంచిన దుష్యంతుని విరహవేదనతోపాటు అతని చిత్రకళా నైపుణ్యం కూడా విశదమవుతుంది

'మాళవికాగ్ని మిత్రము' నాటకంలో చిత్రంలోని ప్రతిరూపం కంటే మాళవిక రూప మధురత ఎంత మాత్రం తీసిపోదని, చిత్ర పటంలో వున్నంత మధురంగా వుందని విదూషకుడు మాళవిక అందాన్ని గూర్చి రాజుతో చెపుతాడు అప్పుడు రాజు

*"చిత్రగతాయామస్యాం కాంతి వినం వాదశంకి*
*మే హృదయం*
*సంప్రతి శిథిల సమాధింమన్యే*
*యేనేయ మాలిఖితా"*

( 2 - 2)

చిత్రపటంలో వున్న మాళవిక విషయంలో నాహృదయం సౌందర్య వ్యత్యాసశంక వస్తుంది ఈమెను చిత్రించిన చిత్రకారుడు సడలిన చిత్రైకాగ్ర్యం కలవాడని తలుస్తానని నాయకుడు విదూషకునితో చెపుతాడు అప్పుడు మాళవిక నాట్య గురువు గణదాసు, రాజును భయాన్ని విడిచి ధైర్యం వహించవలసిందిగా కోరుతాడు ఆ సమయంలో రాజు తనలో తాను మాళవికరూపం సర్వ అవయవ సౌందర్యం కూడా నిర్దోషంగా వుందని ఆమె శరీరసౌష్టవాల్ని ఇలా వర్ణిస్తాడు

*"దీర్ఘాక్షం శరదిందు కాంతి వదనం*
*బాహూనతావం సయోః*
*సంక్షిప్తం నిబిడోన్న తస్తన మురః*
*పార్శ్వే ప్రముష్టే ఇవ*
*మధ్యఃపాణిమితో మితం చజఘనం*
*పాదావరాలాంగులీ*
*ఛందోనర్తయి తుర్యధైవమనస్లిష్టం*
*తథాస్యావపుః"*

( 2-3)

ముఖం నిడుద కన్నుల శరచ్చంద్రకాంతి కలిగి వుంది బాహువులు భుజాలందు వంగివున్నాయి వక్షం కరినోన్నత స్తనాలు కలిగి చిక్కనైవుంది పార్శ్వాలు మెఱుగు పెట్టినవా అన్నట్లుంది నడుం పిడికిటి కొలది, పిఱుదు విపులం, పాదాలు వక్రాంగుళులు నాట్యాచార్యుని మనస్సులోని భావాలకు తగిన విధంగా మాళవిక శరీరం అతి చక్కగా నిర్మింపబడిందని రాజు వర్ణిస్తాడు మాళవిక అందం చిత్రపటంలో వున్నట్లే వుందని విదూషకుడంటే, చిత్రంలో కంటే మధురాతి మధురంగా వుందని రాజు అంటాడు ఈ విధంగా కాళిదాసు మాళవిక సుందర రూపాన్ని సర్వాంగ సుందరంగా చిత్రీకరించాడు 'విక్రమోర్వశీయము' నాటకంలో కూడా చిత్ర లేఖన ప్రసక్తి వుంది

'మేఘసందేశము'లో యక్షుడు తన ప్రియురాలి వియోగానికి తాళలేక మేఘుని ద్వారా ప్రేయసికి ప్రణయ సందేశాన్ని పంపుతూ ఆమె అంగాంగ సౌందర్యాన్ని ఒక్కొక్క వస్తువులో చూచుకొంటూ తన ప్రేయసి సాదృశ్యం ఇన్ని వస్తువుల్లో చెదరి వున్నదేకాని సంపూర్ణ సామ్యం ఏ వస్తువులోనూ లేదని దుఃఖించి చివరకు ప్రియురాలి చిత్తరువుని శిలాఫలకంపైనగైరికాది ధాతురసాలను రంగులుగా గ్రహించి లిఖించడానికి ఉద్యమిస్తాడు

*"త్వామాలిఖ్య ప్రణయ కుపితాం*
*ధాతురాగైశ్శిలాయాం*
*ఆత్మానం తేచరణ పతితం*

యావదిచ్ఛామి కర్తుం
అస్రస్తావన్ముహు రుపచిత్తిః
దృష్టిరాలుప్యతే మే
క్రూరస్తస్మిన్నపిన సహతే
సంగమం నౌకృతాంతః"

(2-44)

ప్రియురాల్ని ప్రణయ కుపితగా చిత్రించి ఆమె కోపాగ్నిని చల్లార్చడానికి పాదాల వద్ద తాను పడినట్లు లిఖించడానికి ఆరంభించగా కన్నీటిచే దృశ్యం కనిపించడం లేదని విలపించి చివరకు చిత్తరువులో కూడ మన సంగమానికి దూరమైనామని వాపోతాడు

గాలితీసికొని పోగా కొన్నిమబ్బులు అలకాపురి సౌధాగ్రగృహాలల్లోకి చొరబడి అక్కడి గోడలపై వున్న చక్కని ఆలేఖ్యాలపై నీటిబొట్లు చల్లి వానిని చెరచి, ఈ కొంటెతనం ఎవరైనా చూస్తారేమోనని పొగవలె రూపం మార్చుకొని సన్నసన్నగా కిటికీల నుంచి జారిపోతున్నాయని కవి వర్ణించాడు

"నేత్రానీతాః సతతగతినా
యద్విమానాగ్ర భూమీః
ఆలేఖ్యానామ్ స్వజల కణికా
దోష ముత్పాద్య సద్యః
శంకా స్పృష్టా ఇవ జలము చ
స్త్వా దృశో జాలమార్గైః
ధూమోర్గారాను కృతి నిపుణా
జర్జరా నిష్ప తంతి"

( 2 )

యక్షుడి, ప్రియురాలు విరహతాపంతో ఏడ్చుట వల్ల కన్నులు వాచి, పెదవి రంగు మారిపోయి మబ్బుకప్పిన చంద్రునిలా ముంగురులు మొఖాన్ని కప్పగా మోగానికి అరచేతిని ఆనించుకొని కూర్చుంది. ఈ కూర్చున్న విధం చిత్రాన్ని పోలివుంది

"నూనం తస్యాః ప్రబల రుదితో
చ్ఛూననేత్రం ప్రియాయాః
విశ్వాసానా మశిశిర తయా
భిన్న వర్ణా ధరోష్ఠం
హస్తన్యస్తం ముఖమసకల
వ్యక్తి లంబాల కత్వాత్
ఇందోర్దైన్యం త్వదనుసరణ
క్లిష్ట కాంతేర్బి భర్తి"

(2-33)

'కుమార సంభవము' లో పార్వతి యవ్వనం కుంచెతో రూపుకట్టిన చిత్రంవలె వుందని వర్ణిస్తాడు

"ఉన్మీలితం తూలికయేవ చిత్రం
సూర్యాంశు భిర్భిన్న మివారవిందమ్ ।
బభూవతస్యాశ్చ తురశ్రశోభి
వపుర్విభక్తం నవయౌవనేన ॥"

( 1-32 )

కొత్త వయస్సును తాల్చిన పార్వతీదేవి శరీరం, రంగు వేసే కుంచెతో వ్రాయబడిన చిత్తరువువలె సూర్యకిరణాలతో వికసించిన పద్మంవలె న్యూనాతి రిక్తాలు లేక మిక్కిలి ప్రకాశిస్తుంది

పార్వతి శివుని విరహానికి ఓర్వలేక శివుని చిత్రాన్ని లిఖించి 'ఏమయ్యా చంద్రశేఖరా! జ్ఞానులు నిన్ను సర్వాంతర్యామివని చెపుతారు, కాని నీయందు ఎంత ప్రేమగా వున్నప్పటికీ నన్ను ఎరుగజాలకున్నావని నిందిస్తుంది

"యదాబుధైః సర్వగతస్త్వముచ్య సే
నవేత్సి భావస్థ మిమం కథం జనం,
ఇతి స్వహస్తోల్లి ఖితశ్చముగ్ధయా
రహస్యు పాలభ్యత చన్ద్ర శేఖరః'

( 5-58 )

'రఘువంశము'లో రాముడు అయోధ్యలో ప్రవేశించి సర్వవస్తుపూర్ణాలైన భవనాన్ని సుగ్రీవాది మిత్రులకిచ్చి, తండ్రి చిత్ర పటం మాత్రం మిగిలివున్న పూజ్య గృహంలో కన్నుల నీరు నింపుకొంటూ తాను ప్రవేశిస్తాడు

*"బాష్పాయ మాణో బలియన్నికేతం*
*ఆలేఖ్య శేహస్య పితుర్వివేశ"*

( 14-15 )

సీతారాములు చిత్ర రచనలతో ప్రకాశించే గృహాల్లో సుఖాల్ని అనుభవిస్తూ చిత్రలిఖితాలైన తమ అరణ్యవాస ప్రవాసాది దుఃఖాల్ని తలచుకొని ఆ అనుభూతిని సుఖంగానే భావిస్తారు

*"తయోర్యధా ప్రార్థిత మింద్రియార్థాన్*
*ఆసేదుషోః పద్మసు చిత్రవత్సు*
*ప్రాప్తాని దుఃఖాన్యపి దండకేషు*
*సంచింత్య మానాని సుఖాన్య భూవన్"*

( 14-25 )

'రఘు వంశము'లో దిలీప మహారాజు సింహాన్ని సంహరించడం కోసం బాణాన్ని ఎక్కు పెట్టే సన్నివేశాన్ని చిత్రం లిఖించే రీతిగా కడు కమనీయంగా కాళిదాసు వర్ణిస్తాడు

*"వామే తరస్త స్యకరః ప్రహర్తు*
*ర్నఖ ప్రభారూపిత కంకపత్రే*
*సక్తాంగుళిః సాయక పుంఖఏవ*
*చిత్రార్పితారంభా ఇవావతస్థే"*

( 2-31 )

కుశుడు అయోధ్యకు వచ్చి ఉత్తమ ప్రతిమా గృహాలకు ముందు వాస్తు విధానవేత్తలచే బలికర్మను చేయిస్తాడు

( 16-39 )

ఈ విధంగా కాళిదాసు తన నాటకాల్లోను, కావ్యాల్లోను చిత్రకళా ప్రావీణ్యాన్ని గూర్చి తెలియజేశారు

భవభూతి, శ్రీహర్షుడు, జయదేవుడు, వాత్స్యాయనుడు మున్నగువారు వ్రాసిన గ్రంథాల్లో కూడా చిత్రకళ ప్రస్తావన కనిపిస్తుంది

భవభూతి 'ఉత్తరరామ చరిత్రము' నాటకంలో శ్రీరాముడి పట్టాభిషేకానంతరం జనకాదులయోధ్యనుంచి వెడలిపోతారు అప్పుడు సీత తన్ను విడిచి పోయినందుకు దుఃఖిస్తూ వుండగా శ్రీరాముడు ఓదారుస్తాడు ఆ సమయంలో లక్ష్మణుడు సీత వినోదానికై తాము వ్రాయించిన పూర్వ రామ చరితపు చిత్తరువులు తయారయ్యాయనీ, వాటిని చూడడానికి రండని అంటాడు చిత్తరువుల్ని చూడడానికి ముప్వురూ చిత్రశాలకు వెళ్ళతారు సీతారామలక్ష్మణులా చిత్రగత వృత్తాంతాలు చూస్తారు మొదట 'జృంభకాస్త్రదాన' చిత్రం పరికిస్తారు

*"బ్రహ్మాదయో బ్రహ్మహితాయ తప్త్వా*
*పరస్స హస్రాః శరదస్త పాంసి*
*ఏతాన్య దర్శ న్గురవః పురాణాః*
*స్వాన్యే వతేజాంసి తపోమయాని"*

(ప్రథమాంకం -81)

తొంటి గురువులైన బ్రహ్మ మొదలగు ప్రజాధిపతులు, పెద్దలు, దేవతలు ,వైదిక మంత్రాల్ని శ్రౌత ధర్మాల్ని కాపాడడానికై వేలకొలది సంవత్సరాలు తపస్సు చేసి తపోసిద్ధులైనటువంటి వారినై జాన్నే అస్త్రాలుగా సాక్షాత్కరించుకొన్న ఈ చిత్రమే జృంభకాస్త్రదానచిత్రం ఆ అస్త్రాలు సీత సంతానానికి చెందాలి అని రాముడు ఆశీర్వదిస్తాడు

తర్వాత మిథిలలో రెండవ చిత్రం'ఈశ్వర ధనుర్భంగం' చూస్తారు

*"దళన్నీలోత్పల శ్యామల స్నిగ్ధమసృణ*
*శోభమాన మాంసలేన దేహ సౌభాగ్యేన*
*విస్మయస్తి మిత తాతదృశ్యమాన*
*సౌమ్య సున్దర శ్రీః అనద రఖణ్డీ*
*త వజ్కార శరాసనః శిఖణ్డక*
*ముగ్ధముఖ మణ్డలః ఆర్య పుత్ర*
*ఆలిఖితః"*

వికసిస్తున్న నల్ల కలువ వంటి చామన ఛాయతోనూ, నిద్దపు తళతళ ప్రకాశించే కందగలమేని అందంతోనూ అవలీలగా విరిచిన శంకరుని వింటితో ముద్దు లొలుకు సిగతో, రాణించే మొగంతో ఆర్యపుత్రుడు వ్రాయబడివున్నాడు అన్ని విధాల ఆశ్చర్యం గొలిపే ఆయన సౌమ్య సౌందర్యలక్ష్మిని ఆయనే రెప్పలార్పక చూస్తున్నాడు

*"జనకానం రఘూణాంచ సమ్బన్ధః*
*కస్యన ప్రియః*
*యత్రదాతా గ్రహీతాచ స్వయం*
*కుశికనన్దనః"*

(ప్రధమాంకం-10)

ఇది తర్వాత చిత్తరువు ఇందులో జనకరాజు ప్రక్కన పురోహితుడు గౌతమ శతానందుడు చెప్పి చేయిస్తూండగా వశిష్ఠుడు మొదలైన వియ్యాలవారిని పూజిస్తాడు

గంగావతరణ చిత్రం రాగానే గంగను చూడగానే రాముడు 'అమ్మా నీవు కోడలయిన సీతను మంచి చూపుతో చూస్తూ ఉండవమ్మా!' అని ప్రార్థిస్తాడు ఇంకను 'ఉత్తరరామ చరిత్రము' నాటకంలో సీతారామ లక్ష్మణులు అనేక చిత్తరువుల్ని చూసి, ఆనందిస్తారు ఈ నాటకంలోని ప్రధమాంకంలో చిత్ర ప్రశస్తి చాలా ఎక్కువగావుంది అందుకే భవభూతి ఈ అంకాన్ని చిత్ర దర్శనమనే ప్రధమాంకమన్నాడు

భవభూతి 'మాలతీమాధవము'లో కూడ మాలతి తన ప్రియుడైన మాధవుని చిత్తరువును లిఖించినట్లు కవి వర్ణిస్తాడు

శ్రీహర్షుని 'నైషధీయము'లో నలుడు దమయంతి యొక్క యెడబాటుచే మిక్కిలి కృశించిన వాడై రాజభవనంలో సంచరిస్తూ అలసిపోయి వరుసలు తీరిన మేడల యొక్క సమీప ప్రదేశంలో విశ్రమించిన నలుడు తనకు వినోదానికై దమయంతి యొక్క చిత్రాన్ని పూర్వం హంస తనకు తామరాకులో వ్రాసిన విధంగా వ్రాసి తన కంఠహారాన్ని చిత్రంలోవున్న దమయంతి కంఠంలో వేస్తాడు

*"ఉల్లిఖ్య హంసేన దళేనళిన్యా*
*స్తస్మై యధాదర్శి తదైవ భైమీ!*

*తేనా భిలిఖ్యోప హ్నాతస్వహారా*
*కస్యాన ధృష్టాజని విస్మయాయ"* (షష్టమసర్గ - 37)

హంస తన నఖాంకురాలతో కేతక పత్రంపై నల చక్రవర్తి యొక్క ప్రతిబింబాన్ని లిఖించి దమయంతికిస్తుంది దమయంతి కూడా నలుని సౌందర్యాన్ని విని నలుని పటాన్ని చిత్రించినట్లు కవి కమనీయంగా వర్ణిస్తాడు

శ్రీహర్షుడు 'రత్నావళి'లో ద్వితీయాంకాన్ని చిత్రలేఖనానికే వినియోగిస్తాడు అందుకే ద్వితీయాంకానికి కదళీ గృహమను పేరుగల ద్వితీయాంకమన్నాడు రత్నావళి మదన తపానికి తట్టుకోలేక తన ప్రియుని రూపాన్ని చిత్ర ఫలకంపై చిత్రించి వియోగ దుఃఖాన్ని కొంతవరకు తగ్గించుకుంటుంది తర్వాత ఆచిత్ర ఫలకంలోనే అతని ప్రక్కనే సుసంగత, రతిదేవుని కూడా చిత్రిస్తుంది

శ్రీహర్షుడు వ్రాసిన మరో నాటకం 'నాగానందము'లో కూడా జీమూత వాహనుడు అయిదు రకాల రంగులతో శిలలపై ప్రేయసి అయిన మలయవతిని లిఖిస్తాడు

జయదేవుడు 'గీతగోవిందము'లో రాధ విరహబాధకు ఓర్వలేక తన మనోనాధుడైన శ్రీకృష్ణుని రూపాన్ని రహస్యంగా కస్తూరితో లిఖించినట్లు వర్ణించారు

*"విలిఖిత రహసి కురంగమదేన*
*భవంత మసమశర భూతం*
*ప్రణయతి మకర మధోవినిధాయక*
*రేచశరం నవ భూతమ్"*
(చతుర్థ సర్గ - అష్టపదిః8-5)

రాధ ఏకాంతంలో కస్తూరితో మన్మధునిగా కృష్ణుడి రూపాన్ని లిఖిస్తుంది అంతేగాక ఆ చిత్రం క్రింద వాహనంగా ఒక మొసలిని బాణంగా ఒక కెమ్మావి చిగురును వ్రాసి 'ఓమన్మధా నన్ను బాధింపకుము' అని నమస్కరిస్తుంది

వాత్స్యాయనుడు కామసూత్రాల్లో చిత్రలేఖనం గూర్చి, రంగులు, కుంచెల్ని గూర్చి వర్ణించాడు ఈ గ్రంధంలో చిత్రకళకు మొదటి స్థానం ఇవ్వబడింది చిత్రకళవలన ధర్మార్థకామమోక్షాలు కలుగుతాయని ఇందులో వివరించాడు వాత్స్యాయన కామసూత్రాలకు వ్యాఖ్యానం వ్రాస్తూ యశోధరుడు చిత్ర రచనకు షడంగాలు ప్రధానమన్నాడు

"రూపభేదాః ప్రమాణాని భావలావణ్య
యోజనం ।
సాదృశ్యం వర్ణికా భంగమితి చిత్రం
షడంగకమ్"

రామాయణ మహాభారతాల్లోనూ చిత్రశాలల వర్ణనలు వున్నాయి మహాభారత మందలి మయసభాదివర్ణనల్ని బట్టి ప్రాచీన చిత్రకళా నైపుణ్యం విశదమగుతుంది మన ప్రాచీన చిత్రకళా నైపుణ్యం పాశ్చాత్యులకు కూడా ఆశ్చర్యం కలిగిస్తుందంటే ప్రాచీన కాలంలోనే మన భారతీయ చిత్రకళా నైపుణ్యం ఎంత ఉత్కృష్ట స్థానాన్ని ఆక్రమించిందో వ్యక్తమవుతుంది

ఇంకా అనేక ప్రాచీన గ్రంథాల్లోను, ఉపనిషత్తులు, వేదవాఙ్మయము, మానసారము,అభిలహితార్థచింతామణి, శిల్పరత్నము, సమరాంగణ సూత్రధారము, శుక్రనీతి సారము మొదలైన గ్రంథాల్లోను చిత్రలేఖన ప్రసక్తి వుంది

తెలుగు కవుల్లో అనేకమంది చిత్ర శిల్ప నృత్య నాట్య సంగీతాది కళామర్మజ్ఞులు నాచనసోముని 'ఉత్తర హరి వంశంలో ఊర్వశి, నరకాసురుడున్న సభకు వస్తుంది అప్పుడు కవి ఊర్వశిని వర్ణించిన తీరు, చిత్రాన్ని వర్ణించినట్లు వుంది

"తోరపు ( జన్నుందోయిపయి దొంగలి
తెప్పల దాచి చూపునీ
హారములేని క్రొమ్మెఱుగు వైనలువం
గొలువల్ల జొచ్చియ
చ్చేరు వకంబ ముంగదిసిచిత్తరువో
కరువోయనం గగం
డారపు బొమ్మ వోలె నచటం గదలిం
చుక లేక యుండ ( గన్"

శ్రీమద్భాగవతం దశమస్కంధం ఉత్తర భాగంలో ఉషాకన్య తనకు కలలో కనిపించిన ప్రియుని గూర్చి చెలికత్తె చిత్రలేఖకు చెప్పగా ఆమె సకల లోకాలు సంచరించి సొగసు గాండ్రనందరిని చిత్రించి నీ మనోహరుని చూసెదవని

"మిలమిలని మంచు తోడంబురుడించు ధళధళయను మెఱుంగులు దుఱంగలిగొను పటంబు నావటంబుసేసి, వ్రజంబున మేదించి, పంచవన్నియలు వేఱ వేఱ కనకరజత పాత్రంబుల నించి కేలం దూలిక ధరించి యొక్క విజనస్థలంబునకుంజని ముల్లోకంబులం చేరు గలిగి, వయోరూప సంపన్నులయిన పురుష ముఖ్యుల నన్వయ గోత్రనామధేయంబుల తోడ వ్రాసి, యాయితంబయిన యప్పటంబు దనముందట (దెచ్చి పెట్టి యప్పటంబునందగులని వారు లేరు వారింజెపెద సావధానంబుగ నాకర్ణింపు" మని సొగసు కాంద్ర పేర్లు చెపుతూ వారి శౌర్యాదుల్ని వర్ణిస్తూ చివరికి అనిరుద్ధుని చూపిస్తుంది

అల్లసాని పెద్దన 'మనుచరిత్రములో తుహినగిరి దగ్గర వున్న ఒక కోనను ప్రవరుడు చూస్తాడు కవి ఈ సన్నివేశాన్ని తన కవితా లేఖిని చేత కన్నులకు కట్టినట్లు చిత్రం వలె వర్ణించాడు

*"కులిశ ధారాహతి పొలుపున (బైనుండి*
*యడుగు మోవ(గ జేగుఱైన తటుల(*
*గనుపట్టులోయ గంగా నిర్ఝరమువాఱ(*
*జలువ యౌనయ్యేటి కెల( కులందు*
*నిసుకవెట్టిన నేలనేచి యక్కాంశుల(*
*జొరనీక దట్టమై యిరులు గవియు*
*క్రముకపున్నాగ నారం గరం భానాళి*
*కేరాది విటపి కాంతారవీధి (*
*గెరలు పికశారికాకీర కేకి భృంగ*
*సారసధ్వని( దనలోని చంద్రకాంత*
*దరులు ప్రతి శబ్దమీన గంధర్వయక్ష*
*గాన ఘూర్ణితమగు నొక్క కోన(గనియె"*

(2-19)

కూచిమంచి తిమ్మకవి పల్లీయుల జీవితంలోని ఒక మనోజ్ఞ దృశ్యాన్ని ఎంతో స్వభావ సిద్ధంగా చిత్రలేఖనా సారూప్యంతో వర్ణిస్తాడు.

"కులుకు మిటారి గుబ్బలును
గ్రొమ్ముడు లచ్చిగి కౌనులుంచిఱుం
దులు గదలంగఁ జిల్కలను
దోలు నెపంబున నెల్లు లెత్తగా
జులుగలు గల్లనంజుఱుకు
జూపులచే ఁదెరువర్ల డెందముల్
గలఁపుదు రందులం బొలము
కాపరికాఁ(పుఁ)దుటారి కత్తియల్"

పింగళి సూరన 'ప్రభావతీ ప్రద్యుమ్నము'లో ప్రద్యుమ్నుడి చిత్రాన్ని లిఖించి ప్రభావతి చేత ఈ క్రింది విధంగా చెప్పిస్తాడు చిత్రఫలకంలో వున్న ప్రద్యుమ్నుని ప్రతిమ

"కలకల నవ్వినట్లు తెలికన్నుల నిక్కమ
చూచినట్లితోఁ
బలుక కడంగినట్ల,కడుభావగభీరత
లబ్బినట్టు పెం
పొలయఁదనర్చి జీవకళయుట్టిపడన్
" (1 38)

పార్వతీదేవి ప్రభావతికి కలలో కనబడి ఒక చిత్ర ఫలకంలో "అత్యాశ్చర్యతర రూపలావణ్య గాంభీర్య శౌర్యాది శుంభదఖిల గుణముల ఁగొమరొందు కొమరుఁ బ్రాయపువాని" వ్రాసి ప్రభావతితో "నితండ నీవల్లంభుడు ప్రద్యుమ్నుఁడని యెడు ప్రభు కుమారుడు మీకు నిద్దఱకు జనియించినట్టి పుత్రడీ పురినేలు" (1-26) అని చెపుతుంది ఈ చిత్ర ఫలకాన్ని ప్రభావతి కిచ్చి అదృశ్య మవుతుంది

కనుమర్తి అబ్బయామాత్యుని 'అనిరుద్ధ చరిత్రము'లో ఉషాకన్యకు బాహ్యప్రాణమని చెప్పదగిన చిత్రకళా నిపుణురాలగు చెలికత్తె వుంటుంది ఆమె పేరు చిత్రరేఖ చిత్రరేఖ తండ్రి కుంభాండుడు బాణుని ప్రధాన మంత్రి కుంభాండుడికి మంత్రాలూ, తంత్రాలు, యోగవిద్యలూ వచ్చు ఆవిద్యలన్నీ తండ్రి దగ్గర నేర్చుకుంది చిత్రరేఖ అందుకే ఉషాకన్య స్వప్నంలో వరించిన వరుని చిత్రిస్తుంది

"రంగుల్ మీఱు పటంబునన్వివిధ
వర్ణ ద్రవ్యముల్ గూర్చి,సా
రంగాంకానన వ్రాసె మజ్జగములన్
రాజిల్ల రాజన్యులన్
బంగారంపు మెఱుంగు వ్రాతజిలుగుల్
పైపైగళల్ దేరగా,
శృంగారంపు రసంబు వెల్లివిరియం
జిత్రక్రియా వైఖరిన్"

పై పద్యంలో చిత్రక్రియా వైఖరిని వివిధ వర్ణ ద్రవ్యాల్ని గూర్చి చిత్రలేఖనంలో తనకున్న పాండిత్యం ఫలించే విధంగా ముల్లోకాల్లో వున్న పేరు పెంపులు గల యువకుల్ని చిత్రించి ఉషాకన్య ముందు పెడుతుంది ఉషాకన్య అవి చిత్రాలు కావని, సజీవమూర్తులు చిత్రాల్లో వున్నట్లు చిత్రించినట్లు భావిస్తుంది

"కళలు వెలుంగు మోములు, వికాస
విలాసముఁ జూపు కన్నులున్
జెలవముఁగుల్కు మేనులునుఁ
జెక్కులపై బ్రసరించు నవ్వులున్
దళుకులు చల్లు భూషణ విధానముఁ
గల్గి, సజీవ చిత్రముల్
నిలిపినయట్ల వ్రాసె రమణీమణి
నేర్పు వచింప శక్యమే?"

అనిరుద్ధుని చిత్ర పట ప్రతిమ -------

"కన్నుల తెప్పలాఁగని వికాసపుఁ
జూపును, మౌనముద్రతో
నున్న మొగంబు, నిశ్చలత నొప్ప
శరీరవముగాఁ బుటంబుపై
నున్న తలీల వ్రాసిన ప్రియుఁగని,
పాక్కునఁదానునట్లయై

చిన్నెలు దక్కి యుండె సఖి చేసిన
జంత్రపు బొమ్మకైవడిన్'

(2-132)

చిత్రరేఖ యొక్క చిత్రకళా నైపుణ్యం స్వయం వరంలో యక్ష, కిన్నర గంధర్వాదుల్లో అనిరుద్ధుని పోల్చుకోవడం ఉషాకన్యకు ఉపకారమొనరించింది రూపురేఖాదుల్ని వర్ణింపగా వినినంత మాత్రంతోనే వాటిని సరియైన మానవాకృతిలో చిత్రింపగల చిత్రకళా నైపుణ్యం ఆనాటికే స్త్రీలలో కూడా ప్రబలి వున్నట్లు తెలుస్తుంది.

ఈ విధంగా సంస్కృతాంధ్ర సాహిత్యంలో చిత్రలేఖనం చోటు చేసుకుంది

## ఆధార గ్రంథాలు


అనిరుద్ధ చరిత్ర - కనుమర్తి అబ్బయామాత్యుడు

ఉత్తరరామచరిత్రము - భవభూతి

ఉత్తర హరి వంశము - నాచనసోముడు

కామసూత్రాలు - వాత్స్యాయనుడు

కాళిదాసకళామందిరము - ఇద్రగంటి హనుమచ్ఛాస్త్రి

కాళిదాసుని కళాప్రతిభలు - కోరాడరామకృష్ణయ్య

గీతగోవిందము - జయదేవుడు

నాగానందము - హర్షుడు

నాటకాలు, కావ్యాలు - కాళిదాసు

నైషధీయము - హర్షుడు

ప్రభావతీ ప్రద్యుమ్నము - పింగళి సూరన్న

భాగవతం - పోతన

మనుచరిత్ర - అల్లసానిపెద్దన

రత్నావళి - హర్షుడు

## వ్యాసాలు

| | | |
|---|---|---|
| చిత్ర లేఖకుడు, కవి | - | కె అన్నమరాజశర్మ<br>భారతి, 1940,జూలై, |
| భారతీయ చిత్రలేఖనం | - | ఆచార్య విజయశ్రీ,<br>నవభారతి,<br>1978, జూన్, అగస్టు |

# ఆంధ్ర చిత్రకారులు - అపూర్వ ప్రతిభ

"యదాసుమేరు ప్రవరోగానాం!
యధాండజానాం గరుడః ప్రధానః!
యధానరాణాం ప్రతీవరః క్షితీశః
తధాకలనామిహ చిత్రకల్పః!!"

కళలు మానవ సంస్కృతికి ప్రతిబింబాలు ఏదేశం కళలకు నిలయమవుతుందో ఆ దేశం నాగరిక దేశమైనట్లు లెక్క ఆ దేశపు ప్రజలు విజ్ఞానవంతులైనట్లు భావించాలి కళల మీదనే ఆ దేశపు గౌరవప్రతిష్ఠలు ఆధారపడి వుంటాయి ఒకదేశ ఔన్నత్యాన్ని జాతిపురోగమనాన్ని ఆదేశపు కళల అభివృద్ధి వల్ల వెల్లడవుతుంది. భారతదేశం కళలకు పుట్టినిల్లు

భారతీయ చిత్రకళకే ఆరామమయింది తెలుగు చిత్రకళాసీమ శాతవాహన యుగంనుంచి రాయలయుగం వరకు శిల్పులు శిల్పకళారూపాల్లో కుమ్మరించిన కళా సంపద తక్కువదికాదు అజంతా, ఎల్లోరాల్ని తిలకించినా, అమరావతి, నాగార్జున శిల్ప సీమల్ని పరికించినా, రాయలతెలుగునాటి శిల్పరాసుల్ని పరీక్షించినా, శిల్పరంగంలో తెలుగు శిల్పుల ఉలిజిగీ, అందు కనపరిచిన పట్టుతర ప్రతిభా విశేషాలూ మనల్ని ముగ్ధుల్ని చేస్తాయి ఏదో లోకంలో విహరింపజేస్తాయి రూపకల్పనలో శిల్ప ప్రతిభలో, చిత్రకళానైపుణ్యంతో రంగు మేళవింపులో కనపరచిన విశిష్టత ఈ నాటికీ ప్రపంచరంగంలో తెలుగుజాతి గర్వించదగ్గ కీర్తి మిగిలివుంది. అది ప్రాచీన శిల్ప చిత్రకారుల స్వర్ణ చరిత్ర. ఆంధ్రులమైన మనం నిండుగర్వంతో చెప్పుకొనే అమరగాధ [1]

---

1 మన ప్రచీన కళలు - పుట్టుపూర్వోత్తరాలు - ఎల్లోరా , 1960., పు. 101

భారతీయ చిత్రకళలో ఆంధ్రచిత్రకళకు ఒక ప్రత్యేక స్థానముంది చిత్రలేఖనంలో ఆంధ్రులు అపారమైన కృషిచేశారు మనచిత్రకళలో ఆంధ్రులచరిత్ర, విజ్ఞానం, సాంఘిక జీవనం మొదలగు విషయాలు కొట్టవచ్చేటట్లు కనబడతాయి లేపాక్షి, అమరావతి, నాగార్జునకొండ మొదలగు చిత్రకళాక్షేత్రాలు ఆంధ్రుల కళా వైభవానికి ప్రతిబింబాలు భారతీయ చిత్రకళలో ఆంధ్రచిత్రకళా సంప్రదాయాన్ని ప్రవేశపెట్టిన మహానుభావులు దామెర్లరామారావు అడివి బాపిరాజు గార్లు ఆధునికాంధ్ర చిత్రలేఖనానికి వీరు మార్గదర్శకులు బొంబాయి చిత్రకళాశాలలో కళాభ్యాసం చేసి నిరంతర నిర్విరామ కృషిచేసి కళారాధనలో అసువులు బాసిన అపూరూప వ్యక్తి రామారావుగారు జీవితాన్నే కళలకు అంకితమైన కళానిధి బాపిరాజుగారు అందుకే 'నవ్యాంధ్ర చిత్రకళకు దామెర్ల రామారావు ప్రారంభకులు అయితే, అడివిబాపిరాజుగారు సంచాలకులు' అన్న మొక్కపాటి కృష్ణమూర్తిగారి మాటనూటికి నూరుపాళ్ళు నిజం [2]

సర్వాంగ సుందరంగా అపురూప చిత్రకళాఖండాల్ని సృష్టించి ఆంధ్ర, భారత జాతిచరిత్రల్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహాచిత్రశిల్పులు తెలుగు చిత్రకారులు విశ్వవిఖ్యాతి గడించిన గొప్ప చిత్రకారులు తెలుగు నేలపై ఎందరోవున్నారు చిత్రకళలో తెలుగువారు సిద్ధహస్తులు దామెర్లరామారావు, అడివిబాపిరాజు, వరదా వెంకటరత్నం, వరహాగిరి వెంకట భగీరథి, సి ఎన్ వెంకటరావు, చామకూర భాష్యకార్లురావు, అంకాల వెంకట సుబ్బారావు, కౌతారామమెహనశాస్త్రి, ఆనంద మోహనశాస్త్రి, మొక్కపాటి కృష్ణమూర్తి, మాధవపెద్ది గోపాలకృష్ణగోఖలే, హెచ్ వి రామగోపాల్, దామెర్ల బదరీనారాయణరావు, అంట్యాకుల పైడిరాజు మున్నగువారు నవ్యాంధ్ర చిత్రకారుల్లో ప్రముఖులు

## దామెర్ల రామారావు:

ఆంధ్ర చిత్రకళకు అంతర్జాతీయ ఖ్యాతిని సంపాదించిపెట్టిన ఘనత సుప్రసిద్ధ చిత్రకళా తపస్వి దామెర్ల రామారావుగారికి దక్కుతుంది వీరు 1897 మార్చి 8వతేదిన రాజమండ్రిలో జన్మించారు నియోగిబ్రాహ్మణులు తల్లి లక్ష్మిదేవి, తండ్రి రమణారావు రమణారావుగారి ద్వితీయ పుత్రుడు రామారావుగారు

2 పై దే., పు 102

దామెర్ల వారు చిన్నతనం నుంచి బొమ్మలు గీస్తూనే వుండేవారు పాఠాలు చదవడం కంటె పుస్తకాల్లో బొమ్మలుచూపి వేయడం వీరికి ముఖ్యవిద్యగా వుండేది ఇంతలో 'రాయ్' అనే చిత్రకారుడొకడు గున్నేశ్వర్రావు గారి నాటకాలకి తెరలు చిత్రించడానికి రాజమండ్రి వచ్చారు ఈయనబొంబాయిలో చిత్రలేఖన విద్యనభ్యసించి ఖ్యాతి గడించారు చెళ్ళపిళ్ల వెంకటశాస్త్రులు గారు బందరులో నివసించడం చేత అనేక మంది యువకుల్లో సరసకవితా ప్రౌఢిమ ఎట్లా పైకుబికి పోయిందో అలాగే రాయ్ గారి రాకవల్ల రాణ్మహేంద్రపురయువకుల్లో చిత్రవిద్య ఉద్దీపనమై పోయింది రామారావుగారున్ను 'రాయ్' గారికి ప్రథమ శిష్యులై అద్భుతంగా చిత్రాలు వ్రాయనారంభించారు [3]

వీరిప్రాథమిక విద్యరాజమండ్రి మిషన్ స్కూలులో ప్రారంభమైంది అచ్చట చదువు అబ్బలేదు తర్వాత ఆస్వాల్డు కూల్డ్రే ప్రిన్సిపాల్‌గా వున్న రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలో చేరారు చదువుమీద కన్నా చిత్రకళ మీద రామారావు గారికి వున్న జిజ్ఞాసను గమనించి కూల్డ్రేగారు తనతో అజంతా, ఎల్లోరా, పాపికొండలు, ఎల్ఫాంటా, భువనేశ్వరం మొదలైన ప్రదేశాలకు రామారావు గారిని తీసుకువెళుతూ వుండేవారు అంతేకాక భారతీయ కళా సాంప్రదాయాల్ని వర్ణించే ఎన్నో గ్రంధాల్ని చదివించడమే గాక మొగలు, రాజపుత్ర, సింహళం, అజంతా మొదలగు అన్ని సాంప్రదాయాల్లోని చిత్రాల్ని చూపిస్తూ వాటిలో నిబిడీకృతమైన కళాతత్వాన్ని ఉపదేశిస్తూ వుండేవారు

పిన్నవయస్సులోనే దామెర్లవారు చిత్రకళలో ఆరితేరారు అనితర సాధ్యమైన వీరికళా ప్రజ్ఞాపారవాల్ని గుర్తించిన కూల్డ్రేగారు అతనిని చిత్రకళాభ్యాసం కోసం 1919లో సర్ జె జె స్కూలు ఆఫ్ ఆర్ట్స్, బొంబాయికి పంపించారు అచ్చట రామారావుగారు చిత్రకళను క్షుణ్ణంగా నేర్చుకోవడమేగాక మహోన్నతమైన అనేక చిత్రాల్ని కూడా లిఖించారు అజంతా, ఎల్లోరా, పాపికొండలు మున్నగు కళాక్షేత్రాల్ని సందర్శించి అచ్చటి చిత్రకళా రీతుల్ని ఆకళింపు చేసుకొన్న సిద్ధహస్తులు దామెర్లవారు

బొంబాయిలో వీరు మూడేళ్ళపాటు నిరంతర నిర్విరామ కృషిచేసి 1920లో ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణులై అందులోనే చిత్రకళాధ్యాపకులుగా నియమితులై

3 దామెర్ల రామారావు - అడివి బాపిరాజు , జయంతి , 1993, పు 35

సంవత్సరంపాటు పనిచేయడం చెప్పుకోదగ్గ విషయం అత్యంత గౌరవప్రదమైన ప్రతిష్టాకరమైన 'మేయో' స్వర్ణపతకాన్ని కూడా వీరు పొందారు వీరి చిత్రకళా ప్రతిభను మెచ్చి లక్నో చిత్రకళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ పదవి ఇస్తామన్నా వద్దని స్వస్థలం రాజమండ్రికి 1923లో తిరిగివచ్చారు రాజమండ్రిలో ఉత్తమ చిత్రకళాశాలను ఒకదాన్ని స్థాపించి అనేకమంది యువ చిత్రకారులకు శిక్షణ ఇస్తూ తాను కూడా బ్రహ్మాండమైన చిత్రకళా ఖండాల్ని చిత్రించి రాజమండ్రిని ఒక కళా కేంద్రంగా రూపొందిచిన ఘనత వీరికే దక్కింది

వీరు అపూర్వ కళాఖండాల్ని చిత్రించి గొప్పపేరు ప్రఖ్యాతులు గడించారు వీరి చిత్రాలు వెంబ్లీ, టొరాంటో, కెనడా, మొదలైన విదేశాల్లో చిత్రకళా ప్రదర్శనల్లో ప్రదర్శింపబడి జగద్విఖ్యాతి పొందాయి మద్రాసు, కలకత్తా, బొంబాయి, ఆంధ్రచిత్రకళాప్రదర్శనాల్లో కూడా అనేక ఉత్తమ బహుమతులు పొందాయి ఆ కాలంలో దామెర్ల వారి చిత్రాలు ఎక్కువ ఖరీదుకు అమ్ముడుపోయాయి

వీరికి 1919లో చిత్రకారిణి సత్యవాణితో వివాహం జరిగింది శ్రీమతి సత్యవాణిగారు దామెర్ల వారి ఒరవడిలో అనేక ఉత్తమచిత్రాన్ని చిత్రించారు ఈమె చిత్రాలు లనేక పత్రికల్లో ముద్రించబడి బహుమతులు కూడా పొందాయి సత్యవాణి గారు 'గోపబాలుడు','బుద్ధదీక్ష', 'సుభద్రావిలువిద్య, మున్నగు చిత్రాల్ని చిత్రించి ప్రముఖుల ప్రశంసల్ని పొందారు

1920లో విశ్వకవి రవీంద్రుని రూపచిత్రం స్కెచ్‌వేసి ఆయన ప్రశంసల్ని అందుకొన్న గొప్ప చిత్రకారులు ఈయన 1921లో కలకత్తా వెళ్ళి ప్రసిద్ధ చిత్రకళాకారులు అవనీంద్రనాథ్ ఠాకూర్,- నందలాల్ బోసుగార్ల వద్ద వంగకళాతత్వాన్ని నేర్చుకున్నారు 1922లో వీరు 'ఆంధ్రాసొసైటీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్' ను స్థాపించారు

1922లో 'ఋష్యశృంగ బంధనం' అనే చిత్రం ఓరియంటల్ సొసైటి వారిఆధ్వర్యంలో కలకత్తాలో జరిగిన గొప్ప చిత్రకళా ప్రదర్శనలో అత్యుత్తమ చిత్రంగా ఎన్నికైంది ఈ చిత్రానికి 'వైస్‌రాయ్ ఆఫ్ ఇండియా' అనే బహుమతి కూడా లభించింది ఇందులోనే ప్రదర్శించబడిన 'గోదావరి సౌందర్యం' అనే చిత్రం ఎక్కువ వెలకు కొనుగోలు చేయబడింది 1922లోనే బొంబాయిలో

'సరోవరం' అనే చిత్రం అమ్ముడుపోయింది కలకత్తాలో వైస్‌రాయ్ లార్డ్ రీడింగ్ ప్రభువు వీరి 'గోదావరిలోయ' అనే చిత్రాన్ని కొన్నారు 1924లో ఇంగ్లాండులోని వెంబ్లీలో జరిగిన ప్రతిష్ఠాకరమైన చిత్రకళా ప్రదర్శనలో 'కార్తీక పౌర్ణిమ' ప్రదర్శింపబడి ప్రముఖుల మన్ననల్ని పొందింది 'సిద్ధార్థుని రాగోదయం' అనే చిత్రం టొరాంటో నగరంలో ఏర్పాటు చేయబడిన చిత్రకళా ప్రదర్శనలో ప్రదర్శింపబడింది

'పుష్పాలంకరణ', 'గోపికాకృష్ణ', 'నందిపూజ', 'సిద్ధార్థుడు-యశోధర', 'ఊర్వశీ -అర్జున్', 'విరహారాధిక', 'గ్రీష్మ వెన్నెల సుందరి', 'కాంతియవార్ గొల్లపడుచు', 'అజంతా విహారం', 'అజంతా గుహలు', 'ఎల్లోరాగుహలు', 'భారతి', 'దేవాలయం' , 'రామవనవాసోన్ముఖం', 'అభిమన్య', 'భీమ', 'పాండవుల ధనుర్విద్యాభ్యాసం' , 'పత్తిసీమ', 'కృష్ణలీల', 'గొల్లభామలు', 'రాణిఅలంకరించుకొనుట' మున్నగు అనేక ఉత్తమ చిత్రాల్ని లిఖించిన చిత్రకళా బ్రహ్మ దామెర్ల రామారావుగారు

రామారావుగారి చిత్రాలు అనేక ప్రదర్శనల్లోను, బయట అమ్మగా, ఇతరులకు బహుకరించగా, కొన్ని చెదరిపోగా మిగిలినవి 34 తైలవర్ణచిత్రాలు, 129 నీటిరంగుల చిత్రాలు, 250 పెన్సిల్ స్కెచ్‌లు, ఇంకా 28 స్కెచ్ పుస్తకాలు, ట్రేస్‌లు రాజమండ్రిలోని రామారావు ప్రభుత్వ ఆర్టు గ్యాలరీలో పదిల పర్చబడ్డాయి [4]

అతి చిన్న వయస్సులోనే అద్భుతమైన కళాఖండాల్ని సృష్టించి, ప్రముఖుల ప్రశంసల్ని పొంది, ఆంధ్రచిత్రకళకు అంతర్జాతీయ ఖ్యాతిని సంపాదించి పెట్టిన దామెర్లవారు 28 సంవత్సరాల పిన్న వయస్సులోనే 1925 ఫిబ్రవరి 5వ తేదిన మశూచి తో మరణించారు

## అడివి బాపిరాజు.

ఆంధ్రదేశంలో ప్రఖ్యాత చిత్రకారుల్లో అడివి బాపిరాజుగారు అగ్రగణ్యులు వీరు పశ్చిమ గోదావరి జిల్లా 'సిరిపల్లి' గ్రామంలో 1895 అక్టోబరు 8వ తేదీన జన్మించారు 'కవి చిత్రకారుడు కాలేడు, చిత్రకారుడు కవి కాజాలడు' అన్న సుప్రసిద్ధాంగ్ల కవి జార్జి బెర్నార్డ్‌షా అభిప్రాయాన్ని తలక్రిందుల చేసి కవిచిత్రకారుడుగాను, చిత్రకారుడు కవిగాను కాగలడని నిరూపించిన మహోన్నత

4 ఆంధ్రచిత్రశిల్పులు - సుంకర చలపతిరావు , 1987, పు 2

కీర్తి తెలుగు దేశంలో ఒక్క బాపిరాజుగారికే దక్కింది వీరు కవితాశిల్పి మాత్రమే కాక చిత్ర శిల్పి కూడా ఆయన తెలుగుజాతి గర్వించదగ్గ చిత్రకారుడు, కవి వీరు కవుల్లో చిత్రకారులు, చిత్రకారుల్లో కవి రెండింటియందును సిద్ధహస్థులే

వీరు నరసాపురంలోనూ, బెజవాడలోనూ ఉన్నత విద్యాభ్యాసం చేసి రాజమహేంద్రవరం చేరి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ అయిన ఓస్వాల్డు జెన్నింగ్స్ కూల్డ్రే దొరగారి శిష్యులైనారు కూల్డ్రేగారు ప్రముఖ చిత్రకారులు, కవి, గాయకుడు బాపిరాజుగారితో పాటు దామెర్ల, కవికొండలగార్లు కూడా కూల్డ్రేగారి దగ్గర విద్యనభ్యసించారు కూల్డ్రేగారు శిష్యబృందంతో ఎప్పుడు కలకలలాడుతూ వుండేవారు శిష్యులకు భారతీయ చిత్రకళాక్షేత్రాల్ని చూపించి, భారతీయ చరిత్ర యొక్క సర్వరహస్యాల్ని కూలంకంగా చెప్పేవారు శిష్యులంటే కూల్డ్రేగారికి ఎనలేని ప్రేమ కనకనే తన 'సౌత్ ఇండియన్ అవర్స్' గ్రంధాన్ని "నాశిష్యులూ గురువులూ అయిన అడివి బాపిరాజు, దామెర్ల రామారావు, కవి కొండల వెంకటరావులకు వారి గురువూ శిష్యుడూ అయిన కూల్డ్రే' అని అంకితమిచ్చారు అడివి దామెర్లగార్లు చిత్రకళలో ప్రత్యేకమైన కృషిచేసి గురువుకు దగ్గ శిష్యులని పించుకున్నారు కవికొండల కలం పట్టి కావ్యసృష్టి చేశారు దామెర్ల వారు కుంచె పట్టి చిత్రసృష్టిచేశారు కలం కుంచా రెండూ పట్టి దృశ్యశ్రవణ ఆనందాలు కావించారు బాపిరాజు గారు రాజమండ్రి కళాశాల చదువు పూర్తికాగానే అమరశిల్పి ఛటోపాధ్యాయునిచేరి బందరు ఆంధ్రజాతీయ కళాశాలలో మూడు సంవత్సరాలు చిత్రకళా శిక్షణ పొందారు గుఱ్ఱం మల్లయ్య, కౌతారామమోహనశాస్త్రి, కౌతా ఆనందమోహనశాస్త్రి, చంద్రు బట్ల బాపిరాజు, చంద్రుబట్ల రామారావు గార్లు ఛటోపాధ్యాయ గారి శిష్యులే

వీరు అనేక జలవర్ణచిత్రాల్ని తైలవర్ణచిత్రాల్ని, రేఖా చిత్రాల్ని, పెన్సిల్ స్కెచ్‌ల్ని వేశారు బాపిరాజుగారి చిత్రలేఖనం ప్రపంచ విఖ్యాతి వహించిన దనుటకు డెన్మార్కు చిత్రకళా మందిరంలో అలంకరించియున్న 'శబ్దబ్రహ్మ' చిత్రం నిదర్శనం 'భాగవత పురుషుడు' తిరువాంకూరు రాజావారి పాలెస్‌లోనూ, 'సూర్యదేవుడు', బీహార్‌లోని కచ్‌రాజావారి పాలెస్‌లోను, 'ఆనందతాండవం' తిరువనంతపురం మ్యూజియంలోను పొందుపర్చబడ్డాయి వీరు చిత్రించిన

'శిక్కన' చిత్రానికి 1932లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రథమబహుమతి లభించింది. ఆ చిత్రం భీమవరంలోని బాపిరాజు గారింట్లో వుంది.

'వేణి భంగం' 1927 ''మేభారతి'' లోనూ, 'బృందావనగీత 1936-37 ఆంధ్రపత్రిక'' ఉగాది సంచికలోనూ 'ఉదయసంధ్యానృత్యం' 1940 నవంబరు భారతిలోనూ, ములుగుపాపరాయాధ్యులు' 1945 జనవరి భారతిలోనూ, 'మీరాబాయి' 1950 ఉగాది ఆంధ్రపత్రికలోనూ, 'అమ్మగారీయిళ్ళు - ధర్మలోగిళ్ళు' 'బిచ్చగత్తె చిత్రాలు 1951 ఆగస్టు భారతిలోనూ, 'స్వతంత్ర భారతి' ఆంధ్రపత్రిక సంవత్సరాది పత్రిక 1952 ఆగస్టు సంచిలోనూ ముద్రించబడ్డాయి. వీరు చిత్రించిన 'భారతి' చిత్రం ఒక సంవత్సరం పాటు 'భారతి' మాసపత్రికకు ముఖ తిలకంగా భాసించింది.

'పార్వతీ పరమేశ్వరులు' రావులపర్తి భద్రిరాజు గారింట్లోనూ 'రాధాకృష్ణ' బెజవాడ గోపాలరెడ్డి గారింట్లోనూ, 'శ్రీవెంకటేశ్వరులు' 'భీమవరంలో బాపిరాజుగారింట్లోను, 'సముద్రగుప్తుడు' అల్లాడి కృష్ణ స్వామయ్య గారింట్లోను ఉన్నాయి. 'సముద్రగుప్తుడు' వర్ణచిత్రం తెలుగు భాషా సమితి ప్రచురించిన విజ్ఞాన సర్వస్వం - తెలుగు సంస్కృతి నాల్గవ సంపుటిలో ముద్రితమైంది.

మృత్యుంజయ ఆయుర్వేద ఫార్మసి ప్రొప్రైటర్ గూడూరి నమశ్శివాయ గారింట్లోను 'మృత్యుంజయుడు', 'ధన్వంతరి', 'నటరాజు', 'శ్రీకంఠశివాచార్యులు' మొదలగు చిత్రాలు భద్రంగా వున్నాయి. 'శశికళ', 'శ్వేతతార', 'గౌరీశంకరులు', కిరాతార్జునీయం', 'సంధ్యానృత్యం', 'వరలక్ష్మి', 'కృష్ణవేణి', 'లక్ష్మీదేవి', 'దయాల్‌బాగ్' , 'నాగనృత్యం', 'స్వయంవరం', 'చక్షుకి', 'భిక్షకి', 'గౌతమబుద్ధుడు', మొదలైన చిత్రాలు బాపిరాజుగారి పెద్ద కుమార్తె శ్రీమతి రాధావసంత గారివద్ద వున్నాయి. వీరు బుద్ధాగమనం, 'ఊర్వశి', 'ధనుర్దాసు', 'గోధూళి', 'గంగిరెద్దు', 'నాగనృత్యం' , 'సాక్షి', 'విద్య - అవిద్య' 'బృందావనగీత', 'నివేదన', 'శ్రీలక్ష్మి', 'వరలక్ష్మి' ,'హిమాలయ సందేశం', 'భారతమాత' మొదలగు ఉన్నతమైన చిత్రాల్ని వేశారు.

విశ్వనాథ సత్యనారాయణగారి కిన్నెరసాని పాటలు, కోకిలమ్మ పెండ్లి పాటలకు, నండూరి సుబ్బారావు గారి ఎంకిపాటలకు, తమగీత సంపుటాలకు రేఖాచిత్రాలు వేశారు. ఇవికాక బాపిరాజుగారు ప్రముఖ సాహితీపరుల గ్రంథాల కొన్నింటికో ముఖచిత్రాల్ని చిత్రించారు.

వీరు పత్రికల్లో, ప్రచురించబడిన తమ కథలకు రేఖా చిత్రాలు వేశాడు. 1927 జనవరి 'భారతి'లో 'నాగరాజు' కథకు, 1935 జనవరి 'భారతి'లో 'హిమాలయరశ్మి' కథకు రేఖా చిత్రాలు వేశారు. 'నాగలి, భోగీరలోయ' కథలకురెండేసి చిత్రాలు, 'తూలికానృత్యం' కథకు ఒక చిత్రం వేశారు. 1927 మే 'భారతి'లో ప్రచురించిన వేవారి వారి కథ అతిధిదేవుడు'కు రేఖాచిత్రం వేశారు. అంతేకాక ఆంధ్రమహిళా సంఘంవారి 'ఆంధ్రమహిళ పత్రికకు 'రుద్రమదేవి' రేఖాచిత్రం ముఖచిత్రంగా వేశారు.

బాపిరాజుగారు కడలూరి జైలులో ఉన్నప్పుడు జైలు సూపరింటెండెంట్, జైలర్, ఖైదీలు, జైలు పరిసరాలు మొదలగు పెన్సిల్ స్కెచ్‌లు పదివేశారు. ఇవి శ్రీమతి రాధా వసంతగారి దగ్గర ఉన్నాయి. ద్వారం వెంకటస్వామినాయుడు వయోలిన్ కచ్చేరి, నాయుడు ఫిడేలు, తబల, హార్మోనియం, వాయిద్యాలవాళ్ళను పెన్సిల్‌స్కెచ్‌తో వేశారు. రాయప్ప దేవాలయంలోని నాగినీనృత్యం, సాలార్‌జంగ్ మ్యూజియంలోని నవాబుల హుక్కాముున్నగు ఎన్నో పెన్సిల్ స్కెచ్‌లు వేశారు. ఇంకనూ బాపిరాజుగారి బంధువుల దగ్గర స్నేహితుల దగ్గర ఎన్నో చిత్రాలు భద్రపరచబడ్డాయి.

మద్రాసు ప్రభుత్వం 1951లో సింహళం వెళ్ళి సిగీరియా కుడ్యచిత్రాల ప్రతుల్ని తీసుకురావలసిందిగా బాపిరాజుగారిని పంపించింది. సిలోన్‌కు వెళ్ళి సిగీరియా కుడ్యచిత్రాల్ని చిత్రించడానికి ఎంపిక చేసిన వారిలో బాపిరాజుగారు మొదటి వారు. సిగీరియా చిత్రకళాఖండాల ప్రతుల్ని మనదేశానికి తీసుకురావడం కోసం ప్రభుత్వం 3000 రూపాలయలకు ఒప్పందం కుదుర్చుకుంది. వీరు తనతో రాంభట్ల కృష్ణమూర్తి, పిలకాలక్ష్మీనరసింహమూర్తి, కోడూరి రామమూర్తి, ఎమ్. శ్రీనివాసులు నాయుడు గార్లను సింహళం తీసుకెళ్ళారు. సింహళంలో వీరు పదిహేను రోజులుండి అక్కడి కుడ్య చిత్రాల్ని పరిశీలించి మనదేశానికి పన్నెండు సిగీరియా చిత్రాల ప్రతుల్ని తెచ్చారు. ఈ పత్రికల్లో కొన్ని మద్రాసు గవర్నమెంట్ మ్యూజియంలో ఉన్నాయి. ఈసిగీరియా చిత్రాల ప్రతులు బాపిరాజుగారికి గల చిత్రకళా ప్రావీణ్యాన్ని చాటుతాయి. 'వీరు "సతీ అనసూయ,- 'ధృవవిజయము' ", 'మీరాబాయ్' సినీమాలకు కళాదర్శకత్వం వహించారు. మొట్టమొదటి ఆంధ్రచలన చిత్రానికి కళా దర్శకత్వం వహించిన ఘనత వీరికే దక్కుతుంది.

'తిక్కన' చిత్రానికి 1932లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రథమబహుమతి లభించింది. ఈ చిత్రం భీమవరంలోని బాపిరాజు గారింట్లో వుంది.

'వేణి భంగం' 1927 "మేభారతి" లోనూ, 'బృందావనగీత 1936-37 ఆంధ్రపత్రిక" ఉగాది సంచికలోనూ 'ఉదయసంధ్యానృత్యం' 1940 నవంబరు భారతిలోనూ, ములుగుపాపరాయాధ్యులు' 1945 జనవరి భారతిలోనూ, 'మీరాబాయి' 1950 ఉగాది ఆంధ్రపత్రికలోనూ, 'అమ్మగారేయిళ్ళు - ధర్మలోగిళ్ళు' 'బిచ్చగత్తె చిత్రాలు 1951 ఆగస్టు భారతిలోనూ, 'స్వతంత్ర భారతి' ఆంధ్రపత్రిక సంవత్సరాది పత్రిక 1952 ఆగస్టు సంచిలోనూ ముద్రించబడ్డాయి. వీరు చిత్రించిన 'భారతి' చిత్రం ఒక సంవత్సరం పాటు 'భారతి' మాసపత్రికకు ముఖ తిలకంగా భాసించింది.

'పార్వతీ పరమేశ్వరులు' రావులపర్తి భద్రిరాజు గారింట్లోనూ 'రాధాకృష్ణ' బెజవాడ గోపాలరెడ్డి గారింట్లోనూ, 'శ్రీవెంకటేశ్వరులు' 'భీమవరంలో బాపిరాజుగారింట్లోను, 'సముద్రగుప్తుడు' అల్లాడి కృష్ణ స్వామయ్య గారింట్లోను ఉన్నాయి. 'సముద్రగుప్తుడు' వర్ణచిత్రం తెలుగు భాషా సమితి ప్రచురించిన విజ్ఞాన సర్వస్వం - తెలుగు సంస్కృతి నాల్గవ సంపుటిలో ముద్రితమైంది.

మృత్యుంజయ ఆయుర్వేద ఫార్మసి ప్రొప్రైటర్ గూడూరి నమశ్శివాయ గారింట్లోను 'మృత్యుంజయుడు', 'ధన్వంతరి', 'నటరాజు', 'శ్రీకంఠశివాచార్యులు' మొదలగు చిత్రాలు భద్రంగా వున్నాయి. 'శశికళ', 'శ్వేతతార', 'గౌరీశంకరులు', కిరాతార్జునీయం', 'సంధ్యానృత్యం', 'వరలక్ష్మి', 'కృష్ణవేణి', 'లక్ష్మీదేవి', 'దయాల్‌బాగ్' , 'నాగనృత్యం', 'స్వయంవరం', 'చక్షుకి', 'భిక్షకి', 'గౌతమబుద్ధుడు', మొదలైన చిత్రాలు బాపిరాజుగారి పెద్ద కుమార్తె శ్రీమతి రాధావసంత గారివద్ద వున్నాయి. వీరు బుద్ధాగమనం, 'ఊర్వశి', 'ధనుర్దాసు', 'గోధూళి', 'గంగిరెద్దు', 'నాగనృత్యం' , 'సాక్షి', 'విద్య - అవిద్య' 'బృందావనగీత', 'నివేదన', 'శ్రీలక్ష్మి', 'వరలక్ష్మి' ,'హిమాలయ సందేశం', 'భారతమాత' మొదలగు ఉన్నతమైన చిత్రాల్ని వేశారు.

విశ్వనాథ సత్యనారాయణగారి కిన్నెరసాని పాటలు, కోకిలమ్మ పెండ్లి పాటలకు, నండూరి సుబ్బారావు గారి ఎంకిపాటలకు, తమగీత సంపుటాలకు రేఖాచిత్రాలు వేశారు. ఇవికాక బాపిరాజుగారు ప్రముఖ సాహితీపరుల గ్రంథాల కెన్నింటికో ముఖచిత్రాల్ని చిత్రించారు.

వీరు పత్రికల్లో, ప్రచురించబడిన తమ కథలకు రేఖా చిత్రాలు వేశారు. 1927 జనవరి 'భారతి'లో 'నాగరాజు' కథకు, 1935 జనవరి 'భారతి'లో 'హిమాలయరశ్మి' కథకు రేఖా చిత్రాలు వేశారు. 'నాగలి, భోగీరలోయ' కథలకురెండేసి చిత్రాలు, 'తూలికానృత్యం' కథకు ఒక చిత్రం వేశారు. 1927 మే 'భారతి'లో ప్రచురించిన వేవారి వారి కథ అతిధిదేవుడు'కు రేఖాచిత్రం వేశారు. అంతేకాక ఆంధ్రమహిళా సంఘంవారి 'ఆంధ్రమహిళ పత్రికకు 'రుద్రమదేవి' రేఖాచిత్రం ముఖచిత్రంగా వేశారు.

బాపిరాజుగారు కడలూరి జైలులో ఉన్నప్పుడు జైలు సూపరింటెండెంట్, జైలర్, ఖైదీలు, జైలు పరిసరాలు మొదలగు పెన్సిల్ స్కెచ్‌లు పదివేశారు. ఇవి శ్రీమతి రాధా వసంతగారి దగ్గర ఉన్నాయి. ద్వారం వెంకటస్వామినాయుడు వయోలిన్ కచ్చేరి, నాయుడు ఫిడేలు, తబల, హార్మోనియం, వాయిద్యాలవాళ్ళను పెన్సిల్‌స్కెచ్‌తో వేశారు. రాయప్ప దేవాలయంలోని నాగినీనృత్యం, సాలార్‌జంగ్ మ్యూజియంలోని నవాబుల హుక్కాయున్నగు ఎన్నో పెన్సిల్ స్కెచ్‌లు వేశారు. ఇంకనూ బాపిరాజుగారి బంధువుల దగ్గర స్నేహితుల దగ్గర ఎన్నో చిత్రాలు భద్రపరచబడ్డాయి.

మద్రాసు ప్రభుత్వం 1951లో సింహళం వెళ్ళి సిగీరియా కుడ్యచిత్రాల ప్రతుల్ని తీసుకురావలసిందిగా బాపిరాజుగారిని పంపించింది. సిలోన్‌కు వెళ్ళి సిగీరియా కుడ్యచిత్రాల్ని చిత్రించడానికి ఎంపిక చేసిన వారిలో బాపిరాజుగారు మొదటి వారు. సిగీరియా చిత్రకళాఖండాల ప్రతుల్ని మనదేశానికి తీసుకురావడం కోసం ప్రభుత్వం 3000 రూపాలయలకు ఒప్పందం కుదుర్చుకుంది. వీరు తనతో రాంభట్ల కృష్ణమూర్తి, పిలకాలక్ష్మీనరసింహమూర్తి, కోడూరి రామమూర్తి, ఎమ్. శ్రీనివాసులు నాయుడు గార్లను సింహళం తీసుకెళ్ళారు. సింహళంలో వీరు పదిహేను రోజులుండి అక్కడి కుడ్య చిత్రాల్ని పరిశీలించి మనదేశానికి పన్నెండు సిగీరియా చిత్రాల ప్రతుల్ని తెచ్చారు. ఈ పత్రికల్లో కొన్ని మద్రాసు గవర్నమెంట్ మ్యూజియంలో ఉన్నాయి. ఈసిగీరియా చిత్రాల ప్రతులు బాపిరాజుగారికి గల చిత్రకళా ప్రావీణ్యాన్ని చాటుతాయి. 'వీరు "సతీ అనసూయ,- 'ధృవవిజయము' ", 'మీరాబాయ్' సినీమాలకు కళాదర్శకత్వం వహించారు. మొట్టమొదట ఆంధ్రచలన చిత్రానికి కళా దర్శకత్వం వహించిన ఘనత వీరికే దక్కుతుంది.

ఆంధ్రజాతి గర్వించదగ్గ చిత్రకళాఖండాల్ని ఎన్నో సృష్టించి అత్యుత్తమ చిత్రకారుడుగా పేరు సంపాదించారు బాపిరాజుగారు వీరి చిత్రకళా ప్రతిభ పరాకాష్టనందుకుంది అందుకే "బాపిరాజుగారికి చిత్రకళ పిలిస్తే పలికే దివ్యశక్తి అని నా నమ్మకం" అని గూడూరి నమశ్శివాయగారు అన్నారు ఇది అక్షరాల నిజం దేశవిదేశాల్లో అఖండ ఖ్యాతి నార్జించి పెట్టిన మహోన్నత చిత్రకళాఖండాల్ని సృష్టించిన చిత్రశిల్పి రాజుగారు వీరు 1952 సెప్టెంబరు 22వ తేదిన చనిపోయారు

## వరదా వెంకటరత్నం.

ఆంధ్రచిత్రకళా రంగంలో అగ్రశ్రేణికి చెందిన చిత్రకారుల్లో వరదా వెంకటరత్నంగారు ఒకరు వీరు విశాఖపట్నం జిల్లా అలమండగ్రామంలో అమ్మడు, సూర్యనారాయణ అనే ఆదర్శదంపతులకు 1895 అక్టోబరు 10వ తేదిన జన్మించారు

వెంకటరత్నంగారు వీరేశలింగంగారి స్కూల్‌లో మెట్రిక్ పాసయ్యారు చిన్నతనం నుంచి చిత్రకళ అంటే వీరికి మక్కువ, పిన్నవయస్సులో 'రాయ్' దగ్గర శిష్యుడుగా ఉండి చిత్రకళలో ప్రావీణ్యాన్ని సంపాదించి మంచి చిత్రకారుడనిపించుకున్నారు మునిసిపల్ చైర్మన్ జయరామస్వామి కూర్ల్డ్‌గార్ల ప్రోత్సాహంతో 1914లో మునిసిపల్ గరల్స్ స్కూల్‌లో డ్రాయింగ్ మాష్టారుగా చేరారు తర్వాత 1920లో వీరు గవర్నమెంటు కాలేజీలో డ్రాయింగ్ మాష్టారుగా పనిచేశారు

రాజమండ్రిలోని ఇంజరపు వీరేశలింగం గారి కూతురు పాపాయమ్మను వీరు వివాహం చేసుకున్నారు కొంత కాలం తర్వాత ఉబ్బసవ్యాధిచే తీవ్ర అనారోగ్యానికి గురిఅయ్యారు అప్పుడు వీరి శిష్యుల్లో ముఖ్యుడైన బంగారు వరాహ నరసింహరావు గారు, తమ గురువుగారిని మద్రాసు, బెంగుళూరు తీసుకువెళ్ళి జబ్బును నయంచేయించారు వీరికి ఇద్దరు మగపిల్లలు కలిగాక 1926లో భార్య పాపాయమ్మ మశూచి వ్యాధివల్ల ఆకస్మాత్తుగా చనిపోయింది ఇదే సంవత్సరంలో ఇద్దరు మగపిల్లలు కూడా చనిపోయారు భార్యా వియోగంతో పాటు కడుపుకోత అనుభవించారు రత్నంగారు

1922లో దామెర్లవారు స్థాపించిన ఆంధ్రా సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్‌లో సభ్యుడుగా వీరు చేరారు సుప్రసిద్ధ చిత్రకారులు దామెర్ల రామారావుగారి మీద

ఉన్న అభిమానంతో వీరు రామారావు ఆర్టు గ్యాలరీ అనే పేరుతో 1925లో చిత్రప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు నాటి నుంచి నేటి వరకు ఆ కళాశాల రాజమండ్రికే గొప్ప కళాకేంద్రంగా పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టిందనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి కాదు

దామెర్ల వారిచే నెలకొల్పబడిన రామారావు స్కూలు ఆఫ్ ఆర్ట్సుకు రత్నం గారు సుమారు నాలుగు దశాబ్దాలు ప్రిన్సిపాల్‌గా ఉంటూ ఎనలేని సేవ చేసి చిత్రకళారంగంలో ఎంతో మందికి శిక్షణ నిచ్చి వందలాది శిష్యుల్ని తయారు చేసిన ఉత్తమ చిత్రకారులు రత్నంగారు

వీరి చిత్రాలు 1925 ఏప్రిల్, 'భారతిలోను, 1927 నవంబరు 'భారతి'లోను, 1931 జనవరి భారతిలోను, 1933 అక్టోబరు భారతిలోను ప్రచురించబడ్డాయి దేశవిదేశాల్లో పేరు ప్రఖ్యాతులు గడించిన గొప్ప చిత్రకారులురత్నంగారు వీరి చిత్రాలు అనేక ప్రదర్శనల్లో ప్రదర్శింపబడి ఎన్నో బహుమతులు పొందాయి వీరు చిత్రించిన 'నటరాజు', 'కైలాసనాథుడు', అనే రెండు చిత్రాలు లండన్‌లోని వెంబ్లిలో ప్రదర్శించబడి ప్రముఖుల ప్రశంసల్ని పొందాయి మైసూరు మహారాజావారు, సాలార్‌జంగ్ బహదూర్, సి డబ్ల్యూ ఇ కాటన్‌లు వీరి చిత్రాల్ని ఎక్కువ ఖరీదుకు కొన్నారు సౌత్ కెన్సింగ్ టౌన్‌లో చిత్రకళా ప్రదర్శన 1937లో బ్రిటిషు ప్రభుత్వంవారు అనేక దేశాల నుండి ఎన్నిక చేసిన పన్నెండు చిత్రాల్లో రత్నంగారి చిత్రం ఒకటి

వీరి చిత్రాల్లో ప్రముఖమైనవి 'విరహిణి', 'విలాసిని', సైరంధ్రి, 'దమయంతి' , అజంతాసుందరి', 'వసంతం', 'విశాగమనం', 'గంధర్వులు', ఎల్ డి ఫీల్డు, సముద్రుడు,'కిరాతుడు', 'మురళిపిలుపు', 'గోపీకృష్ణ', 'బ్రహ్మ', 'విష్ణువు', 'శివకల్యాణం', 'దేవదాసు', 'విద్యాధరి', 'ట్విలిట్', 'స్ప్రింగ్', 'విశ్వామిత్ర తపోభంగం' , 'దశరథక్షీరభంగం', 'గంధర్వశాపవిమోచనం', 'గోదావరి ఘాట్', ' ద్రాక్షారామ దేవాలయం', మొదలైన ఎన్నో ఉన్నత చిత్రాల్నేగాక స్కెచ్‌లు, ప్రకృతి దృశ్యాలు లెక్కలేనన్ని ఉన్నాయి వీరి చిత్ర కళాకృషి అపూర్వమైంది

1962లో రాజమండ్రి పురప్రముఖులు అందరూ కలిసి నాలుగువేల రూపాయలు సేకరించి ప్రేమతో రత్నంగారికి ఇచ్చారు ఆ డబ్బును తన

స్వంతానికి వినియోగించుకోక తిరిగి స్కూల్‌కే ఇచ్చిన నిస్వార్థ కళాపిపాసి వరదా వెంకట రత్నంగారు వీరు 1963లో అక్టోబరు 11వ తేదిన అమరులవడం తెలుగుజాతికి తీరనిలోటు

## వరహగిరి వెంకట భగీరది

ప్రకృతి దృశ్యాల్ని ఎన్నో చిత్రించి ప్రజల మన్ననల్ని పొందిన ప్రతిభావంతులైన సుప్రసిద్ధ చిత్రకారులు వరహగిరి వెంకట భగీరథిగారు వీరి జననం 1901 జులై 21వ తేది విశాఖపట్నంజిల్లా అనకాపల్లి దగ్గర మామిడి పాలెం గ్రామంలో పుట్టారు చిన్నతనంలో వీరికి ప్రఖ్యాత చిత్రకారులు దామెర్ల రామారావు గారితో మంచి పరిచయం ఏర్పడింది 'ఆంధ్రాసొసైటీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్'లో సభ్యుడిగా కూడా ఉన్నారు తర్వాత సర్ జె జె స్కూలు ఆఫ్ ఆర్ట్స్ బొంబాయిలో చిత్రకళ నేర్చుకున్నారు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఒక స్కూలులో డ్రాయింగ్ మాష్టారుగా చేరారు

ఆంధ్ర చిత్రకళా రంగంలో ప్రకృతి చిత్రరచనలో వీరికి సాటి ఎవ్వరూ లేరు తెలుగు ప్రకృతి చిత్రకళలో ఈయన పరచినది పూలబాట ప్రాక్ ప్రతీచీచిత్ర సంప్రదాయాల మధ్య ఈయన చిత్రరచనా మార్గం ఒక మహాసేతువు లాంటిది ఇట్టి సమన్వయ మార్గం అన్వేషించి చిత్రకళలో ఉత్తమమైన కృషి సల్పిన ఆధునిక భారతీయ చిత్రకారులు అరుదు ప్రకృతి చిత్ర రచనలో ఈయన కాయనే సాటి కైలాసశిఖరంపై సాంద్రనీలపు చదలపై ఒరసుకొని విహరించే గంభీర భావాల్ని చిత్రరచనలో పొందుపర్చిన ప్రతిభావంతులు చిత్రాల్లో మంచు తెరలు, గులకరాళ్ళపై పచ్చికపై ఒదిగి శయనించిన నీహార తుషారాలు, నిత్యయౌవనంతో మెరిసిపోయే వర్ణికాభంగం ప్రకృతి చిత్రరచనలో ఈయన పరిపూర్ణ ప్రజ్ఞాపారవాన్ని చెప్పక చెబుతాయి సంధ్యారాగం చదలపై అటు మునిమాపు ఇటు నుంచి లేత వెన్నెల ప్రదోషకాల యందలి ప్రశాంతత, ఎన్నో భావాలు రచనా సంవిధానంలో ఎంతోనైపుణ్యాన్ని చూచి అనేక మంది రసజ్ఞులు మెచ్చుకొన్నారు చిత్రకారులు నిర్విణ్ణులయ్యారు అంతకళా వైదగ్ధ్యం నెరపిన కళాతపస్వి భగీరథిగారు వరదా

వెంకటరత్నంగారు అన్నట్లు దక్షిణ భారతానికే ఈయన ఏకైక ప్రకృతి చిత్రకారులు ప్రకృతి చిత్రకళలో ఈయన సలిపిన కృషి అనన్యమైంది [5]

భగీరథిగారు కళద్వారా లోకానికిచ్చిన దివ్య సందేశం ప్రేమ - ప్రశాంతి రష్యాలో విశ్వమానవతకు శాంతి సందేశాన్ని కళలో ఆవిర్భవింపచేసిన చిత్రకారుడు నికలస్‌కోరిక్ మహాశయుడు ఈ ఇద్దరు చిత్రకారుల చిత్ర సృష్టి శాంతి సందేశాత్మక మైందని నాయూహ. ఈయన విటెంపరావర్ణాలు భగీరథిగారి వినీటి రంగుల్లో ట్రాన్సిపరెంటు వర్ణాలు ఇద్దరి కళాదృష్టిలోనూ వాస్తవికత కనబడుతుంది ఆధ్యాత్మిక సందేశాలు నిండి ఉంటాయి ఇద్దరూ ప్రకృతి చిత్రకారులే ఈయన జన్మించింది రష్యా దేశం ఈయనది భారతదేశం దేశలు వేరైనా కళా దర్శాలు ఒక్కటే 'అల్లా' అనే చిత్ర రచనలో భగీరథిగారు ఎక్కడా వికలస్‌రోరిక్ రచనా మార్గాన్ని అనుసరించలేదు ఒకరిబొమ్మలు చూస్తూంటే ఇంకొరి చిత్రాలు స్ఫురించవు [6]

వీరు 'గిరిదుర్గం' 'హిల్‌పోర్ట్' ఇన్‌మిస్ట్', 'వేసైడ్', 'రాక్‌ఫ్యామిలి', 'దిస్పిరిచువల్ పవర్ హవుస్ ఆఫ్ బెజవాడ', 'మొగల్ రాజపురం', 'మొగల్ రాజపురం హిల్ సైడ్' మున్నగు మహోన్నతమైన చిత్రాల్ని వేశారు రాజమండ్రిలో జరిగిన అఖిల భారతీయ చిత్రకళా ప్రదర్శనలో వీరి చిత్రాలు ప్రదర్శించబడ్డాయి 1951 ఫిబ్రవరి 27వ తేదిన మద్రాసులోని 'సౌత్‌ఇండియా సొసైటీ ఆఫ్ సెయింటర్స్' వారు భగీరథిగారి ఏభై ఉత్తమ చిత్రాల్ని ఏడురోజులు పాటు ప్రదర్శనను నిర్వహించారు

1950లో భగీరథిగారి భార్య రత్నమాణిక్యంగారు అకాలమరణం చెందారు వీరు భరింపరాని బాధను అనుభవించి ఆమె చనిపోయిన రెండురోజుల్లోనే 1950 నవంబర్ 19వ తేదిన భగీరథిగారు మరణించారు

## సి ఎన్ వెంకటరావు

తెలుగు చిత్రకళారంగంలో మహోన్నతమైన చిత్రాల్ని చిత్రించి చిత్రకళా ప్రియుల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకొన్న ప్రఖ్యాత

5 ప్రఖ్యాత ఆధునిక ఆంధ్రచిత్రకారుని అస్తమయం - పిలకా లక్ష్మీనరసింహమూర్తి,, భారతి, 1950, మార్చి

6 పైదే

చిత్రకారులు సి ఎన్ వెంకటరావు గారు వీరు నారాయణరావు, సత్యభామా భాయి పుణ్యదంపతులకు 1885లో అనంతపురంలో జన్మించారు రావుగారి విద్యాభ్యాసం అనంతపురం, వేలూరు, నెల్లూరుల్లో జరిగింది చిన్న వయస్సు నుంచి వీరికి చిత్రకళ అంటే ప్రాణం ప్రారంభంలో ఆంజనేయుని చిత్రాన్ని ఎక్కువగా చిత్రించేవారు వీరు మచిలీపట్నంలో మూడు సంవత్సరాలుపాటు చిత్రకళలో శిక్షణ పొంది యోగ్యతా పత్రాన్ని పొందారు అనంతపురంలోని పురపాలక ఉన్నత స్కూల్‌లో చిత్రకళాధ్యాపకులుగా కొంతకాలం పనిచేశారు తర్వాత పెనుకొండ బోర్డు ఉన్నత స్కూల్‌లో చిత్రకళాధ్యాపకులుగా చేరారు

వెంకటరావు గారికి చిత్ర రచనలో టి యల్ ఆర్ చంద్రన్ ఐ పి యస్ గారు ఎంతగానో ప్రోత్సాహించి సహాయ సహకారాలు అందించారు వీరి ప్రోద్బలం వల్లే రావుగారు మద్రాసు వెళ్ళి గొప్ప చిత్రకారులైన దీవే ప్రసాద్‌రాయ్ చైదరిగారి దగ్గర చిత్రకళను క్షుణ్ణంగా నేర్చుకున్నారు బొంబాయి, కలకత్తా, లాహోరుల్లోని చిత్రకళాశాలల్ని సందర్శించి అక్కడిచిత్ర కళారీతుల్ని తెలుసుకొన్నారు పెనుకొండ, లేపాక్షి, తాడిపత్రి విజయనగరం, మొదలగు కళాక్షేత్రాల్ని సందర్శించి అందులోని కళా ప్రావీణ్యతను ఆకళింపుచేసుకొన్న ఉత్తమ చిత్రకారులు రావుగారు

వీరి చిత్రాలు దేశ విదేశాల్లో ప్రదర్శించబడి ప్రముఖుల మన్ననల్ని పొందాయి అమెరికా, ఇంగ్లాండు, జర్మనీ, జపాన్, మొదలైన దేశాల్లో వీరి చిత్రాలున్నాయి హైదరాబాదు సాలార్‌జంగ్ మ్యూజియంలో రావుగారి చిత్రాలు చోటు చేసుకొన్నాయి వీరి 'గౌతమి అవతరణం' అనే చిత్రం భారత రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గారికి బహుకరించబడింది

రావుగారు మొదట్లో తైలవర్ణ చిత్రాల్ని చిత్రించేవారు వీరి తొలితైలవర్ణ చిత్రం 'ధ్రువ నారాయణ', 'శ్రీరామ పట్టాభిషేకం', 'లంకిణీ సంహారం', 'కురు క్షేత్రం', 'హరిహరులు', మొదలగు తైలవర్ణ చిత్రాల్ని వీరు వేశారు

'కాపుపడుచు', 'సుగాలిపడుచు', 'నాగకన్య', 'మేరీ', 'తత్పరిత', 'శాంతిపుష్పము', శ్రీరాముడు - ఉడత', 'జటాయు మరణం', 'శివకుటుంబ నృత్యం', 'గౌరీశంకరుడు', 'అర్ధనారీశ్వరుడు', 'రతీమన్మధుడు', 'కళాజననం', 'గానజననం', 'దైవాయతనం', 'ద్వైతాద్వైతాప్రేమతత్త్వం' మున్నగు ఎన్నో ఉత్తమ చిత్రాల్ని వేసిన సుప్రసిద్ధ చిత్రకారులు రావుగారు

పెనుకొండలో విజయనగర చిత్రకళాశాలను ఒకదానిని స్థాపించి ఎంతోమందికి చిత్రకళలో శిక్షణ ఇచ్చిన గొప్ప చిత్రకారులు వెంకటరావుగారు వీరు 1940లో పరమపదించారు

## చామకూర భాష్యకార్లురావు.

అగ్రశ్రేణి చిత్రకారుల్లో చామకూర భాష్యకార్లు రావుగారు ఒకరు వీరు 1896లో గుల్బర్గాలోని గంజేటిలో పుట్టారు రావుగారు నాల్గవతరగతి వరకు రాజమండ్రిలోని నేషనల్ హైస్కూల్‌లో చదివారు తర్వాత 'రాయ్' దగ్గర శిష్యుడుగా ఉండి చిత్రకళలో మర్మాలు తెలుసుకొన్నారు పిఠాపురం మహారాజావారి సహాయ సహకారాలతో సర్ జె జె స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ బొంబాయిలో 1916 నుంచి 1921 వరకు చిత్రకళ నభ్యసించారు తర్వాత ఇదే స్కూల్‌లో చిత్రకళాధ్యాపకులుగా పనిచేశారు

వీరు చిత్రించిన 'ఇన్‌ఉడ్స్ ఆఫ్ గాడ్ రియలైజేషన్ అనే చిత్రాన్ని ప్రిన్స్ ఆఫ్‌వేల్స్ మ్యూజియంవారు ఎక్కువ ఖరీదుకు కొన్నారు వీరి 'పాదరక్షలు' చిత్రం కూర్లేగారి మన్ననల్ని పొందింది వీరు గాంధీజీని దర్శించి ఆయన చిత్రాన్ని అద్భుతంగా వేసి ఆయన ప్రశంసల్ని పొందారు రావుగారు మూర్తి చిత్రరచనలో ఆరితేరారు వీరి 'బాలగంగాధర తిలక్' చిత్రం రాజమండ్రి మ్యూజియంలోనూ, టౌనుహాలులో కందుకూరి వీరేశలింగం, చిలకమర్తి లక్ష్మీనరసింహం' చిత్రాలు ప్రదర్శించబడ్డాయి చామకూర గారు 1971 జనవరి 21వ తేదిన స్వర్గస్థులయ్యారు

## అంకాల వెంకటసుబ్బారావు

ఆంధ్ర దేశంలో ప్రఖ్యాతిగాంచిన చిత్రకారుల్లో అంకాల వెంకటసుబ్బారావుగారు ఒకరు వీరు 1901 జూన్ 1వ తేదిన రాజమండ్రిలో జన్మించారు సుబ్బారావుగారు చిత్రకళలో డిప్లమో సంపాదించి చిత్రకళాధ్యాపకులుగా కొంతకాలం పనిచేశారు భీమవరంలో ఎ వి ఎస్ స్కూల్‌ఆఫ్ ఆర్ట్స్‌ను స్థాపించి ఎంతోమందికి చిత్రకళలో శిక్షణనిచ్చారు

వీరు చిత్రించిన పగటికల' అనే చిత్రం మాస్కోలోని నేషనల్ ఆర్ట్ మ్యూజియంలో చోటు చేసుకుంది రష్యా, చైనా, జపాన్, లండన్, ఈజిప్టు,

ఇరాన్, టర్కీ, బర్మా, ఆస్ట్రేలియా, పోలెండు మున్నగు దేశాల్లో వీరి చిత్రాలు ప్రదర్శించబడి ప్రముఖుల ప్రశంశల్ని పొందాయి వీరి చిత్రాలు తిరువాన్కూర్ ఆర్ట్ గ్యాలరీలోనూ, తిరువనంతపురం చిత్రాలయంలోను, ఢిల్లీలోని నేషనల్ మ్యూజియంలోను, బొంబాయి ఆర్ట్‌సొసైటీలోను ఉన్నాయి

సుబ్బారావుగారు చిత్రించిన 'నాగార్జున' 'డేగ్రీమ్', శ్రీకృష్ణ అన్వేషణ', 'అస్పృశ్యతనివారణ', మొదలగు చిత్రాలు ప్రదర్శనలో ప్రదర్శింపబడి బహుమతులు పొందాయి 'శ్రీమహావిష్ణువు', 'హరబాత్', 'అప్సర', చిత్రాలు బెంగుళూర్ మైసూరుల్లో ప్రదర్శించబడ్డాయి ఈ రెండు చిత్రాలు మైసూరు మహారాజుగారి ఇంట్లో పొందుపరచబడ్డాయి 'తక్షకుడు', 'అమృతసర్' వంటి మంచి చిత్రాల్ని చిత్రించిన గొప్పచిత్రకారులు వీరు

భీమవరంలోని అంకాల ఆర్ట్ అకాడమీకి అధ్యక్షులుగాను, విజయవాడలో ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్సుకు ఉపాధ్యక్షులుగాను, ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీలో కార్యవర్గ సభ్యులుగానూ, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీలో సభ్యుడుగాను ఉండి అపారమైన కళాసేవ చేసిన ఉత్తమ చిత్రకారులు సుబ్బారావుగారు వీరు 1970లో తుదిశ్వాసవిడిచారు

## కౌతా రామమోహనశాస్త్రి:

సుప్రసిద్ధ చిత్రకారుల్లో కౌతారామమోహనశాస్త్రిగారు ఒకరు వీరు 1906లో కృష్ణాజిల్లా లోని మచిలీపట్నంలో కౌతారామశాస్త్రి, శేషమ్మ ఆదర్శదంపతులకు ముద్దుబిడ్డ శాస్త్రిగారు బందరు జాతీయ కళాశాలలో ప్రమోదకుమార్ ఛటర్జీ గారి దగ్గర నాలుగు సంవత్సరాలు చిత్రకళను అభ్యసించారు తర్వాత వీరు ఇంగ్లాండులోని రాయల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్సులో ప్రొఫెసర్ మాల్కోమ్ అస్బార్న్, సర్‌యంరోతెన్ స్టీన్ దగ్గర శిక్షణ పొందారు కొంతకాలం కావలిలోను, జవహార్ భారతిలోను అధ్యాపకులుగా పనిచేశారు

1933లో ప్రచురించిన వాల్మీకి రామాయణ సంస్కృత గ్రంథంలో శాస్త్రిగారు పదిహేడు తైలరంగు చిత్రాల్ని అతి చక్కగా చిత్రించి ప్రముఖుల మన్ననల్ని పొందారు వీరు 1964లో పదునాలుగు మంది మహనీయుల చిత్రాల్ని పుస్తక

రూపంలో ప్రచురించారు తనతమ్ముడైన కౌతా ఆనందమోహనశాస్త్రిగారి కళా ప్రావీణ్యాన్ని చాటిచెప్పేటందుకు 1975లో కలర్ఇన్ లైఫ్ అనే పుస్తకాన్ని ప్రచురించారు ఆంధ్రవిశ్వవిద్యాలయం 'ఎంబ్లమ్'ను రూపొందించిన గొప్ప చిత్రకారులు శాస్త్రిగారు

కెనడా, లండన్, న్యూయార్క్ దేశాల్లో వీరి చిత్రాలు పొందుపర్చబడ్డాయి వీరు చిత్రించిన మహాత్మాగాంధీ, పటేలు చిత్రాలు రాష్ట్రపతి భవనంలోను, ప్రధాని సచివాలయంలోను చోటు చేసుకున్నాయి

కౌతావారి నీటి రంగు చిత్రాలు, డ్రైపాయింట్ ఎచ్చింగ్స్ ప్రముఖుల ప్రశంసల్ని పొందాయి 'నిరీక్షణ', 'సరస్వతి', 'విన్‌డో', 'సూసైడ్', 'పాయింట్', 'ది ఓల్డ్‌ట్రీ', 'హోస్టల్స్', 'మెడిటేషన్', మొదలగు చిత్రాలు డ్రైపాయింట్ ఎచ్చింగ్స్‌లో వేసినవి వీరు 'బర్డ్స్', 'కాశ్మీరుగర్ల్, ట్రఫాల్ గర్‌స్కొయర్', 'డిసేబిల్డ్ బెగ్గర్' 'హాలెన్‌డాన్', 'ఆపిల్‌సెల్లర్', వంటి ఉత్తమ చిత్రాల్ని ఎన్నో చిత్రించి మంచి చిత్రకారులు అనిపించుకొన్నారు వీరు 1976లో ఇహలోక యాత్ర చాలించార-

## కౌతా ఆనందమోహనశాస్త్రి

చిత్రకళా రంగంలో ఖ్యాతి గడించిన చిత్రకారులు కౌతా ఆనందమోహనశాస్త్రిగారు వీరు కృష్ణాజిల్లా లోని మచిలీపట్నంలో 1908 జనవరి 8వతేదిన పుట్టారు శాస్త్రిగారు బందరు జాతీయ కళాశాలలో ఛటర్జీ గారి దగ్గర నాలుగు సంవత్సరాలు చిత్రకళలో శిక్షణ పొందారు 1927లో మైసూరులోని సుప్రసిద్ధ చిత్రకారులు వెంకటప్పయ్యగారివద్ద రెండేళ్ళు విద్యనభ్యసించారు 1930లో అహమ్మదాబాదులోని అంబాలా సారాబాయి కళాశాలలో చిత్రకళాధ్యాపకులుగా నియమితులై 1934 వరకు పనిచేశారు

శాస్త్రిగారు చిత్రించిన చిత్రాల్లో 'శ్రీకృష్ణుడు', 'సతీశివులు', 'వరూధినీ ప్రవరులు', 'ఏకలవ్యుడు', 'తిక్కనసోమయాజి', 'గొల్లపిల్ల', 'అజంతానర్తకి' ,'గ్రామవీధి', 'సంతనుండి', 'లోయలోవటవృక్షం', మున్నగునవి ప్రముఖమైన చిత్రాలు వీరు 1940 మే 21వ తేదిన ప్లూరసి వ్యాధితో తనువుచాలించారు.

## మొక్కపాటి కృష్ణమూర్తి:

చిత్రరచనలో సిద్ధహస్తులు మొక్కపాటి కృష్ణమూర్తిగారు వీరు పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు దగ్గర వసంతవాడ గ్రామంలో 1910 ఆగస్టు 17వ తేదిన జన్మించారు కాకినాడ పి ఆర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివారు తర్వాత 1934లో మద్రాసు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో చేరి దేవీ రాయ్‌చౌదరి గారి దగ్గర చిత్రకళను నేర్చుకున్నారు

"మొక్కపాటి చిత్రాలను నాలుగు విభాగాలుగా విడదీసి చూడవచ్చును లినోకట్స్, ప్రకృతి దృశ్యచిత్రాలు, పల్లెటూరి జీవనదృశ్యాలు, ప్రాచీన గాధలకు చేసిన రూపకల్పనలు, ఇవిగాక వందల సంఖ్యలో 'స్టడీ స్కెచెస్' అనబడే రేఖా చిత్రాలున్నాయి 'మడినీళ్లు' అనే చిత్రంలో తెలుగు దేశపు గ్రామీణ వాతావరణంలో నిత్యం ఎదురయ్యే ఒక సాధారణ దృశ్యాన్ని రేఖలలో రంగులతో చిరస్మరణీయంచేశారాయన 'ఊరి బయట' అనే మరో చిత్రంలో ప్రకృతిని క్రొత్త కోణం నుంచి దర్శింపచేశాడాయన"[7]

'ఆంధ్రప్రభ' దినపత్రికలో భాగవత పురాణంలోని వివిధ ఘట్టాలకు రూపకల్పనచేస్తూ రమణీయంగా రేఖా చిత్రాల్ని వేశారు 1947లో మొక్కపాటి వారు చిత్రించిన 'రాసలీల' అనే చిత్రానికి బంగారు పతకం వచ్చింది వీరి చిత్రాల్లో 'వరూధిని', 'పురటాలు', 'దారుకావనం లో భిక్షాటనమూర్తి', 'తులసి', 'సంధ్యార్చన' , 'లోన్లీహట్', 'రతీమన్మథ', 'హిమంతగౌరి', మొదలగునవి చెప్పుకోదగ్గవి 1962లో ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ వారు వీరి చిత్రాల్ని హైదరాబాదులో ప్రదర్శించారు కృష్ణమూర్తిగారు 1962 మే 6వ తేదిన కైలాసమేగారు

## మాధవపెద్ది గోపాలకృష్ణ గోఖలే:

చిత్రకళారంగంలో విశిష్ట స్థానంసంపాదించిన ఉన్నత చిత్రకారులు మాధవపెద్ది గోపాలకృష్ణ గోఖలేగారు వీరు 1917లో గుంటూరు జిల్లాలోని బ్రాహ్మణకోడూరులో పుట్టారు గోఖలేగారు మచిలీపట్నం జాతీయ కళాశాల్లో

7 ఆధునిక చిత్రకళ - చలసాని ప్రసాదరావు

'ఛటర్జీగారి వద్ద చిత్రకళను నేర్చుకున్నారు 1936లో మద్రాసు స్కూల్‌అఫ్ ఆర్ట్స్ చిత్రరచనలో ఉత్తమశ్రేణిలో డిప్లమో పొందారు

వీరి చిత్రాల్లో 'పావురాలజంట' 'మల్లమ్మదేవి', 'అవ్వ-మనుమరాలు', 'బ్రహ్మనాయుడు', శ్రమజీవులు', హంపికధకులు, 'జటాయువు', మున్నగునవి ప్రఖ్యాతి పొందాయి

రైతుబిడ్డ, షావుకారు, మిస్సమ్మ, పాతాళభైరవి, చంద్రహారం, కృష్ణార్జున యుద్ధం, పెళ్ళిచేసిచూడు, మాయాబజారు, గుండమ్మ కథ, జగదేకవీరుని కథ, మహాకవికాళిదాసు, వాగ్దానం, శ్రీకృష్ణపాండవీయం, ఆరాధన, భలేతమ్ముడు, పోతులూరి వీరబ్రహ్మంగారి చరిత్ర మొదలగు సినిమాలకు కళాదర్శకత్వం వహించిన ప్రముఖ చిత్రకారులు గోఖలేగారు వీరు 1981 అక్టోబరు 4వ తేదిన దివంగతులయ్యారు

## హెచ్. వి. రామగోపాల్.

తెలుగు అగ్రశ్రేణి చిత్రకళాకారుల్లో హెచ్ వి రామగోపాల్ ఒకరు వీరు తూర్పు గోదావరిజిల్లాలోని పెద్దాపురంలో 1923లో జన్మించారు 1941లో మద్రాసులోని స్కూల్ ఆఫ్ ఆర్ట్సులో చేరి దేవీ ప్రసాద్‌గారి శిష్యులయ్యారు చివరకు అందులోనే ఉపాధ్యాయుడుగా చేరారు కొంతకాలం తర్వాత అందులోనే వైస్ ప్రిన్సిపాల్ అయి 1976లో రిటైర్ అయ్యారు

గోపాల్‌గారు చిత్రించిన 'మైసూరు వాసుదేవాచారి' 'అరియక్కుడి రామానుజం అయ్యంగారు', చిత్రాలు మద్రాను మ్యూజియంలో పొందుపర్చబడ్డాయి 'ఆంధ్రకేసరి ప్రకాశం', 'వినోబాభావే', 'నాగార్జునుడు', కోటప్పకొండ', 'బకింగ్‌హోమ్ కెనాల్', 'ఆర్కెస్ట్రా', 'విజన్ ఆఫ్ స్ప్రింగ్', 'సన్‌సెట్ ఇన్', 'ఎ వ్యాలీ', 'రిఫ్లెక్షన్స్', పిక్నిక్ మొదలగునవి వీరి చిత్రాల్లో ముఖ్యమైనవి వీరు 1978లో తుదిశ్వాస విడిచారు

## దామెర్ల బదరీనారాయణరావు

ఆంధ్రదేశంలో ప్రసిద్ధిచెందిన చిత్రకారుల్లో దామెర్ల బదరీనారాయణరావు గారు ఒకరు వీరు అనేక ఉత్తమ చిత్రాలు చిత్రించి తెలుగు చిత్రకళా రంగంలో

మంచి పేరు పొందారు అమెరికా, లండన్, చైనా, కాబూల్, పారిస్ మున్నగు దేశాల్లో చిత్రకళా ప్రదర్శనల్లో వీరి చిత్రాలు ప్రదర్శించబడ్డాయి మరియు హైదరాబాదు, మద్రాసు, మైసూరు, లాహోరు, సిమ్లాల్లోను వీరి చిత్రాలు ప్రదర్శించబడ్డాయి

1939లో కొడైకెనాల్ కళా ప్రదర్శనంలో 'ప్రకృతితో సహకృతి' అనే చిత్రానికి ప్రథమబహుమతి వచ్చింది వీరు చిత్రించిన 'రాగ్‌పొందోళ్' అనే చిత్రానికి అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శనంలో ప్రథమ బహుమతి లభించింది ఈ చిత్రం లండన్‌లో రాయల్ అకాడమీలో ప్రదర్శింపబడి ప్రముఖుల ప్రశంసల్ని పొందింది 1946లో ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శనలో కూడా ప్రథమబహుమతి ఈ చిత్రానికి వచ్చింది

భారత ప్రభుత్వం నారాయణరావు గారి రెండు చిత్రాల్ని కొనిఒకటి అమెరికా భారత కార్యాలయంలోను, రెండవది జెకోస్లవేకియా భారత కార్యాలయంలోనూ పొందుపర్చారు ఢిల్లీలో జరిగిన 18వ అఖిలభారత ప్రదర్శనలో 'సంతబజారు' (వర్ణసమ్మేళనం)' అనే చిత్రానికి ప్రథమ బహుమతి లభించింది ఈ చిత్రాన్ని ప్రభుత్వంవారు ఎక్కువ ఖరీదుకు కొన్నారు 'ఆటవస్తువు' అనే చిత్రానికి ప్రభుత్వం బహుమతి వచ్చింది 'ఆలోచన' అనే చిత్రాన్ని భోపాల్‌నవాబువారు ఎక్కువ వెలకు కొన్నారు ఇంకను వీరు 'గృహోన్ముఖులు, వంటి ఎన్నో మంచి చిత్రాల్ని వేశారు

'ఆలిండియా ఫైను ఆర్ట్సు అండ్ క్రాఫ్టు సొసైటీ' సంస్థకు సహాయ కార్యదర్శిగా ఎంతోకాలం పనిచేసి చిత్రకళా రంగానికి ఎనలేని సేవచేసిన ప్రఖ్యాతచిత్రకారులు దామెర్లబదరీనారాయణరావుగారు

## అంట్యాకుల పైడిరాజు

అనితరసాధ్యమైన జానపద చిత్రకళాఖండాల్ని సృష్టించి దేశవిదేశాల్లో తెలుగు దనం గొప్పతనాన్ని చాటిచెప్పిన ఆదర్శచిత్రకారులు అంట్యాకుల పైడిరాజుగారు వీరు 1919 నవంబరు 14వ తేదీన విజయనగరం జిల్లా 'బొబ్బిలి' లో జన్మించారు పైడిరాజు గారు ప్రాథమిక విద్యను ఖర్గపూర్‌లోను, ఉన్నత

విద్యను విజయనగరంలోను అభ్యసించారు వీరు హైస్కూలు విద్యార్థిగా ఉన్నప్పుడు చదువుకు ఎగనామంపెట్టి చిత్రాలు వేసుకోనేవారు అందువల్లే వీరి చదువు ఎస్ ఎస్ యల్ సి తో ముగుస్తుంది

1940లో మద్రాసు నందలి స్కూలు ఆఫ్ ఆర్ట్‌లో విద్యార్థిగా చేరి చిత్రకళను అభ్యసించారు వీరి చదువుకి విజయనగరం పూసపాటి లక్ష్మి నరసింహరాజుగారు అన్నివిధాల సహాయ సహకారాలు అందచేసి ప్రోత్సహించారు 1944లో స్కూల్ ఆఫ్ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్‌లో పెయింటింగ్ డిప్లమోను ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు ఆరు సంవత్సరాల డిప్లమో కోర్సును నాలుగు సంవత్సరాల్లోనే పూర్తిచేసిన కళాతపస్వి పైడిరాజుగారు విద్యార్థిగా ఉన్నప్పుడే ఎన్నో మంచి చిత్రాల్ని వేసి ప్రముఖుల మన్ననల్ని పొందారు 1944లో కరువు చేత బీభత్సమైన ఆంధ్ర ప్రదేశపు దృశ్యాల్ని రేఖా చిత్రాలుగా వేశారు

వీరు 1949లో విజయనగరంలో చిత్రకళాశాలను స్థాపించి ఇరవై ఆరు సంవత్సరాలు దిగ్విజయంగా నడిపారు 1952లో ఆ కళాశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం కూడా లభించింది డైరెక్టర్ ఆఫ్ యిండస్ట్రీస్ అండ్ కామర్స్' వారు ఇచ్చిన యోగ్యతా పత్రం ద్వారా వీరు తన కళాశాలలో విద్యార్థుల్ని చేర్చుకొనేవారు ఆనాడు ఈ కళాశాలలో శిక్షణ పొందిన వారందరూ ఈనాడు మంచి చిత్రాలు వేసి ప్రముఖ చిత్రకారులుగా తయారవడమేగాక, పోటీలకు తమ చిత్రాల్ని పంపిబహుమానాలు కూడా పొందారు "కేతినేడి, ఇప్పిలిజోగి సన్యాసిరావు, బి శశి, కళ్యాణ ప్రసాద శర్మ, జి, ఎస్ ప్రకాశరావు గార్ల వంటి యువచిత్రకారులెందరినో ఆంధ్రచిత్రకళా రంగానికి అందించారు ప్రస్తుతం వీరంతా చిత్రకళవృత్తిగా జీవితాన్ని కొనసాగిస్తున్నారు"[8]

పైడిరాజుగారి చిత్రాలు దేశవిదేశాల్లో ప్రదర్శింపబడి ప్రముఖుల ప్రశంసల్ని పొందాయి వీరి ఉత్తమ చిత్రాలు అమెరికా, రష్యా, జర్మనీ, లండన్, పోలెండు, సింగపూర్, మలేషియా, ఈజిప్టు, చైనా, కాబూల్, ఆప్ఘనిస్తాన్ మున్నగు దేశాల్లోనూ వ్యక్తుల గ్యాలరీల్లోను సుందరంగా అలంకరించబడ్డాయంటే వీరి చిత్రకళా ప్రావీణ్యం తేట తెల్లమవుతుంది విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం,

8 ఆంధ్రచిత్రశిల్పులు - సుంకర చలపతిరావు , పు 64

ఆంధ్రప్రదేశ్‌లలిత కళా అకాడమీ, న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ మ్యూజియం, త్రివేండ్రం మ్యూజియం, సాలార్‌జంగ్‌మ్యూజియం, కలకత్తా బిర్లా మ్యూజియంలలో చిత్రాలు పొందుపరచబడ్డాయి భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాభిమానులు పైడిరాజుగారి చిత్రాల్ని సేకరించి భద్రపరుచుకొన్నారు

వీరు చిత్రించిన 'గృహాగమనం' లండన్‌లోని రాయల్ అకాడమీలో జరిగిన భారతీయ కళా ప్రదర్శనంలో ప్రదర్శించబడింది 'స్నానాంతరం', 'నవ్యమార్గం" అనే రెండు చిత్రాలు కాబూలులోనూ, కైరోనూ జరిగిన ప్రదర్శనలో ఎక్కువ ఖరీదుకు అమ్ముడు పోయాయి

ఆంధ్ర మహాసభ మద్రాసు వారు ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనలో 'భగ్నవీణ' అనే చిత్రానికి సువర్ణ పతకం లభించింది 'భగ్నవీణ', 'ఊరేగింపు', చిత్రాలకు విశాఖలో ఎగ్జిబిషన్ అవార్డ్', బంగారు పతకం లభించాయి 'తిలకం' , అనే వర్ణచిత్రానికి పంజాబు ప్రభుత్వం బంగారు పతకం ఇచ్చింది కేరళ ప్రభుత్వం గోల్డు మెడల్ కూడా దీనికి లభించింది ఇంకను అనేక చిత్రకళా ప్రదర్శనల్లో వీరి చిత్రాలకు ఎన్నో ఉత్తమబహుమతులు వచ్చాయి

పైడిరాజుగారు అనేక జానపద ఉత్తమ చిత్రాల్ని వేసి జానపద చిత్రకళాబ్రహ్మ అనిపించుకున్నారు "జానపదచిత్ర రచనలో బొబ్బిలి, విజయనగరం, శ్రీకాకుళం మొదలైన ప్రాంతాల వారి అలంకరణలు, అలవాట్లు నాచిత్రాల్లోని ప్రత్యేకత ఇందుకు ముందెన్నడూ ఏ కళాకారుడు నాశైలిలో చిత్రాలు గీయలేదని చెప్ప వచ్చు" [9] అని వీరు తెలియజేశారు

'పేరంటం', 'తల్లీ - బిడ్డ', 'అరటితోట', 'నిరాశోపహతుడు', 'వడ్లదంపుడు' , 'పల్లెటూరి దృశ్యం', 'పల్లెపడుచు', 'ఒక అడుగు', 'విశ్రాంతి ఘడియలు', బావివద్దకు', 'కష్టజీవి', 'నల్లనినెల', 'ఆకుపసిమి', 'బరువుదిగువన' మున్నగు అనేక కళాఖండాల్ని లిఖించారు వీరు ఉత్తమ చిత్రకారులేకాక చక్కని శిల్పికూడా గురజాడ అప్పారావు, అల్లూరి సీతారామరాజు, 'జవహార్‌లాల్ నెహ్రూ, 'సాంబమూర్తి' , 'రుద్రమదేవి', మొదలగు లోహశిల్పాల్ని కూడా వేశారు

9 అంట్యాకుల పైడిరాజుతో ఇంటర్‌వ్యూ - 29-11-85, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, పు 75

పైడిరాజుగారు ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీలో మెంబరుగా శాశ్వత సభ్యత్వం పొందారు లలిత కళాఅకాడమీ వైస్ ప్రెసిడెంట్‌గా కొంతకాలం వున్నారు ఆంధ్రాయూనివర్శిటీలో డిపార్టుమెంటు ఆఫ్ ఫైన్ఆర్ట్సులో లెక్చరర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు అనేక ప్రభుత్వ ప్రైవేట్ కళా సంస్థల్లో సభ్యులుగా వుండి ఎనలేని కళాసేవ చేశారు.

విశాఖపట్నంలో చిత్రకళా పరిషత్‌ను నెలకొల్పి, దానికి అధ్యక్షులుగా వుండి ఎంతోమందికి చిత్రకళలో శిక్షణ ఇచ్చి, ఉత్తమ చిత్రకారులుగా తీర్చిద్దిన ఆదర్శచిత్రకారులు పైడిరాజుగారు

వీరుగాక ఇంకా తెలుగుచిత్ర కళారంగంలో ప్రఖ్యాత చిత్రకారులు ఎందరో ఉన్నారు ఎస్ వి రామారావు, వేలూరి రాధాకృష్ణ, బాపు, చలసాని ప్రసాదరావు, వడ్డాది పాపయ్య, కొండపల్లి శేషగిరిరావు, బి శ్రీనివాసరావు, తలిశెట్టి రామారావు, పిలకానరసింహమూర్తి, దాసరి వీరయ్య, కె రామమూర్తి, వాలి, గుర్రం మల్లయ్య చిత్రవీరభద్రరావు, కూర్మాపునరసింహం, గోలిశేషయ్య, ఎ వి సుబ్బారావు, కంచర్ల బ్రహ్మయ్య, వి మధుసూధనరావు, పి టి రెడ్డి, కె రాజయ్య, అద్దంకి వెంకటేశ్వరరావు వై బాలయ్య, బి భాస్కరరాజు, కె ఎల్ ధర్, ఎస్ రామకృష్ణారావు, చంద్ర, సంజీవదేవ్, టి వి రాఘవులు, అబ్బూరి గోపాలకృష్ణ రాంగోపాల్, గోలిశేషయ్య, వడ్లమాని మధుసూదనరావు, అంజనేయులు, భగవద్గీత, సీతాదేవి, లక్ష్మీబాయి, యశోదాదేవి, ఎస్ పద్మ మున్నగువారు చిత్రకళ కోసం అహోరాత్రులూ కృషిచేసి ఆంధ్రజాతి గర్వించదగ్గ మహోన్నతమైన చిత్రాలు వేశారు

## ఆధారగ్రంథాలు


ఆంధ్రచిత్రశిల్పులు - సుంకరచలపతిరావు

ఆధునిక చిత్రకళ - చలసాని ప్రసాదరావు

గతంలోకి - సంజీవదేవ్

చిత్రకళ - దివ్యజ్ఞాన సరోజనీ వరదరాజన్

చిత్రకళావిమర్శ - దుర్గవరపు సర్వేశ్వరరావు

| | | |
|---|---|---|
| తెలుగు ప్రతిభా ప్రభాత రేఖలు | - | తెలుగు విశ్వవిద్యాలయం |
| దీప్తిధార | - | సంజీవదేవ్ |
| ప్రతిభామూర్తులు | - | అక్కిరాజు రమాపతిరావు |
| భారతీయ చిత్రకళ | - | తలిశెట్టి రామారావు |
| మనప్రాచీన కళలు | - | |
| పుట్టుపూర్వోత్తరాలు | - | ఎల్లోరా |
| రసరేఖలు | - | సంజీవదేవ్ |
| రూపారూపాలు | - | సంజీవదేవ్ |
| విజ్ఞానసర్వస్వం, సంపుటి | - | 4 |

సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశం, సంపుటాలు-3

భారతి, ఆంధ్రపత్రిక, గృహలక్ష్మి, కిన్నెర, ప్రతిభ, కళ, చిత్రకళ, ఇండియాటుడే, తెలుగు, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ఆంధ్రపత్రిక, ఈనాడు మున్నగు పత్రికల్లో ప్రచురితమైనవ్యాసాలు, సమీక్షలు

# బాపిరాజు సాహిత్యం - బాపూజీ ప్రభావం

నిద్రపోతున్న యావత్ భారత జాతిని మేల్కొలిపిన వైతాళికుడు గాంధీజీ ఇరవయ్యో శతాబ్దంలో విశ్వమానవ కల్యాణం కోసం అవతరించిన లోకోత్తర మహాపురుషుడు గాంధీజీ భారతదేశ స్వతంత్రమే ధ్యేయంగా పెట్టుకొని దానికోసం బ్రిటీషు వారితో నిరంతరం నిర్విరామ పోరాటం సలిపిన మహానుభావుడు గాంధీజీ మానవతావాది, పేదల పాలిటి పెన్నిధి, లోకహితాభిలాషి, త్యాగనిరతుడు, మహాప్రవక్త ఒక్కమాటలో చెప్పాలంటే మాతృదేశ విమోచన కోసం జన్మించిన అవతారపురుషుడు, యుగపురుషుడు గాంధీజీ

ఇరవయ్యో శతాబ్దం ప్రథమార్థంలో జాతీయోద్యమం ప్రారంభమైంది జాతీయోద్యమానికి సారధ్యం వహించిన మహానుభావుడు గాంధీమహాత్ముడు భారత దేశ చరిత్రలో స్వాతంత్ర్య సముపార్జన ఘట్టం ఒక మహోజ్జ్వల అధ్యాయం భారత స్వాతంత్ర్య సమరానికి నాయకత్వం చేపట్టి దేశం నలుమూలలాసంచరిస్తూ ఆంధ్రదేశానికి కూడా వచ్చాడు ఆయన పూరించిన స్వాతంత్ర్య శంఖారావం విని వేల కొలది ప్రజలు ఈ సమరంలో పాల్గొనడానికి, ప్రాణాలు సైతం త్యాగం చేయడానికి సన్నద్ధులైయ్యారు అందులో కవులు, కథకులు, గాయకులు నాటకకర్తలు కూడా వున్నారు అప్పటిలో జాతీయోద్యమ ప్రభావం అన్ని వర్గాల ప్రజల పైన పడింది

గాంధీజీ పిలుపు మేరకు జాతీయోద్యమంలోకి ఉత్సుకతతో ఉరికిన వారిలో బాపిరాజుగారు ఒకరు బాపూజీ సిద్ధాంతాలకి, ఆశయాలకి, నాయకత్వానికి ప్రభావితులైన ఆధునిక కవుల్లో రాజుగారు పేర్కొనదగినవారు

లాలాలజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, బాలగంగాధర తిలక్ అనే త్రిమూర్తుల్లో ఒకరైన బిపిన్ చంద్రపాల్ వంటి ప్రముఖ దేశనాయకులు ఆంధ్ర

దేశమంతటా పర్యటించి ఆవేశపూరితమైన ఉపన్యాసాలు ఇవ్వడం ప్రారంభించారు ఈ ఉపన్యాసాలు ప్రజల్ని ఉద్రూతలూగించాయి బిపిన్ చంద్రపాల్ వంటి ప్రముఖదేశనాయకుల ఉపన్యాసాలు విని బాపిరాజుగారు ఆవేశపూరితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని సంపూర్ణ స్వరాజ్యం కోసం నినాదాలు చేసి, గేయాలు వ్రాసి, పాటలు పాడి, ఉపన్యాసాలిచ్చి, ప్రజల్ని జాగృతం చేసిన ప్రముఖ జాతీయవాది గాంధీ ఆదేశాల మేరకు 1922 లో సత్యాగ్రహోద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిని జైలు పాలయ్యారు రాజమండ్రి సెంట్రల్ జైలులోను, కడలూరు జైలులోను శిక్ష అనుభవించారు

ఈ అకళంక దేశభక్తుడు జైలులో ఉంటూ ప్రముఖ ఆంగ్ల కవి 'బరన్సు' యొక్క గీతాల్ని అనుసరణగా కొన్ని గీతాల్ని వ్రాశారు తర్వాత ఆ గీతాల్ని 'తొలకరి' అనే పేరుతో ప్రచురించారు ప్రధమాంధ్ర సామ్రాజ్య స్థాపకుడైన శాతవాహనుల చరిత్రకు సంబంధించిన 'హిమబిందు' నవల కూడా జైలులోనే ప్రారంభించారు

తెలుగు సాహిత్యంలో గాంధీజీ సిద్ధాంతాల్ని, బోధనల్ని ఆధారంగా చేసుకొని కావ్యాలు,నాటకాలు,శతకాలు, గేయాలు, పాటలు, నవలలు, కథలు మొదలగు ప్రక్రియల్లో బహుముఖంగా గ్రంధాలు వెలువడ్డాయి తెలుగు రచయిత లందరూ ప్రత్యక్షంగానో పరోక్షంగానో బాపూజీ ప్రభావానికిలోనైన వారే మన రచయితలు తమ రచనల్లో ఎక్కడో ఒకచోట గాంధీజీ జీవితాన్ని గురించిగాని, అతని గొప్పతనాన్ని గురించిగాని, అతని తత్వాల గురించిగాని లేదా అతని సిద్ధాంతాలైన అస్పృశ్యతా నివారణ, మధ్యపాన నిషేధం, వర్ణాంతర వివాహాలు, గ్రామపునరుద్ధరణ గూర్చిగాని ఏకరువుపెట్టిన వారే ఇలా ప్రభావితమైన రచయితల్లో బాపిరాజుగారు ఒకరు వీరి నవలల్లో, కథల్లో కవిత్వంలో, నాటికల్లో, వ్యాసాల్లో మహాత్ముని ప్రభావం కొట్ట వచ్చేటట్లు కన్పిస్తుంది

వీరు వ్రాసిన నారాయణరావు, కోనంగి, నరుడు మొదలైన నవలల్లో గాంధీ ప్రభావం కనబడుతుంది అసలు రచయిత జాతీయోద్యమ ప్రభావంతోనే ఈ నవలల్ని వ్రాయడం జరిగింది బాపిరాజుగారు నారాయణరావు, కోనంగిని జాతీయవాదులుగా చిత్రించి నారాయణ రావును ఒకసారి,, కోనంగిని రెండుసార్లు జైలుకి పంపించారు అంతే కాక ఆనాటి జైళ్ళ, తీరుతెన్నుల్ని కూడా కళ్ళకు కట్టినట్లు వర్ణించారు

'నారాయణరావు' నవల తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయి ఇది గాంధీజీ ఆదర్శాలకు ప్రతిబింబం రచయిత 'నారాయణరావు'ను జాతీయవాదిగా, ధర్మం - సంస్కృతి మూర్తీభవించిన మహోన్నతవ్యక్తిగా తీర్చి దిద్దారు గాంధీజీ సత్యాగ్రహ సిద్ధాంత ప్రభావం నారాయణరావులో బాగా కనబడుతుంది తన భార్య శారద పెద్దయింటి బిడ్డన్న గర్వంతో తనతోసంసారం చేయనని అయిష్టత చూపినప్పుడు నారాయణరావు సామాన్య మానవునివలె ప్రవర్తించక గాంధీజీ సత్యాగ్రహ వ్రతాన్ని అవలంబించి ఆమె మనసులో క్రమక్రమంగా మార్పు తెచ్చి చాకచక్యంతో శారదను తన స్వంతం చేసుకొని హాయిగా కాపురం చేస్తుంటాడు తన యింటిలో దొంగతనం చేసిన పనిమనిషిని కూడా తిట్టక, దండించక, ఆమెలో 'మానసిక పరివర్తన' కలుగ జేస్తాడు నారాయణరావు బాపిరాజు గారు గాంధీజీ సిద్ధాంతాల్లో ఒకటైన మానసిక పరివర్తనను 'నారాయణరావు'నవలలో ఇనుమడింపజేస్తారు ప్రజాసేవయే మానవధర్మంగా భావించి పేదవాళ్ళని హరిజనుల్ని ఆదుకోవడమే కాక న్యాయ వాద వృత్తిని కూడా విడిచిపెట్టి భారతీయ విద్యాశ్రయం స్థాపిస్తాడు నారాయణరావు నూటిక నూరు పాళ్ళు గాంధీ తత్వాన్ని జీర్ణించుకొన్న ఆదర్శవాది నారాయణరావు గాంధీజీ సిద్ధాంతాలకు సరైన ప్రతినిధిగా నారాయణరావు పాత్రను సృష్టించాడు రచయిత

బాపిరాజు గారు జీవితాంతం ఖద్దరు ధరించేవారు తాను సృష్టించిన పాత్రలకు ఖద్దరు తొడిగించారు కూడా నారాయణరావు నవలలో కోడలు, కుమార్తె పరీక్షల్లో ఉత్తీర్ణులైన సందర్భంలో సుబ్బారాయుడు తన దొడ్డిలోను ఆడు వారందరికీ ఖద్దరు రవిక గుడ్డలు, పండ్లు బహుమతులుగా పంపిస్తారు పండ్లుతోపాటు ఖద్దరు రవికలు పంపడం రచయితకు ఖద్దరు పట్ల అభిమానం వ్యక్తమౌతుంది.

గాంధీజీ సిద్ధాంతాల ప్రభావంతో తెలుగులో వెలువడ్డ మరో మంచి నవల కోనంగి మహా అద్భుతంగా తెలుగు దేశ చరిత్రను చిత్రీకరించిన నవల ఇది ఇందులోని నాయకుడు కోనంగి జాతీయవాది చిన్నతనం నుంచీ కాంగ్రెస్ మహాసంస్థఅనీ, కాంగ్రెస్ నాయకుడైన మహాత్మాగాంధీ లోకనాయకుడని అతని దృఢనమ్మకం

జాతీయ ఉద్యమాలపై ప్రభావితుడైన కోనంగి 'క్విట్ ఇండియా' మున్నగు ఉద్యమాల్లో చేరుతాడు అంతే గాక మహాత్ముని ఆశయాల్ని, సిద్ధాంతాల్ని జీవితానికి మార్గదర్శంగా తీసుకోమని చెపుతూమధురాతి మధురంగా పాటలు పాడుతూ నడివీధుల్లో నడుస్తాడు

" మహాత్మగాంధీ ! క్విటిండియా అను
మహా వాక్కునే
యంత్రం చేశావూ
------ - - - - - - - - - -
- - - - - - - - - - - - - -
ఇన్నాళ్ళూ నీమాటే మాకూ
ఎంతో ముందుకు నడిపే శక్తయి
స్వరాజ్యయుగముకు సాగించనీ
అర్థం కానీ వేగం తోడే ॥"

అని ఇలా ఆ మహనీయుని గూర్చి నోరారా కీర్తిస్తారు

ఈ నవలలో రచయిత కోనంగిని స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్తగా, జైలునివాసిగా, సంపాదకునిగా జాతీయ వాదిగా చిత్రీకరించారు

గాంధీజీ ప్రభావంతో కోనంగి జైలుకు వెళ్ళినపుడు అతని భార్య అనంతలక్ష్మి కాంగ్రెసు కార్య క్రమాల్లో విరివిగా పాల్గొంటుంది భర్త జైలుకు వెళ్ళినందుకు బాధపడక అనంతలక్ష్మి నూలు వడికి విక్రయశాలకు వెళ్ళి ఖద్దరు అమ్మి కాలం గడుపుతుంది అంతేకాక 'సేవాగ్రామ్' వెళ్ళి గాంధీసన్నిధిలో కొన్ని రోజులుంటుంది సేవాగ్రామంలో అనంతలక్ష్మి పొందిన ఆనందానికి అవధులుండవు ప్రతిప్రార్ధనా సభకూ హాజరవుతుంది ఆ ప్రార్ధన సమయంలో మహాత్ముని సమీపంలో ఆమె అనుభవించిన శాంతి, ఆనందం ఇంతా అంతా కాదు అనంతలక్ష్మి పట్టాభి 'కాంగ్రెసు చరిత్ర' ను గాంధీజీ 'యంగ్ ఇండియా' పత్రికా సంపుటాల్ని, 'హరిజన' పత్రికా సంపుటాల్ని అహింస, సత్యాగ్రహం మొదలగు వానిమీద వ్రాసిన ఉత్తమ గ్రంధాల్ని కాంగ్రెసు మీద ఉన్న అభిమానంతో చదవడమే కాక ఆపత్రికల్ని గ్రంధాల్ని తనయింటిలో నిలవ చేస్తుంది అనంత లక్ష్మిని కూడా జాతీయవాదిగా తీర్చిదిద్దారు బాపిరాజుగారు

గాంధీ సిద్ధాంతాల్లో ముఖ్యమైంది అంటరానితనం ఈ సాంఘిక సమస్యను ఆధారంగా చేసుకొని రచయిత 'నరుడు' నవలను వ్రాశారు హరిజనుడు కూడా నరుడే, మానవుడే అన్న భావనతో 'నరుడు' నవలను వ్రాయడం జరిగింది

బాపిరాజుగారు అట్టడుగు జాతులవారి అభివృద్ధిని కోరుకుంటూ నవలను వ్రాయడమే కాక తన నిజజీవితంలో కూడా వాళ్ళను ఎంతగానో ఆదరించి, అభిమానించేవాడు తన ఇంటి వాళ్ళు ఎంతకాదన్నా వినక హరిజనుల్ని యింటికి పిలిచి వాళ్ళకష్ట సుఖాల్ని మాటలాడి వారికి భోజనం పెట్టి గాంధీజీ హరిజనోద్ధరణ భావాల్ని ఆదర్శాల్ని ఆచరించి చూపించిన ఆదర్శ మూర్తి బాపిరాజుగారు

రచయిత హరిజనాభివృద్ధి తో పాటు సమాజాభివృద్ధికి వర్ణాంతర వివాహాలు కూడా చేయించాడు 'నరుడు' నవలలో మాదిగ కులస్థుడైన ఎల్లమంద ఐరోపా దేశీయురాలైన జెన్నిఫర్ కి ఇచ్చి పెళ్ళి చేశారు ఇదే విధంగా కోనంగి నవలలో కోనంగికి అనంతలక్ష్మికి, రెడ్డికి చౌదరిరాణికి పెళ్ళి జరిపించారు

గాంధీజీ సిద్ధాంతాలకు ప్రభావితమై ఎక్కువగా రచించబడ్డ ప్రక్రియ కథానిక బాపిరాజుగారి కథల్లో గాంధీజీ ప్రభావంకొట్టవచ్చేటట్లు కనిపిస్తుంది వీరి కథల్లో దేశకాలపరిస్థితుల ప్రభావం బాగా కనబడుతుంది దేశములో జరిగిన రాజకీయ ఉద్యమాల్ని యితివృత్తంగా గ్రహించి కథలుగా వ్రాసిన వారిలో బాపిరాజుగారు ఒకరు 'ద్వేషము' 'వడగళ్ళు' మున్నగు కథలు ఇందుకు ఉదాహరణగా తీసుకోవచ్చు

గాంధీ మహాత్ముడన్నా, భారత దేశమన్నా, తమ సంస్కృతిఅన్నా, ఆంధ్ర భూమి అన్నా, ఆంధ్రత్వమన్నా వీరికి ఎనలేని అభిమానం 'వింధ్యాచలం', 'వడగళ్ళు', 'బండరాళ్ళు' 'సంగమేశ్వరం' మున్నగు కథల్లో ఆంధ్రత్వాన్ని ఆంధ్రభూమిని ఆంధ్ర సంస్కృతి గాంధీమహాత్ముని వేనోళ్ళ కీర్తించారు

వీరు రచించిన మంచికథల్లో 'ద్వేషం' ఒకటి ఈ కథను 1939లో రచించి సోమశేఖర శర్మకు అంకితం చేశారు ఈ కథలో గాంధీజీ ప్రభావం ప్రత్యక్షంగా కనిపిస్తుంది ఈకథ ఒకజాతి మరొక జాతి ద్వేషించే మన స్తత్వానికి అద్వేషానికి అతీతుడుగా ప్రేమించే మనస్తత్వానికి నిలువటద్దం ఇందులోని ప్రధానపాత్ర విశ్వేశ్వరరావు దేశంలో దారిద్ర్యం, అనాగరికత రావడానికి కారణం తెల్ల వారేనని

విశ్వేశ్వరరావుకి దృఢమైన నమ్మకం అందుకే ఎల్లప్పుడూ అతని హృదయం ఆంగ్లజాతిపై ఉన్న ద్వేషం ఈ కథలో అడుగడుగున కన్పిస్తుంది

విశ్వేశ్వరరావుకి చిన్నతనం నుంచీ ఆంధ్రత్వమన్నా గాంధీజీయన్నా వల్లమాలిన భక్తి ఈ కారణంగా గాంధీజీ పిలుపు మేరకు చిన్న తనంలోనే పాఠశాలను విడిచి పెట్టి రాజకీయ సభలకు హాజరవుతాడు ఆరోజుల్లో విశ్వేశ్వరరావుకి సిద్ధాంతాలు అవగాహన కాలేదు మళ్ళీ 1922 లో చదువులో చేరి బి ఏ పూర్తిచేశాడు గాంధీజీ సిద్ధాంతాలకు ఆవేశపూరితుడై విశ్వేశ్వరరావు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని రెండేళ్ళు కారాగార జీవితం అనుభవిస్తాడు విశ్వేశ్వరరావు ఇరవైఏళ్ళు ద్వీపాంతర వాసం అనుభవించవలసి వస్తుంది అండమాను దీవులకు పంపబడతాడు అనేక ఖైదీల్ని చూస్తాడు అనేకరకాల కూళ్లు కుడుస్తాడు కొరడాదెబ్బలు తింటాడు చివరకు గాంధీమహాత్ముని కోరిక మేరకు సత్యాగ్రహం విరమించిన తర్వాతరాజకీయ బందీల్ని ఖైదీల్ని అప్పటి ప్రభుత్వం విడిచిపెట్టింది అందులో విశ్వేశ్వరరావు ఒకడు 'తెల్లవాళ్ళ బానిసత్వ ప్రచారానికి గాంధీ మహాత్ముడు ప్రధాన వ్యాసం వంటి వాడనుకున్నాడు విశ్వేశ్వరరావు'

హిందూ దేశంలోని కళావైభవాన్ని చూడగోరి పదిమంది ఆంగ్ల వనితలు బొంబాయి రేవు పట్టణంలో దిగి శివగ్రామంలోని మహాత్మాగాంధీజీ ఆశ్రమానికి వెళతారు అక్కడ "పదిహేను రోజులుండి ఆశ్రమంలో ఆశ్రమ వాసులందరితో పాటు ప్రార్థన సమయానికి ప్రార్థనకు వెళ్ళుతూ అప్పుడప్పుడు గాంధీమహాత్మునితో సత్యాగ్రహం, ప్రేమ సంతాననిరోధం, యూదులు, ప్రపంచ యుద్ధం, భారతజాతీయత, భగవద్గీత మొదలైన విషయాల్ని గురించి అవతార పురుషుని అభిప్రాయాలు చూరగొంటూ" కాలం గడుపుతారు ఆ ఆంగ్ల వనితలకు గాంధీ ఎలా కనబడ్డాడో రచయిత వివరిస్తారు

"డెబ్బయి యేళ్ళుదాటిన ఆ ముసలి వాడు బోసినవ్వుతో చిన్న బిడ్డలావున్నవాడు దివ్యమైన కళాకాంతులచే అవతారపురుషుడులా తేజరిల్లేవాడు జ్ఞాన పూర్ణమయి స్పష్టమైన ప్రేమ, సుధారసం నిండిన వాక్కులు కలిగిన ఆ 'మోహనదాసు' వాళ్ళకళ్ళకు అపరయేసుదేవుడులాగ కనబడ్డాడు" ఆంగ్ల స్త్రీలు

గాంధీ తత్వాన్ని అర్థం చేసుకుంటారు ఈ జట్టుకు నాయకురాలు మార్గరెట్టు సల్లివాన్ ఈమె అఖిల ప్రపంచ శాంతి సంఘాధ్యక్షురాలు గాంధీమహాత్ముడు అవతారపురుషుడని ఆమె నమ్మకం "గాంధీ మహాత్ముడికి చెందిన జాతిలో వున్న మనుష్యులంతా భగవంతుని ప్రక్కనున్న దేవతల వంటి వాళ్ళనే ఆమె ఉద్దేశం' 'గాంధీజీ వంటి వ్యక్తి నభూతో నభవిష్యతి' అని అంటుంది తనకున్న అనుమానాలపై గాంధీమహాత్మునికి ఉత్తరాలు వ్రాసి తెలియనివిషయాలు తెలుసుకుంటుంది గాంధీజీ గొప్పతనం గూర్చి గంటల తరబడి తన స్నేహితులతో వాదించేది "హిమాలయపర్వతం సాలియార్‌తోటలు, తాజమహల్, అజంతా వీనిఅన్నింటికి తలమాణిక్యం గాంధీమహాత్ముడు ఇవి చాలవా ప్రపంచానికి ఒక దేశాన్ని నాయక మణిగ చేయటానికని" వాదిస్తుంది

విశ్వేశ్వరరావు శిల్పమన్నా చిత్రలేఖనమన్నా పడిచచ్చిపోతాడు ఎల్లప్పుడు "దక్షిణాదిన వున్న గుళ్ళూ గోపురాలు, శిలలూ, శిల్పాలూ, విగ్రహాలు, వితానాలూ, చెక్కడాలూ, చిత్రలేఖనాలూ దర్శిస్తూ" ఉంటాడు ఇటువంటి కళాపిపాసికి హిందూ దేశంలో చిత్రశిల్ప కళావైభవాన్ని చూడగోరి వచ్చిన ఆంగ్ల వనిత మేరీడెంపుల్ రామప్ప దేవాలయంలో ప్రత్యక్షమౌతుంది అప్పటికే ఆంగ్లేయులపై విరుచుకుపడుతున్న విశ్వేశ్వరరావు ఒంటికాలిమీద లేస్తాడు తర్వాత తక్కిన ఆంగ్ల వనితల్ని చూస్తాడు వాళ్ళు భారతదేశం యొక్క కళాఖండాల్ని చూచి మెచ్చుకొని సంతోషిస్తారు అది చూసిన విశ్వేశ్వరరావు హృదయం ద్రవించి వాళ్ళ దగ్గరకు వెళ్ళి హిందూ దేశం యొక్క కళా సౌభాగ్యాన్ని విడమర్చి చెప్పుతాడు.. విశ్వేశ్వరరావుకు మార్గరెట్టు సల్లివాన్‌కు అహింస, జాతిభేధాలు, కళలు, ధర్మం, మొదలైన విషయాల గూర్చి వాగ్వివాదాలు జరుగుతాయి భారతజాతి హీన స్థితికి కారణం తెల్లవారే అనీ, భారత దేశాన్ని పీల్చి పిప్పిచేసి నిరాశ నిస్పృహతో తాండవింప చేసిన వారు తెల్లవారే అనీ వాదించేవాడు మార్గరెట్టు సల్లివానూ విశ్వేశ్వరరావు కలిసి గాంధీజీ సిద్ధాంతాలపై గంటల తరబడి వాదించుకుంటారు.

మేరీ డెంపుల్‌కి విశ్వేశ్వర రావుకి పెళ్ళి నిశ్చయమౌతుంది. మేరీడెంపుల్ తన వ్యాపారాన్ని చక్కబెట్టుకొని వస్తానని తన స్నేహితులతో ఇంగ్లండు బయలుదేరుతుంది విశ్వేశ్వరరావు శివగ్రామంలోని గాంధీమహాత్ముని ఆశ్రమంలో

ఉంటూ ఇరువదినాలుగు రకాలదారం వడకడం నేర్చుకుంటాడు గాంధేయవాది విశ్వేశ్వరరావు పొందూరు ధోవతి, పొందూరు లాల్చీ ధరిస్తాడు గాంధీ సిద్ధాంతాలకు సరైన ప్రతినిధిగా నిలుస్తాడు విశ్వేశ్వరరావు ఎంతో ప్రయాసతో లోక కళ్యాణమూర్తి అయిన శాంతిదేవి యొక్క చిత్రాన్ని రచించడానికి పూనుకుంటాడు సర్వకష్టాతీతమైన, "సర్వద్వేషాతీతమైన పరమప్రేమమూర్తి ! ద్వేషపూర్ణమైన ఈ ప్రపంచంలో ఒక్కొక్క విషయంలో ఒక్కొక్క దివ్య విధానాన్ని అహింసాస్వరూపాన్ని నిర్ణయించు కుంటూ ప్రేమావతారుడైన గాంధీ అహింసామార్గము అన్వేషిస్తున్నాడు" విశ్వేశ్వరరావు

విశ్వేశ్వరరావు ఆశ్రమానికి కొంత దూరంలో ఒంటరిగా మేరీ డెంపుల్ దివ్య మంగళ స్వరూపాన్ని ఊహించుకొంటూ ఉండగా 'ఓప్రియా నిన్ను వదలినేను ఇంగ్లండు వెళ్ళలేక పోయా" నంటూ మేరి వచ్చి విశ్వేశ్వరరావుని కౌగలించు కుంటుంది దీనితో కథ సుఖాంతంగా ముగుస్తుంది ఈ కథలోని ప్రతిపాత్ర గాంధీ ప్రభావానికి లోనైనవే

'వింధ్యాచలం' కథలో త్రివేది, గాంధీ, నెహ్రూలకు శిష్యుడు కాంగ్రెసు అంటే అతనికి అభిమానం కాని హరిజనులు దేవాలయాలకు రావడం, హిందూ మహమ్మదీయ సమన్వయం కావడం, హిందూ వివాహానికి విడాకుల శాసనం తీసుకురావడం అతనికి ఎంత మాత్రం ఇష్టముండదు రాను రాను గాంధీ సిద్ధాంతాల్ని తత్వాల్ని బాగా అర్థం చేసుకుంటాడు పూజ్యుడైన బాపూజీని ఒక అవతార పురుషునిగా యెంచి లోక కళాయణం కోసం అతను అవసరమని భావిస్తాడు ఉత్తరాది వాళ్ళు దక్షిణాదివాళ్ళు ఒకటే అని సంస్కృతులు కూడా ఒకటేనని 'వింధ్యాచలం' కథలో నొక్కి వక్కాణించారు రచయిత ఈ కథలో ధర్మం, సత్యం, జాతి, సంస్కృతి, కుల, మత మొదలైన విషయాల పై విపులంగా చర్చలు జరుగుతాయి

'వడగళ్ళు' కథలో గాంధీజీ అడుగుజాడలోనే నడుచుకొనే వ్యక్తి పతంజలి శాస్త్రి కాంగ్రెసు మహా సంస్థఅనీ, కాంగ్రెసు నాయకుడైన మహాత్మాగాంధీ లోక నాయకుడని అతని నమ్మకం ఆంధ్ర మహాసభలో సభ్యుడుగా చేరుతాడు పతంజలి శాస్త్రికి ఆంధ్రదేశమన్నా ఆంధ్ర త్వమన్నా ఎనలేని గౌరవం, అభిమానం

ఈ అభిమానం గాంధేయ వాది కావడం వల్ల వచ్చింది రాష్ట్ర కాంగ్రెసు సత్యాగ్రహంలో పాల్గొని జైలుకి వెళతాడు కొంత కాలానికి ఆంధ్ర మహాసభలో చీలికలు వస్తాయి కాంగ్రెసు వాళ్ళు ఒకరికి ఒకరు పోటీ పడి చిన్నాభిన్నమవుతారు రోజురోజుకి కాంగ్రెసు సంస్థ బలం క్షీణించి పోతుంది ఒక్క ఆంధ్ర రాష్ట్రం లోనే కాక మద్రాసు మొదలైన అన్ని రాష్ట్రాల్లోను కాంగ్రెసు సంస్థబలం అధోగతి పాలవుతుంది అప్పుడు పతంజలి శాస్త్రి గాంధీమహాత్ముని దృష్టిలో పెట్టుకొని -

"ఎన్నిచీలికలు ఎన్ని కక్షలు !
దేశం అంతా గాంధీజీ బోధ మరచిపోయిందా ?
పూర్ణ పురుషుడు, అవతారమూర్తి అనాసక్తి యోగరూపుడు
మహాత్ముడు ప్రజల హృదయాలలో నుండి మాయమయ్యాడా ?
ఏమహాకాంతి నీవుగా మూర్తించినదో ?
ఏదివ్యశక్తి నీవుగా రూపం తాల్చినదో ?
ఏ పవిత్రత కూడుకొని నీవవతరించావో ?
ఓ సత్యపురుషా ! అవ్యయరూపాత్మా !
సర్వ వేదమంత్రాలు నీస్వరములో నినదించినవి
ఉపనిషత్ స్వరాలే నీబోధనలో ప్రకాశించినవి !
పార్థసారథి గీతావివ్యోపదేశామృతం
ఝురులుగానీ వాక్యాల ప్రవహించినది !
మహాత్మా ! ఏకైకావతారా ! మాతండ్రీ ! జాతిపితా !
మా జీవితం అంతా నీకు ప్రసరించి ఉండలేదా ?
ప్రళయాగ్ని మధ్యనీవు హిమాచల శిఖర శీతల త్వానివి !
భయంక ఝుంఝూమారుతం మధ్య
నీవు సునిశ్చల శాంతివి, నాశనం మధ్య సృష్టివి
అసత్తుమధ్య సత్యానివి
ఘోరతపస్సులు మాయం చేసే పరమ పవిత్ర కాంతివి !
మహాత్మా! మాబాపూ ! జాతిపితా ! లోకగురూ !"

ఇలా ఆలోచించుకుంటూ గాంధీ మహాత్ముణ్ణి యుగపురుషుడుగా అవతార మూర్తిగా లోకగురువుగా పొగిడారు

వీరు పునర్జన్మకు సంబంధించిన కథలు రెండు వ్రాశారు 'యుగముల నుండి నీ కొఱకు కనిపెట్టుకొని యుంటివి' 'అసురకన్య, ఇందుకు ఉదాహరణగా తీసుకోవచ్చు ఈ కథల్లో గాంధీ మహాత్ముని ప్రభావం కనబడుతుంది

రచయిత డాక్టర్ వైకుంఠరావు ను ప్రముఖ గాంధేయ వాదిగా తీర్చిదిద్దాడు 'అసురకన్య' కథలో ఈ కథ పునర్జన్మకు సంబంధించినది అయినప్పటికీ ఇందులో గాంధీజీ ప్రభావం బాగాకనబడుతుంది డాక్టర్ రావు చిన్నతనం నుంచీ కాంగ్రెసు కార్యక్రమాల్లో పాల్గొంటాడు అతనికి తెలియని విషయాల్ని గాంధీ మహాత్మునికి ఉత్తరాలు వ్రాసి తెలిసికుంటాడు అహ్మదాబాదు కాంగ్రెసు మహాసభకు ఆంధ్రదేశం నుంచి ప్రతినిధిగా వెళ్ళిన వారిలో డాక్టర్ రావు ఒకడు బొంబాయి నుంచి ప్రతినిధులుగా బాట్లివాలా, అతని కుమార్తె తహిమీనా కన్యతో సహ వెలతాడు. బాట్లి వాలా గాంధీ మహాత్ముని సిద్ధాంతాల్ని తూ చ తప్పకుండా అనుసరిస్తాడు. ప్రభుత్వం పెద్ద బిరుదు ఇస్తామంటే తృణప్రాయంగా నిరాకరిస్తాడు దండలు వేయించుకొని పొగిడించుకోవడం, బిరుదుల్ని, డబ్బుని, గౌరవాన్ని పొందడం గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకాలు అందుకే కాబోలు బాట్లిలాగా బిరుదు తీసుకోవడానికి నిరాకరిస్తాడు

"అహమ్మదా బాదు కాంగ్రెఉస్ లో కుర్చీలూ బల్లలూ లేవు అందరూ ఆ మహా శిబిరంలో క్రింద కూర్చోవలసిందే !ఒక ప్రక్క ఖిలాఫత్ మహాసభ, ఒకప్రక్క స్వదేశీ వస్తు ఖాదీ ప్రదర్శనము, దేశమూలలనుండి వచ్చిన లక్షల కొలది జనం అక్కడే సబర్మతీ నదీతీరాన్ని మహాత్ముని ఆశ్రయం అహమ్మదాబాదు ఏనాటి భారతీయ మహోత్కృష్ట గాథలనో స్మరింపచేస్తున్నది" హకీం అజ్మార్ ఖాన్ యాజమాన్యాన అప్పటి కాంగ్రెసు, భారతదేశంలో జరగబోయే అఖండసత్యాగ్రహ యుద్ధానికి మహాత్ముణ్ణి నాయకునిగా ఎన్నుకుంది అప్పుడు "భారతదేశం తనకు త్వరలో విముక్తి వస్తున్నదని పవిత్ర ప్రపంచ ప్రఖ్యాత అపర అహింసావతారమైన మహాత్మునిచూస్తూ" మురిసిపోతుంది.

కాంగ్రెసు మహాసభ అయిపోగానే బాట్లీవాలా తనకుమార్తె తహిమీనా ఆబూనగరం దర్శింపగోరి బయలుదేరుతారు అనుకోకుండా డాక్టర్ రావుకి వారితో పరిచయం ఏర్పడుతుంది తహిమీనా రావులు ఒకరినొకరి ప్రేమించుకుంటారు ఒక శుభముహూర్తాన వైకుంఠరావు తహిమీనా గాంధీ మహాత్ముని సబర్మతీ ఆశ్రమంలో అతి వైభవంగా వివాహం చేసుకుంటారు 'ఆదంపతుల ప్రేమ పవిత్ర సత్యాగ్రహ విజయం' అని రచయిత పేర్కొంటాడు.

'నేల' కథలో పెద్దరైతుల, ధనవంతుల భూకామందుల అన్యాయఅక్రమ దౌర్జన్యచర్యల్ని దుయ్యబట్టి, పేదల గొప్పతనాన్ని, పేదరికాన్ని మంచితనాన్ని నీతి నిజాయితుల్ని ప్రతిబింబింపచేశారు రచయిత ఈ కథను సంఘంలోని ఆవేదనకు ప్రతీకగా గ్రహింపవచ్చు సంఘం లో అనేక ఒడిదుడుకులకు లోనవుతూ పడరాని కష్టాలు పడుతూ చివరకు కార్మిక నాయకుడవుతాడు సుబ్బన్న. ఆ సంతోషం తో సుబ్బన్న, సుబ్బన్న భార్య సీతమ్మ గాంధీ మహాత్ముని దర్శింప గోరి రైలెక్కి గాంధీగారిని దర్శనం చేసుకుంటారు ఈ కథలోని భార్యాభర్త లిద్దరూ గాంధేయ వాదులే అని మనకు తెలుస్తుంది

హరిజనోద్ధరణానికి నాంది పలుకుతూ మెట్లు, 'నరసన్న పాపాయి', కథల్ని వ్రాశారు వీరు కులాంతర వివాహసమస్యను యితివృత్తంగా తీసుకొని వ్రాసిన కథ 'మెట్లు! ఈ నాడు సంఘాన్ని ఎదుకుకొంటున్న అతి ముఖ్యమైన సమస్య కులాంతర వివాహం. మాచమ్మ అనే హరిజన అమ్మాయిని ఆంధ్ర బ్రాహ్మణుడు డాక్టర్ సి.పి రావుకు ఇచ్చి వివాహం చేయిస్తారు. హరిజనులకు జరిగే అన్యాయ అక్రమాల్ని అనైక్యతను ఎత్తిచూపుదాడు ఈ కథలో

హరిజనుడైన నరసన్నను సంఘం కలిగించిన బాధల్ని ముఖ్యంగా అగ్రకులస్థులు అతన్ని పెట్టిన హింసల్ని 'నరసన్న పాపాయి' కథలో వర్ణించారు హరిజనుడైన నరసన్నను కాంగ్రెసులో చేర్పించి ఎన్నికల్లో నిలబెట్టి చెన్నపట్నం శాసనసభ్యునిగా గెలిపిస్తాడు రమణ భర్త చెన్నపట్నం శాసన సభ్యుడిగా గెలిచిన రోజున కులమతాలతో ప్రమేయంలేకుండా పంక్తి భోజనం ఏర్పాటు చేయిస్తాడు రమణభర్త ఇతను ఎన్నో ఏళ్ళ నుండి కాంగ్రెసులో ఉండి గాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ నిత్యం ఖద్దరు ధరిస్తాడు ఈ కథలో రమణ, రమణ భర్త,

నరసన్న పాపాయి, నరసన్న పాపాయి అన్న, రత్తాలు, రత్తాలు మరదలు, మేనకోడలు భారతాంబా మొదలగు వారందరూ గాంధేయ వాదులే, అందరూ ఖద్దరు వస్త్ర ధారులే ఈ విషయాల్ని రచయిత రమణ పాత్ర ద్వారా తెలియజేస్తారు "నేనూ, నరసన్న భార్య రత్తాలూ - రత్నమ్మ, ఖద్దరు వడకడం ప్రారంభించాము మావారు ఎప్పటి నుంచో ఖద్దరు కడుతున్నారు ఇప్పుడు నరసయ్య అన్నా, రత్నం మరదలూ, మేనకోడలు భారతాంబా అందరూ ఖద్దరు కడుతున్నాము"

'బొమ్మలరాణి' కథలో కామేశ్వరరావు కూడా గాంధేయవాది అతనికి కాంగ్రెసు అంటే అభిమానం, సాధ్యమైనంత వరకు స్వదేశీవస్తువులే వాడుతాడు

చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకున్నట్లు పెద్దవాళ్ల పేర్లు చెప్పుకొని కొంత మంది దేశంలో అన్యాయాలు అక్రమాలు చేస్తున్నారని రచయిత ఎత్తి పొడుస్తాడు 'తూలికానృత్యం' కథలో అహోబల నరసింహారావు, వాణీ సుందరిని పురుషులంటే నీకు కోపం పోయిందా అనిఅడుగుతాడు అప్పుడు వాణీ సుందరి

"లేదండీ అహోబలం గారూ, పురుషులంటే నాకు మాత్రం నమ్మకం లేదు ఎవరో గాంధీజీ వంటి బ్రహ్మమూర్తి వారి వంటివారు తప్ప పురుషుల్లో మంచి వారెవరున్నారండీ?"

"నేను బ్రహ్మమూర్తిగారి శిష్యుణ్ణికాదా?"

"ఇప్పుడనేక మంది కాంగ్రెసు వాదులు గాంధీగారి శిస్యులు కాదూ ? ఆ శిష్యులు చేసే దురన్యాయాలు, అక్రమాలు లోకమంతా వాసనెత్తి పోవటం లేదూ?"

రచయిత తమ భావాల్ని ఆయా పాత్రల ద్వారా వ్యక్తీకరిస్తాడు 'బండరాళ్ళు' కథలో గాందీజీ సిద్ధాంతాలకు న్యాయంకలుగు తుందో లేదో అని భయం, అనుమానం వ్యక్తం చేస్తారు బాపిరాజుగారు ఈ కథలో

"ఓ భోనగిరి రెడ్డి ఇటు కమ్యూనిస్టులు నీవు ఎరగని, ఊహించలేని నాశన పూరితమైన దౌర్జన్యాల్ని రేకెత్తించి తెలుగు వాడును దగ్ధపటలం చేస్తారే మోనన్న భయము ఆవరించింది "

"అటు కాంగ్రెసు బురఖా తగిలించుకొన్న దొంగలు, దోపిడీ గాండ్రూ, దేశముఖులు, కౌలుదార్లు ఈ నలుగురూ పూజ్యుడైన బాపూజీ పవిత్ర సత్యవ్రతాన్ని

హింసకు ఎరజేసి తెలుగునాటి ప్రజల బ్రతుకులను ఎడారిమయం చేస్తారేమోనన్న అనుమానము కలిగింది ”

రాష్ట్ర సమస్యకు సంబంధించిన కథ 'సంగమేశ్వరం' నరసింహారావు, కృష్ణవేణికి రాష్ట్రసమస్యపై వాగ్వివాదాలు వస్తాయి కృష్ణవేణి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని వాధిస్తుంది ప్రస్తుతం మనకు రాష్ట్ర సమస్య ముఖ్యంకాదు దేశ సమస్యముఖ్యమని నరసింహారావు వాదిస్తాడు "ఏమిటమ్మా నీకు అంతకోపం? దేశ సమస్యల్లో మనస్సు నొప్పించడం మాని రాష్ట్రం రాష్ట్రం అని కూర్చుంటే భారతదేశం అధోగతి పాలు కాక ఏమవుతుంది"ముందు దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక తర్వాత రాష్ట్రం సమస్య ఆలోచించవచ్చునన్న అభిప్రాయం రచయితలో వున్నట్లు మనకు తెలుస్తుంది

'నారాయణరావు' నవలలో నారాయణరావు పాత్ర ద్వారా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు "దేశానికంతా స్వరాజ్యం తెచ్చే ప్రయత్నాలు మాని, ఆంధ్ర రాష్ట్రం మాత్రం తెచ్చే ప్రయత్నం నేను ఆమోదించను" అని అంటాడు అంతే కాక "యావద్దేశబంధ మోక్షానికి పాటు పడవలసిన ఉత్కృష్టవ్యక్తులకు ఆంధ్ర సమస్య సైంధవుడులా అడ్డు పడుతుంది దేశ పరిపాలన చేతికి వచ్చిన తర్వాత మీ చిత్తం వచ్చినట్లు రాష్ట్ర విభజన చేయడం సులభం" అని వాదిస్తాడు ఇదే భావాన్ని 'కోనంగి' నవలలో కూడా వ్యక్త పరుస్తారు బాపిరాజుగారు

వీరు గొప్ప దేశభక్తులు గాంధీజీ పిలుపుమేరకు స్వరాజ్యోద్యమం లో పాల్గొన్న స్వతంత్ర సమరయోధుడు భారతదేశం యొక్క వైశిష్ట్యాన్ని, గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని, వీరు కవిత్వంలో కొనియాడారు వీరికి గల జాతీయాభిమానం కడుమెండు ఈ అభిమానంతో వీరు ఎన్నో జాతీయ గేయాలు వ్రాసి గాంధీజీ ప్రతిభా విశేషాల్ని ఉగ్గడించారు

యుగయుగాల, కొట్ల సంవత్సరాల నాటి భూమి!
మహాభూమీ ! ప్రపంచంలో కల్లా ఎత్తైన కొండలుగల దానా !
సతతమూ ప్రవహించే మహానదులుగలదానా !
జంతువులైనా చొరలేని గాఢ కాంతారాలు గలదానా !
నీటిచుక్కైనా దొరకని ఎడార్లు, ఆలోచనమాత్రాన

"ఏపండైనా నిలువుటెత్తున పండేకొట్ల కొలది
ఎకరాల శాలిభూమీ కల దానా !
నాభారత భూమీ !
-- - -------------------------
------------------------------ "

ఈ ఖండికలో వీరు భారత దేశంలోని కొండల్ని, నదుల్ని, అడవుల్ని, ఎడారుల్ని, భూముల్ని, చెట్లని, వరి, గోధుమ, జొన్న మొదలగు పంటల్ని వివిధ రకాల పళ్ళ జాతుల్ని, తనకు గల జాతీయాభిమానంతో కీర్తించారు ఈ గేయంలో వారికిగల జాతీయాభిమానం పరాకాష్ఠ కెక్కింది

'లేవరా' అనే ఖండికలో భారత మాతను చేతులొగ్గి మనసారా పూజించమంటారు బాపిరాజుగారు

"లేవరా ! భరతపుత్ర లేవరా !
దేవినూత్న శక్తి మూర్తి
దేవి మహా శాంత మూర్తి
భావిమూర్తి భారతమాత
లేవరా ! చేతులొగ్గి మొక్కరా!
నూత్న సృష్టి చిరునవ్వై
నూత్న దీక్ష కళ్ళుమెరసి
యత్న ఫలోన్ముఖ చరితా !
లేవరా ! సుకేతనాలేవరా !

భాపిరాజుగారు భారత మాతకు, భారత దేశనాయకులైన నెహ్రూ, అజాద్, పటేల్, పట్టాభి మొదలగు భారతదేశనాయకులకు జేజేలు పలుకుతారు 'జయజయతు' అనే గేయంలో

"భారతమాత జయతు జయతు
భారత ధాత్రి జయమమ్మా!
జయము నీకు
జయము మాకు

జయ జయ జయ జయ నెహ్రూ
జయ జయ జయ జయ అజాద్జీ
జయ పటేలు పట్టాభీ
జయ మహాంధ్ర కేసరికిన్
జయమమ్మా జయమమ్మా
జయ భారతమాతా !
జయ భారత ధాత్రి

భారత స్వాతంత్ర్యోధ్యమానికి జడిసి దూరంగా వున్న పిరికి పందల్ని రచయిత హెచ్చరిస్తారు 'భేరీ' అనే గేయంలో

"ఎవరో హో పిరికి పంద ?
ఎవరోహో నిద్ర పోతు ?

రొమ్ము తెరచి ఉరుకులోన
చేయి చాచి యీతలోన
వీరు లెవరు ఎదురీతకు ?
శూరులెవరు నావ, నడప ?
ఎవరో హో "

మనో ధైర్యంతో స్వాతంత్ర్య సమరంలో పాల్గొని మునుముందుకు సాగమని 'సాగవోయి' గేయంలో ప్రబోధిస్తాడు

"అందుకే
అందుకే
ముందుకే సాగవోయ్

ఆగకోయ్ అడుగేయి
అడుగేయి తడబడకు
అడుగేయి వేగాన
అడుగు అడుగులు కలపు

"

పురుషులే కాక స్త్రీలు కూడా ఉద్యమాల్లో పాల్గొవాలని 'స్వరూపరాణి' గేయంలో తన అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తారు

"

జై జై మాతా జై జై లంటూ
సిగ్గు విడిచి ఉండూ సేవకు
భారత కుమారీ జనములు మీరూ "

భారతీయుల్ని భానిసలుగా తయారు చేసిన ఆంగ్ల పరిపాలకుల్ని దేశం నుంచి వెళ్ళిపొమ్మంటారు వెళ్ళిపో అనే గేయంలో

"వెడలి పోవోయ్ తెల్ల వాడా
వెడలి పోవోయ్ దేశమొదిలీ
వెడలిపోవోయ్ !
చెడుగులన్నీ మమ్ము ముంచీ
కడకు మమ్ము పశుల చేస్తివి
వెడలిపోవోయ్ !
మూట ముల్లూ కట్టుకోవోయ్

బాట కాదిది నిజమోయ్
మాట లేలా మంచి చెగుగో
మారు చరిత్రను మేమెదిద్దు
కొందు మొయ్ నేటికడనుండీ
వెడలి పోవోయ్"

ఈ రీతిగా బాపిరాజుగారు గాంధీజీ ప్రభావంతో మనలో స్వాతంత్ర్యప్రబోధాన్ని కలిగించారు

బాపిరాజుగారు గాంధీని భగవంతునిగా, అవతారమూర్తి గా భావించి ఆయన గూర్చి లెక్కలేనన్ని గేయాలు వ్రాశారు ఆమహానుభావుని గూర్చి తనివి తీరా శ్లాఘించారు గాంధీపై వీరు వ్రాసిన ఈ క్రింది ఖండిక ఆయన గేయాల్లో తలమానికం వంటిది ఈ గేయాన్ని వీరు హృదయంగమంగా చిత్రీకరించారు

"హిమాలయోత్తుంగ శృంగం - నీ బ్రతుకు
ఉమాపతీ నృత్యరంగం

నీ బోసి నవ్వులో
నీ సృష్టి వాక్కులో
నీ కన్ను జంటలో
రేకులు తిరుగుతూ మహాత్మా !
లోకమోహన మయ్యే !

గాంధీజీని మృత్యుంజయిుడని, సత్యవంతుడని, ఋషి వంటి వాడని, కారణ జన్ముడని ప్రస్తుతించారు 'మృత్యుంజయుడు' అనే గేయంలో

"మృత్యుంజయుడనీవు - ప్రేమ
నృత్యమూర్తి వి నీవు - దివ్య
సత్యజీవివి కావె !

బాపూజీ ! గాంధీజీ !

పులకితా మృత మూర్తి
రావోయి "
బాపూజీ ! గాంధీజీ !

అని కీర్తించారు బాపిరాజుగారు

మరో చోట గాంధీజీని మహాకాంతిగా, దివ్యశక్తిగా, పవిత్రమూర్తిగా, భావించారు. సర్వ వేదాలు ఆయన పలుకులో ఉన్నాయని, సకల వేదాంతాలు ఆయన ముఖంలో వెలుగుతున్నాయని బుద్ధ భగవానుడని ప్రశంసించారు

'ఏమహా కాంతి నీ మూర్తి గా నించె
ఏ దివ్య శక్తి నీరుపూగా వెలిసె
ఏ పవిత్రత చేరినీ వవతారించావా
ఓ మహాత్మా !
ఓ భారతాత్మా !
సర్వ వేదాలు నీ పలుకులో నినదించి
సకల వేదాంగాలు నీ మోములో వెలిగి

భోధిసత్త్వుడ వీవు !
బుద్ధ పరమాత్మ వీవు !
ఓమహాత్మా !
ఓ భారతాత్మా !

'అతడు - ఇతడు' అనే గేయంలో జాతికి మార్గదర్శకుడైన గాంధీ, స్టాలిన్ల్ని మనసారా పొగడుతారు బాపిరాజుగారు

" ..........

..........

దీనబాంధవులు ధీరులు వీరులు

మానవస్వేచ్ఛకు మార్గదర్శకులు
అడుగో గాంధీ
రష్యా స్వేచ్ఛా రాగం అతడు
రష్యా సామ్యపులక్ష్యం అతడు
భారత యుక్తికి పల్లవి ఇతడు
భారతైక్యతాభావం ఇతడు
అడుగో గాంధీ
స్టాలిం లెనిన్ మార్క్సులు చెప్పిన
సామ్య వాదమున సత్యాహింసలు
సంగ మించినదె గాంధీతత్త్వము
అడుగో గాంధీ ''

గాంధీజీ పరమోత్కృష్టుడైన భగవత్స్వరూపుడుగా భావించి కోటి కంఠాలతో జేజేలు పలికి పూజ చేస్తారు 'బాపు' అనే గేయంలో

"కోటి కంఠాలలో జయ జయలు నీకూ !
కోటి హృదయాలలో నే ప్రేమ మాకూ !

కోటి హస్తాంజములు
తోట తోటలపూలు
నీదారి ముగ్గులై
నీ పాద పూజకై
కోటి కంఠాలతో ''

ఇలా అనేక గేయాలు వ్రాసి ఆ మహాత్ముని పై గల భక్తిని, గౌరవాన్ని దేశాభిమానాన్ని ఎలుగెత్తి చాటారు బాపిరాజుగారు

మహాత్ముని జీవితాన్ని, ఆయన అపూర్వ వ్యక్తిత్వాన్ని గుణ గణాల్ని స్వాతంత్ర్యనాయకత్వాన్ని క్షుణ్ణంగా ఆకలింపు చేసుకొని విశేషంగా ప్రభావితులై తెలుగు జాతి సగర్వంగా చెప్పుకోదగ్గ సాహిత్యాన్ని సృష్టించిన ప్రముఖ జాతీయ

వాది బాపిరాజుగారు గాంధీజీ ఆదర్శాల్ని సిద్ధాంతాల్ని ఆశయాల్ని వీరి సాహిత్యంలో అక్షర రూపం దాల్చిన దనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి కాదు

## ఆధార గ్రంధాలు


అడవి బాపిరాజు నవలా

సాహిత్యాను శీలనం - డా॥ మన్నవ సత్యన్నారాయణ

ఆంధ్ర కవిత్వం - గాంధీ

తత్త్వము - డా ॥ వడ్డెంగుట అంకయ్య

ఆధునికాంధ్ర కవిత్వం - ఆచార్య సి నా రె

జాతీయ గీతాలు - సం॥ గురజాడ రాఘవశర్మ

తెలుగు సాహిత్యం -

గాంధీజీ ప్రభావం - మొదలినాగభూషణ శర్మ

తెలుగు నవలా పరిణామము - బొడ్డపాటి కుటుంబరాయ శర్మ

మహతి - యువభారతి ప్రచురణ

# సాహిత్యంలో నవ్వులు

సృష్టిలోని జీవరాసుల్లో మానవ జన్మ ఉత్కృష్టమైంది మానవ జన్మ పొందడాన్ని అదృష్టంగా భావించాలి సృష్టిలో నవ్వగల ప్రాణి ఒక్క మానవుడు మాత్రమే మానవేతర జీవులకు నవ్వే ప్రజ్ఞ లేదు మానవేతన జీవులు నవ్వినట్లు కనబడినా అదినవ్వుకాదని శాస్త్రజ్ఞుల అభిప్రాయం ఉదాహరణకు ఏనుగు గీ పెడుతుంది గాడిద ఓండ్ర పెడుతుంది కుక్క మొరుగుతుంది కోతులు ఇకిలిస్తాయి ఒక్క మాటలో చెప్పాలంటే నవ్వే భాగ్యం మానవేతరులకు లేదు

నవ్వడం ఒక కళ నవ్వు అంటే హాసం మానవుని ప్రసన్నమైన మానసిక ప్రవృత్తిని వ్యక్తీకరించే సాధనమే హాస్యం 'హసి' అనే సంస్కృత ధాతువునుంచి హాసం అనేది పుట్టింది అదే హాస్యంనకు మూలం హసం అనే పదానికి చమత్కారం, చుతురత, పరిహాసం మొదలగు పరాయపదాలు వాడుతారు ఆంగ్లంలో నవ్వును Simple language అని రెండు విధాలుగా పిలుస్తారు నవ్వు ఆనందానికీ, ఆరోగ్యానికీ సంతోషానికి, సంతృప్తులకు గుర్తు అందుకే ప్రముఖ సినీకవి ఆత్రేయగారు 'నవ్వుతూ బ్రతకాలిరా తమ్ముడూ' అని అన్నారు నవ్వని వాడు జీవం లేని వాడితో సమానం

నవ్వు ఎలా ఉంటుంది? నవ్వుకిపేరుంది, కాని రూపంలేదు అంటే రూపరహితమై పేరు మాత్రమే కలది నవ్వు అన్నమాట నవ్వు గూర్చి మన ఆలంకారికులు అనేక విధాలుగా నిర్వచించారు జగన్నాథ పండితరాయులు 'రసగంగాధరము'లో

"వా గంగాది వికార దర్శన జన్మా
వికాసాఖ్యోహాసం:"

వాక్ వాకిరాల్ని, అంగ వికారాల్ని చూడడం వలన కలిగిన మానసిక వికాసం =హాసం

"ఆత్మనః పరస్యే వాయే వేషభాషా
కార వికార విరుద్ధాలంకారా స్పష్ట
భాషణ కుబ్జ త్వాదయస్తద్దర్శన్
శ్రవణ మనోవికారోహాసః"

అని మరో ఆలంకారికుడు చెప్పాడు మనలో గాని ఇతరుల్లోగాని ఉండే వికృత వేషభాషాలంకారాదుల్ని చూచినప్పుడుగాని, వినినప్పుడుగాని, మన హృదయంలో జనించే భావానికి హాసమని పేరు

హాసంను ఒక స్థాయిభావంగా మన ఆలంకారికులు పేర్కొన్నారు

"రతి హాసశోక క్రోధోత్సాహభయ
జుగుప్సా విశ్మయ శమాః స్థాయిభావాః
(కావ్యాను శాసనము)

హాసమను స్థాయి భావం హాస్యరసంగా పరిగణించబడింది హాసంనకు కాణభూతమైంది హస్యం

తనలోగాని, ఎదటివానిలోగా, సమాజానికి భిన్నంగా, వికృతంగా వేష, భాష, భావ, వస్తువు అలంకారాల్ని చూడడం వలనగాని, వినడం వలనగాని ఉదర్భవించే మాకసికమైన భావమేనవ్వు

నవ్వులోని రకాల్ని ప్రముఖ అలంకారికుడు ధనంజయుడు తన గ్రంధంలో

"స్మిత మిహ వికసిత నయనం
కించిల్లక్ష్య ద్విజంతువాసితం
స్యాత్ మధుర స్వరం విహసితం
సశిరః కం పమిదము పహిసతం
అపహసితంసాస్రాక్షం
విక్షిప్తాంగం భవత్యతిహసితం" అని వివరించాడు

చిరునవ్వు, పలువరుస చూపిన నవ్వు, చల్లని చప్పుడుతో కూడిన నవ్వు, తల కంపనతో కూడిననవ్వు, ఆనంద భాష్పాలతో కూడిననవ్వు, కాల్ను చేతులు కొట్టుకొనే నవ్వు అంటూ నవ్వును ఆరురకాలుగా విభజించాడు

"స్మిత మధుమసితం విహసితముప
హసితంచ అపహసితమతిహసితమ్
ద్వాద్వౌ భేదౌ స్యాతాయుత్తమమధ్యా
ధయ ప్రకృతౌ"

స్మితం, హసితం ఉత్తమ మైన నవ్వులనీ, విహసితం, ఉపహసితం మద్యమైన నవ్వులనీ, అపహసితం అతిహసితం అదమమైన నవ్వులని చెప్పడం జరిగింది

నవ్వుకి కొన్ని ప్రత్యేక లక్షణాలున్నట్లు భమిడి పాటి కామేశ్వరరావు తెలిపారు "నవ్వే ఉప్పుడు ముఖం వికసించడం, కళ్లు పెద్దవి అవడం, లేకపోతే సగం అవడం, కనుబొమలు పైకి జరగడం, దవడలు లేవడం, ఎడము అవడం, సొట్టలు పడడం, పెదిమలు బిగవడం, లేకపోతే దూరం అవడం, తలటెక్కింపు, ఝుడింపు, దంతదర్శనం, ఒకవేళ పళ్ళు పొడుగ్గా ఉండి అప్పుడు వాటిని ఆచ్ఛాదని చెయ్యడం, ఇమడని కట్లు పళ్లైతే వాటిని తీసి చేత్తో పుచ్చుకోడం, బుజాలు ఎగరెయ్యడం, మెలికలు తిరగడం, దుంపతెగిపోనూ మొదలైన మాటలతో తిట్టుకేకలు, కూతలు, అరుపులు, చప్పట్లు, బాదులు, ప్రక్కవాళ్లని దిగదోవడం, కళ్లనీళ్లు తుడుచుకోవడం, పొట్టనొప్పి తమాయించడానికి అబ్బ! అబ్బ! ఉండు, ఉండు అంటూ తెమలకుండా మాటాడడం వంటివి నవ్వే సమయంలో కనిపిస్తాయని" [1] చెప్పారు

అసలు నవ్వు ఎందుకు వస్తుంది? నవ్వితే నవ్వు వస్తుంది లేదా నవ్విస్తే నవ్వు వస్తుంది అందరూ నవ్వగలరు కాని అందరూ నవ్వించలేదు మనిషిలోని దుఃఖాల్ని, కష్టాల్ని, నిరాశ నిస్పృహల్ని పారద్రోలి స్వచ్ఛమైన, నిర్మలమైన మనస్సు నుంచి నవ్వు బయటకు వస్తుంది ఆనందసంతోషాలతో పరవశించి నప్పుడు, వింతలు విడ్డూరాలు, చిత్రవిచిత్రాలు చూసినప్పుడు నవ్వుపుడుతుంది ఇతరుల పిరికి తనం, భయం, అజ్ఞానం, అమాయకత్వం వలన అనవసరమైన కోపాన్ని ఇతరులమీద ప్రదర్శించి భంగపడినప్పుడు ఇతరుల గర్వం అణిగినప్పుడు, ధనాశ

1 నవ్వు - భమిడిపాటి కామేశ్వరరావు , భారతి, 1943, ఆగస్టు

వలన కీడు జరిగినప్పుడు, అసబ్యత, అశ్లీలత మొదలైన వాని వలన కూడా నవ్వు వస్తుంది

సుప్రసిద్ధ హాస్యతత్వవేత్త బెర్గ్సన్ మానవుడు యంత్రవత్‌గా వ్యవహరించి నపుడు నవ్వు వస్తుందని అంటాడు జీవం, మార్పు, బుద్ధి అనే లక్షణాల అన్నీ కలిసి వున్న వాల్లు మానవులేకాబట్టి ఏ మానవుల్లో వాటికి కొరతగాని, లోటుగాని, అభావం, వైరుధ్యంగాని కనిపిస్తుందో వాళ్ళని గూర్చి ఇతరులు నవ్వుతారని బెర్గ్సన్ పేర్కొంటాడు

పోలా ప్రగడ సత్యనారాయణ మూర్తిగారు నవ్వుల్లోని రకాల గూర్చి చెప్పారు "కొందరు ఎంత గొప్ప జోక్ లేసినా నవ్వరు చుట్టూవున్న పదిమందీ నవ్వుతూ ఉంటే, అతను నవ్వకుండా గంభీరంగా కూర్చున్నప్పుడు అతని మొహం అదొక రకమైన వికారంగా కనిపించి, నవ్వు పుట్టిస్తుంది అంచేత, నవ్వకపోవడంలో కూడా వికారఛాయలు ఉన్నాయన్నమాట కొందరు పెదవులు నోటికి అటూ ఇటూ నెమ్మదిగా తోస్తూ బలవంతంగా చిరునవ్వు నవ్వుతారు కొందరు 'హుం హుం హుం' అని మూలిగినట్లుగా, నోరు విప్పకుండా లోలోపలే నవ్వుతారు కొందరు 'హె హ్హె హ్హె' అంటూ భీషణంగా నవ్వుతారు దగ్గుతూ నవ్వే వాళ్ళు కొందరు నవ్వుతూ దగ్గేవాళ్లు కొందరు కొందరు నవ్వితే ఉరుము ఉరిమి నట్లుంటుంది బండరాళ్ళు దొర్లుతున్నట్లు గులకరాళ్లు గలగల మన్నట్లు నవ్వగల సామర్థ్యం కొందరిది రుబ్బురోలులో పచ్చడి నలుగుతున్నట్లుంటుంది కొందరి నవ్వు కొందరు నవ్వుతూ మాట్లడతారు అది చూడ్డానికి బాగానే ఉంటుంది మరి కొందరు ప్రతీదానికీ నవ్విస్తూనే మాట్లాడతారు అది వింతగా ఉంటుంది (నవ్వుతూ) 'నిన్న మీరు వచ్చారా?' -అప్పుడు నేనక్కడ లేను మీ పిన్నమ్మ గారి అబ్బాయికి సుస్తీగా ఉందంటే వెళ్లాను' కొందరునవ్వుని మిళాయిస్తూ మాట్లాడితే, మరి కొందరు ఇతను మాబావ మరిది (నవ్వు) ఏలూరులో ఉద్యోగం చేస్తున్నాడు (నవ్వు) వాళ్ళ నాన్నగారు ఇప్పుడక్కరలేరు లెండి (నవ్వు) అనినవ్వులో కూడా వాక్యాలకి వారధి కడుతూమాట్లాడతారు?[2]

2 హాస్యతోరణము - పోలాప్రగడ సత్యనారాయణ మూర్తి, పుటలు 206-207

నవ్వు వలన అనేక ప్రయోజనాలున్నాయి మానసిక ఉల్లాసాన్ని, మానసిక ఆరోగ్యాన్ని సూచించేదే చిరునవ్వు ఆరోగ్యనిమిత్తం ప్రకృతి మానవులకు ప్రసాదించిన దివ్యమైన వరం నవ్వు అనేక సమస్యలకు ఈ నవ్వే పరిష్కార మార్గం అవుతుంది కూడా నవ్వినప్పుడు శ్వాసకోశమంతా ప్రాణవ్రాయుమయం అవుతుంది అందుకే మనం అనుకోకుండ అతికష్టమైన యోగాభ్యాసం చేసినట్లే అవుతుంది

'మాలతీ మాదవము' నాటకంలో నవ్వు ప్రాముఖ్యాన్ని గూర్చి పానుగంటి లక్ష్మీనరసింహం గారు ఇలా చెప్పారు

*"సగరసమగు నవ్వు జగతికి సౌఖ్యమొసగు*
*విరసమగు నెద జగతికి పీడనిచ్చు*
*బాకు పోటుననే వుండు బాగుపడును*
*నవ్వుచేఁబుట్టుగా యంబునయముగాదు "*

*"నవ్వుచే కొన్ని రోగముల్ నాశమొందు*
*నవ్వు చేత దీర్ఘయువు నివ్వటిల్లు*
*నవ్వు చేతనే పూర్వజన్మంబు గలద*
*ఉంచుమనవారు వెనుక సాధించినారు "*

*జాషువా గారు నువ్వలోని రకాల్ని ప్రయోజనాల్ని ఇలా చెప్పారు -*
*"నవ్వవు జంతువుల్, నరుడునవ్వును నవ్వులు చిత్తవృత్తికిన్*
*దివ్వెలు, కొన్ని నవ్వులెటు తేలవు, కొన్ని విషప్రయుక్తముల్*
*పువ్వులు వోలె ప్రేమరసమున్ వెలిగ్రక్కు విశుద్ధమైనవే*
*నవ్వులు సర్వదుఃఖదయనంబులు, వ్యాదులకున్ మహౌషధుల్"*

రష్యాలో ఏడుసంవత్సరాలు షరాన్స్కీ రాజద్రోహం నేరంపై దీర్ఘ కాలం కఠిన కారాగార శక్ష అనుభవించి, విడుదలైన తర్వాత ఇజ్రాయేల్ నుంచి ఇంటర్వ్యూ ఇస్తూ 'జైలులో ఎదురైన మానసిక శారీరక సంబందమైన సమస్యల్ని తన హాస్య ప్రియత్వం ద్వారా అధిగమించగలిగాను' అని చెప్పాడు దీన్ని బట్టి మనిషి విషాద రోగానికి నవ్వు ఒక మంచి 'టానిక్' అని తెలుస్తుంది

ఏయే సందర్భాల్లో నవ్వాలి? ఏయే సందర్భాల్లో నవ్వకూడదనేది తెలిసిన వాడే సహృదయుడు, రసికుడు, సరజ్ఞుడు నవ్వదగిన సందర్భాలవలె నవ్వ కూడని సందర్భాలు కూడా వున్నాయి మానవునికి పుట్టుకతో సహజంగా వచ్చిన

అంగవైకల్యాల్ని చూచి నప్పుడు అంటే కుంటితనం, గుడ్డితనం, నత్తి, చెముడు మున్నగునవి చూచినప్పుడు నవ్వకూడదు ఇతరులు కష్టపడినప్పుడు, పొరపాటున ఇతరులు కాలుజారి క్రింద పడినప్పుడు, నీచుల్ని, హీనుల్ని చూచి నప్పుడు నవ్వకూడదు

సమయ సందర్భాల్ని చూచి నవ్వాలి లేకపోతే ఆనవ్వు ఎన్నో అనర్థాలకు దారి తీస్తుంది అందుకే 'నవ్వు నానార్థాలు చేటు' 'నవ్వు నాలుగువిధాలచేటు' అని జన స్మృతిలో నానుడులున్నాయి నవ్వువలన ఉద్యోగాలు పోయినవారు, సంబందాలు తప్పినవారు చివరకు ప్రాణం పోయినవారు కూడా లేక పోలేదు

కాళిదాసు 'రఘువంశము'లో శూర్పణఖ రాముని ప్రేమించి తిరస్కరింపబడుతుంది తర్వాత లక్ష్మణుని ఆశ్రయస్తుంది అప్పుడు లక్ష్మణుడు ముందుగా రాముని ప్రేమించావు కాబట్టి నీవు నాకు వదినతో సమానమైన దానవని అంటాడు మరల శూర్పణఖ రాముని ఆశ్రయింస్తుంది ఇరువురి అన్నదమ్ముల మధ్య బంతి ఆటవలె పరిణమించిన శూర్పణఖ ప్రేమ వ్యవహారం చూసిన సీత ఫక్కున నవ్వుతుంది ఈ నవ్వుతో శూర్పణఖ గుండెలో భరింపరాని కోపం పుడుతుంది

*"ఫలయస్యో పహాసస్య సద్య ః*
*ప్రాప్స్యసి పశ్యమామ్।*
*మృగ్యాః పరిభవోవ్యాఘ్ర్యా*
*విత్య వేహిత్వయాకృతమ్"॥* (12-37)

సీత నవ్విన నవ్వుకు శూర్పణఖ చెప్పరాని కోపం చెంది నీవు నవ్విన నవ్వుకు ఫలితాన్ని అచిరకాలంలోనే పొంద గలవని హెచ్చరిస్తుంది ఆడులేడి, పులిని వెక్కిరించి నప్పుడు ఏమి జరుగునో తెలుసుకుంటావని అంటుంది.

*"ఇత్యుక్త్వామైధిలీం భర్తు*
*రంకేని వసతీం భయాత్।*
*రూపం శూర్పణఖానామ్నః*
*సదృశం ప్రత్య పద్యత్"॥* (12-37)

శూర్పణఖను చూసిన సీత భయపడి రాముని ఒడిలో వాదిగిపోతుంది శూర్పణఖ అనే పేరుకు తగినట్లుగా రూపంతో మరింత భయం గొలుపుతూ ఆ రక్కసి ప్రత్యక్షమవుతుంది ఇలా నవ్వు వలన అనేక అనర్థాలు కలిగి చివరకు కీడు కలగడానికి అవకాశాలున్నాయి

జానపద రామాయణములో రావణ వధానంతరం సీతారాములు అయోధ్యకు తిరిగి వచ్చిన తర్వాత ఎల్లదేవతల సమక్షంలో వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం జరుగుతుంది అప్పుడు హనుమంతుడు శ్రీరాముని పాదాల్ని ఒత్తుచుంటాడు. ఆ సమయంలో లక్ష్మణుడు కిల కిల నవ్వుతాడు ఈ నవ్వుఎన్నో అనర్థాలకు దారితీస్తుంది లక్ష్మణుని నవ్వుకు కారణం తెలియక ఆ సభలోని వారందరూ రకకరాల అర్థాలు తీసుకొని తమకు అన్వయించుకుంటారు జాలరి పడుచును నెత్తిన ఎక్కించు కొన్నందుకు లక్ష్మణుడు తన్ను చూచి నవ్వెనేమోనని శివుడు అనుమానించి తలవంచుకుంటాడు ఈశ్వరుడు పెండ్లికి తన్ను పిలువగా తాను, కురచపిక్కలతో బుడిబుడి నడకలతో నడుచుచుండగా తన నడుం విరుగుట చూసి నవ్వెనేమోనని జాంబవంతుడను కొని బాదపడతాడు ఎల్లప్పుడూ రాజునకు పానుపై వుండి, పగవానికి బక్కుడైనందుకు తన్ను చూచి నవ్వెనేమోనని శేషుడనుకొని చింతిస్తాడు తన తండ్రి పంపిన కూడును సంతోషంతో తాను తిన్నందుకు తన్ను చూసి నవ్వెనేమోనని అంగదుడు భావిస్తాడు తన అన్న వాలిని రాముడు చంపిన తర్వాత తన వదినె తారను భార్యగా చేసుకొని కిష్కంధనేలుచూ గర్వించాడని, తన్ను చూచి నవ్వెనేమోనని సుగ్రీవుడు సిగ్గు చెందుతాడు తన అన్న రావణుని ఆయుర్మర్మాలు తెలిసి రామునిచేత అతన్ని చంపించి, అక్షౌహిణుల్ని చంపించి లంకకు తాను రాజై నందులకు తన్నుచూచి నవ్వెనేమోనని విభీషణుడు విచారపడతాడు తాను మిక్కిలి గొప్పవాడై కూడా పడుచువాని చేత పట్టు వడినందులకు తన్నుచూచి నవ్వెనేమోనని హనుమంతడు తలుస్తాడు తన తల్లి కైక, రాజ్యాన్ని అంతా పుచ్చుకొనిరామ లక్ష్మణుల్ని భయంకర అడవులకు పంపినందుకు అతడు నవ్వెనేమోనని భరతుడు, శత్రుఘ్నుడు బిడియపడతారు రాముని చేత పట్టుబడిన భార్యను విడిచి ఆరునెలలైన తర్వాత ఆమె తొడలపై

తల పెట్టుకొని ఉన్నాడని తన్ను చూచి నవ్వేనేమోనని సీత తలుస్తుంది ఇంకా 'నన్ను అనరాని మాటలు అన్నావు, ఆడవాళ్ళ మాటల్ని నమ్మరాదని' లక్ష్మణుడు నవ్వేనేమోనని సీతభావిస్తుంది ఇలా లక్ష్మణుడు నవ్వే నవ్వునానాఅర్థాలకు దారితీసి సభలో పెద్ద గందరగోళం జరుగుతుంది

మయసభలో దుర్యోధనుడు చేసిన చేష్టలకు ద్రౌపది నవ్వుతుంది ఆనవ్వే భారతయుద్ధానికి కారణభూతమవుతుంది

భీష్ముడు మరణశయ్యమీద వుండి, రాజనీతి శాస్త్రాన్ని మనుమలకు బోధిస్తాడు ఆసమయంలో ద్రౌపది ఫక్కున నవ్వుతుంది ద్రౌపది నవ్వు, అర్జునునికి కోపం తెప్పిస్తుంది ఆ కోపంతో అర్జునుడు ద్రౌపది మీదకు ఉరుకుతాడు అప్పుడు కృష్ణుడు, అర్జునుని వారించి, అసలు ద్రౌపది ఎందుకు నవ్విందో తెలుసుకోమంటాడు జీవితాంతం యీ శాస్త్రప్రవచనాలకు విరుద్ధంగా నడుచుకొని, అంతిమసమయంలో యీ బోధనలు దేనికాయని ద్రౌపది నవ్వినట్లు అర్జునుడు తెలుసుకుంటాడు ద్రౌపదినవ్విననవ్వుకు భీష్ముడు "ద్రౌపదికి నవ్వే అధికారం వుంది ఆమె నవ్విన నవ్వుకు మీకు మరో విషయం కూడా చెపుతాను అది ఏమంటే బుద్ధిమంతుడైన వాడు ఎందడూ ప్రభుత్వం అధికార పదవుల్లో వుండకూడదని అంటాడు

అందచేత సమయ సందర్భాలు గమనించి నవ్వాలి నవ్వు సాధ్యమైనంత వరకు ఇతరుల్ని ఎటువంటి పరిస్థితుల్లోను బాధింపకూడదు తాను నవ్వక ఇతరులచే నవ్వించబడే నవ్వే ఉత్తమమైన నవ్వు అదే అసలు సిసలైన బంగారపునవ్వు అమృతం చిందించేనవ్వు

ఆది కవి నన్నయ్యనుంచి నేటి వరకు వున్న మన సాహిత్యంలో మంచి నవ్వు, లేనవ్వు, వింతనవ్వు, వెగటునవ్వు, మున్నగు నానా విధాలైన నవ్వులు వాడబడ్డాయి. తిక్కనతన నిర్వచనోత్తర రామాయణంలోను, భారతంలోను ఇరువది రకాలైన నవ్వులు వాడినట్లు ఆంధ్రశేషగిరిరావుగారు పేర్కొన్నారు [3] పింగళిసూరన ప్రభావతీ ప్రద్యుమ్నము'లో నాలుగు రకాల నవ్వులు వాడినట్లు డాక్టర్

3 తిక్కన నవ్వులు - ఆంధ్రశేషగిరిరావు , భారతి, 1941, ఫిబ్రవరి, పు 165

ఆర్ చంద్రశేఖర రెడ్డి చెప్పారు [4] అడివి బాపిరాజుగారు తన కథా సాహిత్యంలో నలభైరెండు విధాల నవ్వుల్ని వాడినట్లు డాక్టర్ వి సిమ్మన్న చెప్పారు [5] భమిడిపాటి కామేశ్వరరావుగారు లయాటిన నవ్వు, తుపాకీనవ్వు, కొనవూపిరినవ్వు, కోతినవ్వు, దాగుడు ముచ్చినవ్వు, జోకునవ్వు, దగ్గునవ్వు, కొలిమి తిత్తినవ్వు, గూడ్స్ బండినవ్వు, విషపునవ్వు మొదలైన అనేక నవ్వులున్నట్లు తెలియజేశారు [6] ఈ విధంగా తెలుగు సాహిత్యంలో ఆయాసందర్భాల్లో పాత్రల ముఖాభినయనానికి అనుగుణంగా, పరిస్థితుల్ని అనుసరించి, పలురకాలైన నవ్వుల్ని మన కవులు రచయితలు వాడారు

తెలుగు సాహిత్యంలోని నవ్వుల్ని ప్రధానంగా పదిరకాలుగా విభజించవచ్చు అవిఇవి 1 చిరునవ్వులు 2 పెద్దనవ్వులు 3 పెదవినవ్వులు 4 ఉత్తమ నవ్వులు 5 నీచనవ్వులు 6 ప్రశాంతనవ్వులు 7 జాలినవ్వులు 8 విషపునవ్వులు 9 నిర్లక్ష్యపు నవ్వులు 10 ఇతరనవ్వులు

మనస్సు యొక్క సంతోషానికి ఆనందానికి కారణమైంది చిరునవ్వు చప్పుడుతో కూడుకొనిన నవ్వులు పెద్ద నవ్వులుగా పరిగణించవచ్చు స్నేహితులు, బంధువులు మున్నగువారు దూరాన కనబడినప్పుడు పెదవినవ్వులు పుడతాయి నిష్కల్మషమైననవ్వుల్ని గొప్పనవ్వులుగా ఉత్తమనవ్వులుగా పేర్కొనవచ్చు ఇతరుల్ని హేలన చేస్తూ చులకన భావంతో చూస్తూ నీచభావనతో నవ్విన నవ్వులు హీనమైన నవ్వులు ఎటువంటి మానసిక ఒత్తిడిలు కాకుండా సంతృప్తితో, సంతోషంగా, పవిత్రంగా నవ్వేనవ్వులు ప్రశాంతనవ్వులు ఇతరులు కష్టాల్లో వున్నపుడు సానుభూతిగా నవ్వేనవ్వు, బాధల్లో వున్న వ్యక్తే, నిస్సహాయస్థితిలో తనంతట తాను నవ్వేనవ్వులు ఈ కోవకు చెందుతాయి ఇతరుల మీద ద్వేషం, కోపం మొదలైనవి వున్నా సభ్యత కోసం ఆద్వేషం కోపం బహిర్గతం కాకుండ కప్పిపుచ్చుకొంటూ

4 శిల్ప ప్రభావతి, ప్రభావతీ ప్రద్యుమ్న కావ్య విమర్శ - డాక్టర్ రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, పు 240

5 అడివి బాపిరాజు కథలు, కవిత్వం - ఒక పరిశీలన - డాక్టర్ వి సిమ్మన్న (అముద్రితం) 1985 , పు 251

6 నవ్వు - భమిడిపాటి కామేశ్వరరావు భారతి 1941 ఆగస్టు, పు 119

నవ్వేనవ్వులు విషపు నవ్వులు ఎదుటివానిపై సదాభిప్రాయం లేనపుడు తక్కువ అంచనా వేసినపుడు కలిగే నవ్వులే నిర్లక్ష్యపు నవ్వులు

సాహిత్యంలోని ఆయాకవులు రచయితలు ప్రయోగించిన వివిధ రకాల నవ్వుల్ని గూర్చి ఇంకా పరిశీలించవలసివుంది

## ఆధారగ్రంథాలు


తెలుగు హాస్యం - ముట్నూర్ సంగమేశం
మనహాస్యము - మునిమాణిక్యం నరసింహారావు
మహాభారతం - తిక్కన
రఘువంశము - కాళిదాసు
శిల్పప్రభావతి, ప్రభావతీ
ప్రద్యుమ్నకావ్యవిమర్శ - ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి
హాస్యతోరణము - సం॥ పోలాప్రగడ సత్యనారాయణమూర్తి


## వ్యాసాలు


చిరునవ్వు - గుడ్లదొన రాఘవశర్మ, గృహలక్ష్మి, 1955, జులై
తిక్కన నవ్వులు - ఆంధ్ర శేషగిరిరావు, భారతి 1941, ఫిబ్రవరి
నవ్వు - భమిడిపాటి కామేశ్వరరావు భారతి, 1943, ఆగస్టు
నవ్వు - గంటి కృష్ణవేణమ్మ
గృహలక్ష్మి, 1949, అక్టోబర్
బాపిరాజు నవ్వులు - డా॥ వి సిమ్మన్న, నవభారతి, 1983, మార్చి
ముసి ముసి నవ్వులు - ఆదివిష్ణు, ఈనాడు, దిన పత్రిక, 26-7-1982

# బాపిరాజు సాహిత్యం - మనోవిశ్లేషణ

ఆధునిక సాహిత్యంపై ఫ్రాయిడ్, అడ్లర్, యూంగ్ మొదలగువారి మనోవైజ్ఞానిక సిద్ధాంతాల ప్రభావం కనబడుతుంది మనస్తత్వ శాస్త్రంలో విప్లవాత్మకమైన మార్పులకు కారకుడైన సిగ్మండ్ ఫ్రాయిడ్ మనో విశ్లేషణ సిద్ధాంతాలకి ఆద్యుడు, ఆరాధ్యుడు ఫ్రాయిడ్ అనే జర్మనీ శాస్త్రవేత్త ఈ మనోవిశ్లేషణను మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పాడు మానసిక పరిణామాలకు కారణాల్ని కనుగొనడమే మనోవిశ్లేషణ అని విపులంగా విచారించాడు ఫ్రాయిడ్

తెలుగు సాహిత్యాన్ని బాపిరాజుగారి నవలలు, కథలు సుసంపన్నం చేశాయి వీరి నవలలు, కథలు ఇటు సాహితీలోకంలోను అటు సమాజంలోను ఎనలేని ప్రాముఖ్యత సంతరించుకున్నాయి ప్రత్యేకంగా మనస్తత్వ విశ్లేషణ ప్రధానమైన నవలలు, కథలు వ్రాయకపోయినా మనస్తత్వ సిద్ధాంతాలు గూర్చి అవగాహన వీరి సాహిత్యంలో కనబడుతుంది అందుకే వీరు సృష్టించిన పాత్రల స్వభావం, ప్రవర్తన సమాజంలోని మనస్తత్వానికి అద్దం పడుతున్నాయి

వీరి మంచి నవల్లో తుఫాన్ ఒకటి 'తుఫాన్' నవలలో శ్రీనాధమూర్తి వలచి ప్రేమించి, ఆరాధించిన దేవత శకుంతల హఠాన్మరణంతో తీవ్రమైన మానసిక సంక్షోభానికి గురి అవుతాడు మనశ్శాంతి కోసం తల్లిని తోడు తీసుకొని కాశీయాత్రకు బయలుదేరుతాడు ఈ కాశీయాత్ర శ్రీనాధమూర్తికి అధ్యాత్మిక చింతనగాక, దేవుని పట్ల కసిని పెంచుతుంది తన ప్రేయసిని తనకు కాకుండా చేసిన భగవంతుని మీద కసి పెంచుకుంటాడు శ్రీనాధమూర్తి నీతి నియమాలకు తిలోదకాలిచ్చి అక్రమపద్ధతిలో స్త్రీ వాంఛను తీర్చుకోవడమే మార్గమని

అనుకుంటాడు శ్రీనాథమూర్తిలో నిబిడీకృతమైన కామదాహమే ఈ రూపంలో అతనిని ఆత్మ వంచనకు ప్రోత్సహించిందని చెప్పవచ్చు

కామపీడితుడైన శ్రీనాథమూర్తి ఒకనాడు వేశ్యల యింటికి వెళ్ళి డబ్బు యిచ్చి ఏం చెయ్యకుండానే వచ్చేస్తాడు కాశీలోనే ఒక 'పండా' భార్య సుశీలతో శ్రీనాథమూర్తి పరిచయం ఏర్పడుతుంది కాని ఆమెతో శారీరక సంబంధం పెట్టుకోడు సుశీల బాధపడుతుంది శ్రీనాథమూర్తి కామానికి శకుంతల స్మృతి అడ్డుగోడలేస్తుంది

ఒక్కొక్కప్పుడు శ్రీనాథమూర్తి తనలోని కామాన్ని అణచుకోలేక కాశీయాత్ర చేస్తూ అందమైన అతివల్ని చూస్తూ మనస్ఫూర్తిగా సంతోషిస్తూ ఉంటాడు "ఎన్ని వస్త్రాలు ధరించిన జవ్వనికైనా మనసులో వివస్త్రను చేసి ఊహిస్తూ తన నీరసత్వానికి పళ్ళు కొరుక్కుంటూ ఉండేవాడు" స్నాన ఘట్టాల దగ్గర పొంచి ఉండి, అందమైన సుందరాంగుల సహజ సౌందర్యాన్ని తనివితీరా చూచి, మానసిక ఆనందం పొందుతాడు

శ్రీనాథమూర్తిలో శకుంతల స్మృతికీ, తన శరీరం కోరే సుఖానికీ మధ్య జరిగిన తీవ్రమైన సంఘర్షణను రచయిత 'తుఫాను' నవలలో అతి చక్కగా చిత్రీకరించారు శ్రీనాథమూర్తిలోని సంఘర్షణను 'లిబిడో'లోని భావాలకు 'సూపర్ ఇగో' ద్వారా ఉత్పన్నమయ్యే భావాలకు మధ్య సంఘర్షణగా చెప్పుకోవచ్చు ఈ నవలలో మానసిక సంఘర్షణల్ని బాపిరాజు గారు అపురూపంగా చూపిస్తారు శ్రీనాథమూర్తి పాత్రచిత్రణే ఇందుకు చక్కని ఉదాహరణ "శ్రీనాథమూర్తి కథలో మనస్తత్వ శాస్త్రంలో చెప్పబడే అనేక విషయాలు అన్వయం కనబడుతుంది శ్రీనాథమూర్తి శకుంతల ధరించిన లంగాల్ని బాడీల్ని తనపెట్టిలో ఉంచుకోవడమూ వాటిని ముద్దుపెట్టుకోవడమూ Fetishism ను జ్ఞాపకానికి తెస్తే, తనను తాను హింసించుకొనే ధోరణిలో శ్రీనాథమూర్తి దేవుళ్ళ మీద పగతీర్చుకోవాలనుకోవడం Masochistic sabotage ని జ్ఞాపకానికి తెస్తుంది "

హేమకుసుమాసుందరి శ్రీనాథమూర్తిని ప్రేమించి పెళ్ళిచేసుకోవాలని అనుకుంటుంది పెళ్ళి అంటే ఆమెకు ఇష్టం ఉండదు అందుకే తీర్థ మిత్రుడితో లేచి పోతుంది ఆమెలో పాతుకుపోయిన సనాతన భారతీయ తత్త్వం అందుకు

అంగీకరించదు తత్కారణంగా తీర్థమిత్రుణ్ణి మార్గమధ్యంలో వదలివేసి తన యింటికి వెళ్ళిపోయి, ప్రేమించిన శ్రీనాథమూర్తినే వివాహం చేసుకుంటుంది. స్వేచ్ఛా ప్రణయ సిద్ధాంతానికీ, సాంప్రదాయానికీ మధ్య జరిగిన సంఘర్షణను రచయిత చక్కగా చిత్రీకరించారు. చివరకు బాపిరాజుగారు సంప్రదాయానికి ప్రాముఖ్యం ఇచ్చారు శ్రీనాథమూర్తి, హేమకుసుమాసుందరి పాత్రల మనస్తత్వాల్ని లోతుగా తరచి తరచి పరిశీలించాడు రచయిత

'అడవి శాంతిశ్రీ' నవలలో శాంతిశ్రీ అపురూప సౌందర్యవతి. ఆమెకు పురుషుల పట్ల మోజు ఉండదు అంతేకాక వివాహం, సంసార జీవితం పట్ల ఆసక్తి ఉండదు. చిన్నతనం నుంచీ శాంతిశ్రీ మనస్తత్వం అలాంటిది "ఆమె అర్భాలనాటి నుండి నవ్వి ఎరుగదు. మహారాజు ఎన్ని విచిత్రాలయిన ఆట వస్తువులు యిచ్చినా, ఆ బాలికలో ఏమీ మార్పు వచ్చేదికాదు చీనాంబరాలు కట్టి, ముద్దులొలికే బట్టలు ధరింపచేసినా, శాంతిశ్రీలో ఏమియు సమ్మోదము లేదు. ఆమెకు నగలు ధరించాలనే యిచ్ఛలేదు " ఇటువంటి మనస్తత్వంగల శాంతిశ్రీని బ్రహ్మదత్తుడు తన ప్రేమలోనికి దింపి ఆదర్శ మహిళగా తీర్చిదిద్దాడు రచయిత ఈనవలలో పాత్రల మనస్తత్వాన్ని మనోరంజకంగా చిత్రీకరించారు

'నారాయణరావు'నవల ఫ్రాయిడ్ ప్రణాళికకి, వాస్తవికతలకీ ఓ రకంగా ఆ భావ ప్రదర్శనం అని అరిపిరాల విశ్వంగారు అన్నారు.

బాపిరాజుగారు కాల్పనిక సాంఘిక చారిత్రక కథలు వ్రాశారు. వీరు మానవ మనస్తత్వాన్ని సునిశితంగా పరిశీలించారనడానికి ఆయన కథా సాహిత్యంలో అనేక ఉదాహరణలు కనబడుతున్నాయి.

'నరపతి' కథలో నరపతి మనస్తత్వం విచిత్రమైంది నరపతికి తాను పురుషుడననే అహంభావం ఉంటుంది. ఇది సుపీరియారిటీ కాంప్లెక్సు ఈ భావంతో స్త్రీని నీచంగా చూస్తాడు చివరకు పెళ్ళి కూడా చేసుకోడు నరపతి ఒక సామంతరాజుని ఓడించి అతని కుమార్తెను చెరపట్టుకొని వస్తాడు అలా చెరపట్టుకొని వచ్చిన ఒక శత్రురాజు కుమార్తె అందం అతన్ని ఆకర్షిస్తుంది. ఆ సుందరిని పిలిపించి 'నీ అందం నాకు అసహ్యం వేస్తుంద'ని అంటాడు. చూశారా! ఈతని మనస్తత్వం ఎంత చిత్రమైందో! తనదగ్గర ఉన్న జాతి కుక్కను ఆమె వైపుకు

పురిగొలుపుతాడు ఆమె చాకచక్యంతో కుక్కను ఓడించి ఛాలెంజ్ చేస్తూ నరపతిని యుద్ధానికి రమ్మంటుంది ఇద్దరూ ఘోరాతి ఘోరంగా యుద్ధం చేస్తారు. చివరకు ఆమె ఓడిపోయి మూర్ఛపోతుంది మ మొదట్లో సంతోషిస్తాడు. తర్వాత తన చేతిలోని కత్తిని పారవేసి "ఆమెను ఎత్తుకొని తన హృదయానికి హత్తుకొని నీ పాద ధూళిని తాకడానికయినా నాకు అర్హత లేదు నా ప్రాణానికి ప్రాణం నా ఆత్మకు పరమేశ్వరి అయిన దేవిని నరుక్కున్నాను అని క్షమించమని కోరుకుంటాడు. ఎన్నో సపర్యలు కూడా చేస్తాడు. ఆమెకు స్పృహ వస్తుంది కౌగిలించుకుంటాడు పెళ్ళి చేసుకుంటాడు. అప్పటినుంచి నరపతికి స్త్రీపై ఉన్న ద్వేషం ఏవగింపు, అసహ్యం, చిన్నచూపు పటాపంచలవుతాయి నరపతికి ఉన్న సుపీరియారిటీ కాంప్లెక్స్, భావాల క్రమేపి తగ్గడమేగాక స్త్రీపై ద్వేషం పోయి చివరకు ప్రేమమూర్తిగా మారుతాడు.

'భోగీరలోయ' కథలో జ్యోత్స్నాప్రియ శిల్పాచార్యులకు స్త్రీలంటే చిన్నచూపు. వారికి విద్యనేర్పడం అతని నియమాలకు సిద్ధాంతాలకు వ్యతిరేకం సుపీరియారిటీ కాంప్లెక్సు భావాలు కలిగిన మనస్తత్వం జ్యోత్స్నా ప్రియశిల్పాచార్యులది ఈభావాలన్నీ కల్హారమాల సంపూర్ణ ప్రేమతత్వం ద్వారా రూపుమాసిపోతాయి స్త్రీకి విద్యకూడదనే సనాతన సంప్రదాయ మనస్తత్వం గల ఆచార్యులు కూడా కల్హారమాలకి చదువు చెపుతూ ఆమెను అంతరాంతరాల్లో ప్రేమమూర్తిగా భావించుకోవడం వల్ల అంతకుముందు తనలోని బూజుపట్టిన ఛాందసభావాలకు స్వస్తి చెప్పడంతో స్త్రీ అభ్యుదయాన్ని కాంక్షించినట్లే అయింది

'మెట్లు' కథలో మాచమ్మ తనకు చదువులేదని, అందంలేదని డబ్బులేదని మాలకులానికి చెందినదాన్నని 'ఇన్ఫియారిటీ కాంప్లెక్సుకు లోనవుతుంది ఆమె న్యూనతా భావం ద్వారా కృంగిపోకుండా 'కాంపెన్సేటివ్ యాక్టివిటీ ఆధిక్యతను ఊహించుకొని ఉన్నత విద్యల్ని అభ్యసిస్తుంది. మాచమ్మ లాంటి మనస్తత్వంగల మనుషులు నేటి సమాజంలో మనకు కోకల్లలుగా కనబడతారు. చివరకు వైద్య కళాశాలలో చేరి మాచమాంబగా పేర్చు మార్చుకుంటుంది మాచమాంబ వైద్య విద్యను పూర్తిచేసి డాక్టర్ రావును పెళ్ళి చేసుకుంటుంది. ఆమె తన న్యూనతా భావాల్ని అధిగమిస్తూ ఉచ్ఛస్థితికి చేరుకుంటుంది. మాచమ్మ చిన్నతనం నుంచి

స్వయం కృషితో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అనుకున్న పని సాధించి 'శభాష్' అనిపించుకుంటుంది దీన్నిబట్టి న్యూనతాభావం ఉండే మనిషి ప్రగతి కుంటుపడుతుందని, ఈ భావం ఉన్నా పట్టుదల కృషి ఉంటే ఎంతటి ఉన్నత స్థానాన్నైనా పొందవచ్చుననే విషయం ఈ పాత్ర ద్వారా తేటతెల్లమవతుంది

'సంధ్యానృత్యం' కథలో అరవింద తండ్రి చంద్రారెడ్డిని, వేమారెడ్డి చిత్తుగా ఓడించి అతని రాజ్యాన్ని వశపరచుకొని రాజ్యంనుంచి తరిమివేస్తాడు వేమారెడ్డి తర్వాత అతని కుమారుడు కుమార వీరుడు రాజ్యాన్ని పాలిస్తాడు చంద్రారెడ్డి తన కూతురిని నాట్యశాస్త్రం నేర్పించడం కోసం పృధుకల్పాచార్యుల దగ్గర చేర్పిస్తాడు కుమార వీరుడు కూడా నాట్యం నేర్చుకోవడం కోసం అదేగురువు దగ్గర చేరుతాడు ఇద్దరు ఒకరినొకరు లోలోన ప్రేమించుకుంటారు కాని ప్రేమ విషయాలు వ్యక్తం చేసుకోలేదు. ఒకనాడు కుమార వీరుడు అద్భుతంగా తన నృత్యకళాప్రజ్ఞను ప్రదర్శిస్తాడు అరవింద అతని నాట్యకళను చూసి ముగ్ధురాలై తన్మయం చెందుతుంది. కుమారువీరుడు అరవిందను అంత పురానికి తీసుకొని వెళ్ళి దాసీలతో పరిచర్యలు చేయిస్తాడు అరవింద, కుమారవీరుని పట్టుపూర్వోత్తరాలు తెలుసుకొని "గురువుగారైనా నాకీ రహస్యం చెప్పినారు కాదు ప్రభు గౌరవం వారిని చెప్పనిచ్చినది కాదు కాబోలు! నాబీద తనం కదా ఈతనికి నన్నింత చులకన చేసింది" అని పరిపరివిధాల ఆలోచనలతో తర్కించుకుంటూ కుమిలిపోతుంది ఇలా అరవింద ఆలోచించడానికి కారణం ఆమెలోగల 'ఇన్ ఫిరియారిటీ కాంప్లెక్సుయే' అంతేకాక తనలేమిని ఆధారంగా చేసుకొని తనను పొందాలని ప్రయత్నిస్తున్నాడని భావిస్తుంది. ఇటువంటి మనస్తత్వంగల అరవింద, చివరకు కుమారవీరుని నిష్కళంక ప్రేమ తత్వాన్ని చూరగొంటుంది

'తూలికా నృత్యం' కథలో పద్మ ప్రియ బ్రహ్మమూర్తిని ప్రేమిస్తుంది ఆ విషయాన్ని బ్రహ్మమూర్తితో చెప్పడం ఆమెకు సిగ్గు. బ్రహ్మమూర్తి పద్మప్రియకు 'నీకు ఆశయ పురుషుడు ఉన్నాడా?' అని అడుగుతాడు. ఆమె సిగ్గుతో ఎవరూలేరు అని అంటుంది అసలు పద్మప్రియ అతన్ని గాఢంగా ప్రేమిస్తుంది. కాని ఆమెకు ప్రేమ విషయాలు మాట్లాడటం సిగ్గు ఎన్నిసార్లో ఆమె అతని పాదాలపై వాలి "నువ్వు నా ఆత్మేశ్వరుడవు, నాకు దేవుడవు, నా ప్రభుడవు, నా ఆత్మ, నాశక్తి, నా

దేహము నీకు బానిసను నన్ను ఏలుకో! నన్ను గాఢంగా కౌగలించుకో!" అని తన మనసులోని భావాల్ని బ్రహ్మమూర్తికి విన్నవించుకోవాలనుకుంటుంది కాని సిగ్గుచేత చెప్పలేక పోతుంది ఆమె సిగ్గుకు కారణం 'ఇన్ఫిరియారిటీ కాంప్లెక్సుయే'

తమ వాంఛల్ని పురుషుల్లాగ స్వేచ్ఛగా వ్యక్తీకరించలేని స్త్రీలు, నేటిసమాజంలోనూ కనిపిస్తారు అయితే ఇక్కడ పద్మప్రియపై భావానికి భిన్నంగా మనోధైర్యంతో, తనలోనిబిడీ కృతమైన ప్రేమ తత్వాన్ని వ్యక్తీకరించడం ద్వారా 'ఇన్ఫిరియారిటీ కాంప్లెక్స్' పోగొట్టుకో గలుగుతుంది అందువల్లే బ్రహ్మమూర్తితో ' నా మనసు మీకు అర్పించుకుంటున్నాను' అని అంటుంది ఈ విధంగా పద్మప్రియ తనలోని న్యూనతా భావాల్ని పైకి నెట్టివేయడంతో తన గమ్యస్థానాన్ని చేరుకుంటుంది

'హిమాలయ రశ్మి' కథలో సంతానంలేని విధవరాలైన నిరుపమదేవి అందానికి ముగ్ధుడై ఆనందస్వామీజీ ఆమెకు చేరువవుతాడు క్రమేపి ఇరువురూ లైంగిక సంబంధం పెట్టుకోవడం ద్వారా ఆమె గర్భవతి అవుతుంది ఆనందస్వామీజీ తాను చేసిన పని తప్పని తెలుసుకొని హిమాలయాలకు వెళ్ళిపోతాడు కొద్దిరోజుల తర్వాత ఈ విషయాలన్నీ నిరుపమదేవి తండ్రి రమానందలాల్జీకి తెలుస్తాయి అతడు అగ్గిమీద గుగ్గిలం అవుతాడు ఈ లోపు నిరుపమదేవి పుత్రునికూడా కంటుంది. అపుడు రమ్యానంద లాల్జీ పిల్లవాడిని చూసి 'పేరు ప్రతిష్టలు పాడుచేయడానికి పుట్టిన మలినం మహాపాపానికి చిహ్నంగా పుట్టిన ముద్ద' అని తన మనుమడిని హుగ్లీనదిలో పారవేద్దామని అనుకుంటాడు ఇంతలో 'ఓయీ వెళ్లి బ్రహ్మణుడా' అని ఎవరో గంభీర స్వరంతో తన చెవిలో పలికినట్లు అనిపిస్తుంది నిజానికి ఈ మాటలు ఎవరివో కావు రమానంద లాల్జీ అంతరాత్మ ప్రబోధమే. అప్పుడు రమానంద లాల్జీ "ఎంతమంది ఎన్ని మాటలంటారో, ఎన్ని రకాలు సృష్టిస్తారో ... పరువుగా బ్రతికిన మా కుటుంబం గంగలో కలియడమేనా? ఎవరి పిల్లాణ్ణో పెంచుకునేందుకు తీసుకొని వచ్చానంటే ఎవరేమంటారు! దిక్కులేని పాపడు దొరికాడనచ్చుగా" అన్న మాటలు స్వగతానికి సంబంధించినవి. రమానంద లాల్జీ మనస్తత్వం 'ఇన్ఫిరియారిటీ కాంప్లెక్స్' సుపీరియారిటీ కాంప్లెక్స్ భావాల

సమ్మేళనం గల వ్యక్తిగా పేర్కొనవచ్చు ఈతని అంతరంగంలో జరిగే కల్లోలాల్ని యధాతధంగా మనముందు ఉంచుతాడు రచయిత

'లచ్చిమి' కథలో పచ్చులయ్య పొలాన్ని అందమైన కుమార్తెగా భావించి ఆ పొలానికి లచ్చిమి అని పేరు పెట్టడం, పెద్దదయిందని, వయస్సు వచ్చిందని పెళ్ళి చేయాలని మధనపడతాడు పొలం లచ్చిమితో పచ్చులయ్య సోమన్నలు మాటలాడడం వీరితో 'పొలం లచ్చిమి' మాటలాడడం ఇలా ఈ కలలన్నీ 'చేతన'లో పచ్చులయ్యకు గల భావాల్ని అతని ఆశల్ని ఆశయాల్ని తెలుపుతున్నాయి.అంచేత పచ్చులయ్య మనస్తత్వం కలలకు సంబంధించినదిగా గ్రహించవచ్చు

'కొండపైన కోవెల కొండ క్రింద కొలను' కథలో నరసింహాచారి కోనేరును స్త్రీగా భావించి 'అక్కా' అని సంబోధిస్తూ మాటలాడుతాడు నరసింహాచారి మనస్తత్వం కూడా కలలకు సంబంధించిందే

రచయిత 'సూర్యసుత,'సుమసుత' కథల్లో తన ఊహా ప్రపంచాన్ని సృష్టించుకుంటాడు ఈ రెండు కథల్లోనూ ప్రధాన పాత్రధారి రచయితే ఈ ఊహాగానాలన్నింటి వెనకా బాపిరాజుగారిలోని అచేతనలో అణచివేయబడిన భావాలు కన్పిస్తాయి

శైలబాల' కథలో ఊహా ప్రపంచంలో తేలియాడుతూ పగటి కలలు కంటున్న నాగచంద్రుని, శిల్పబాల 'నీ ఊహ అంతా మృగతృష్ణ సుమా! అని అన్నప్పుడు నిజమనుకొన్న ఈ ప్రపంచంకన్నా మృగతృష్ణే ఎక్కువ నిజం అనే భావాల్ని వ్యక్తం చేస్తాడు

అచేతనంలో ఉన్న భావాలు కలలో బాగా మనకు కనబడతాయి కలల విశ్లేషణ ద్వారా చేతనలోని భావాలకు అచేతనలోని భావాలకు మధ్య జరిగే సంఘర్షణను రచయిత ఆవిష్కరించడానికి ప్రయత్నిస్తాడు లచ్చిమి, కొండపైన కోవెల, కొండ క్రింద కొలను, సోమసుత, సూర్యసుత, శైలబాల మొదలగు కథలన్నీ 'కాంకరింగ్ డ్రీమ్స్'కి సంబంధించినవి

'కన్ని' కథలో కన్నికు కొందరు ధనవంతులు తమ పశుత్వ ఆకలిని తీర్చుకోవడం కోసం తమ ప్రక్కలపైకి రమ్మంటారు కన్ని నిరాకరిస్తుంది ముష్టి వాళ్ళు కడుపు గడవక బిచ్చమడుగుకుంటారే గాని మానాభిమానాల్ని అమ్ముకోరని

ఋజువు చేయడానికి కన్ని మనస్తత్వం చక్కని తార్కాణం. ఇందులో కన్ని ఆవేదనను ఆయన చిత్రించిన తీరు అత్యంత ప్రశంసనీయమైంది.

'అశ్రుబిందువు' కథలో అపురూప సౌందర్యవతి అయిన సినిమా తారకు బిచ్చమెత్తుకొని బ్రతికే బిచ్చకత్తెకు మధ్య ఉన్న తేడాల్ని వాళ్ళ మనోప్రవృత్తుల్ని వివరిస్తాడు. శీలం కోల్పోయిన అందాల సుందరి సినిమాతార కన్నా శీలమే ప్రధానంగా గల బిచ్చమెత్తుకొని బ్రతికే బిచ్చగత్తే ఉత్తమురాలన్న భావాల్ని రచయిత వ్యక్తం చేస్తాడు.

కన్ని అశ్రుబిందు, కథల్లో మనోభావాల వ్యక్తీకరణ పరాకాష్టకు చేరు కుంటాయి. అసలు ఈ తరహా పాత్రల్ని సృష్టించి, వాటిని సక్రమంగా పోషించడంలోనే రచయిత శక్తి సామర్థ్యాలు మనకు గోచరిస్తాయి.

'దీపావళి' కథలో విధవ ఆడపడచు మనోగతిని, ఆమెలో చెలరేగిన, సంఘర్షణను ఎంతో చక్కగా చిత్రీకరించారు. ఆమెలో చెలరేగే అంతరంగ మానసిక వ్యధ ఇంతా అంతకాదు. ఆమెలో మాతృత్వ కాంక్ష అధికమవుతుంది. అది తీరదు. ఆమె తనలోగల మాతృప్రేమను అనాధ బాలునిపై తీర్చుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఒక విధవరాలి మనస్తత్వ చిత్రణ ప్రధాన ఇతివృత్తంగా వ్రాయబడిన కథ ఇది.

'నరసన్న పాపాయి' కథలో శివరాత్రినాడు రుద్రేశ్వరం గుడి ఎదుట రవణ అన్న, నరసన్నను తీవ్రంగా కొడతాడు. ఆ దెబ్బల్ని నరసన్న మరచిపోతాడు. రవణ అన్న కూడా మరచి పోతాడు. కాని రవణ మాత్రం మరచిపోదు. గుడి దగ్గర జరిగిన సంఘటన దృశ్యం ఆమెకు జీవితాంతం గుర్తుండిపోతుంది. నరసన్నను మా అన్నయ్య రుద్రేశ్వరం గుడిలోకి రాబోతుంటే చావబాదుతాడు అనే రవణ వాక్యాల్ని రచయిత అనేకసార్లు కథలో చెప్పిస్తూ రవణ అన్న కఠిన మనస్తత్వాన్ని వ్యక్తం చేస్తాడు. ఇక్కడ రవణలోని మనో సంఘర్షణ అంతా మనకళ్ళముందు ఉంచుతాడు రచయిత.

ఇలా పరిశీలించుకుంటూ పోతే బాపిరాజుగారి సాహిత్యంలో మానవ మనస్తత్వానికి సంబంధించిన ఎన్నో విషయాలు స్పష్టంగా కన్పిస్తాయి.

## ఆధార గ్రంథాలు

ఆంధ్ర సాహిత్య విమర్శ
ఆంగ్ల ప్రభావం - ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం
తెలుగు నవల నూరు సంవత్సరాలు - సాహిత్య అకాడమీ
తెలుగునవల మనోవిశ్లేషణ - డి. విద్యేశ్వరి
తెలుగునవలా వికాసం - మొదలినాగభూషణ శర్మ
తెలుగునవలాసాహిత్యంలో
మనోవిశ్లేషణ - కోడూరి శ్రీరామమూర్తి
మహతి - యువ భారతి ప్రచురణ

## వ్యాసాలు

మనోవిశ్లేషణ - సిగ్మండ్
ఫ్రాయిడ్ - మధుసూదనరెడ్డి
తెలుగు త్రైమాసిక
వైజ్ఞానిక పత్రిక,
ఏప్రిల్-జూన్-1972.
తెలుగు కథ - మనో విశ్లేషణ - కోడూరి శ్రీరామమూర్తి,
ఆంధ్రజ్యోతి, ఆదివారం,
సెప్టెంబర్, 1984.